సమావేశము – VII
వాల్యూము – I
సం. 6

వెల : రూ. 20-00
18 మార్చి, 2017
శనివారం,
(శక సం. 1938,
ఫాల్గుణం – 27)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానం అనుమతి గురించి | ... | 16 |
| 3. | 2017 – 2018 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు | ... | 17 |
| 4. | కోత తీర్మానముల ప్రతిపాదన | ... | 17 |
| 5. | 2017 – 2018 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ | ... | 26 |

# తెలంగాణ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( ఏడవ సమావేశము - ఆరవ రోజు)

## శనివారం, మార్చి 18, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

**మిస్టర్ స్పీకర్:-** క్వశ్చన్ అవర్.

### జల విద్యుత్ కేంద్రాల నిర్మాణం

ప్రశ్నసెం.31(2544)

సర్వశ్రీ సోమారపు సత్యనారాయణ (రామగుండం), అల్లా వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర), మర్రి జనార్ధన్ రెడ్డి(నాగర్ కర్నూల్):- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏవైనా జల విద్యుత్ కేంద్రాలను ప్రారంభించడమయిందా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

ఇ) రాష్ట్రంలోని కొత్త జల విద్యుత్ కేంద్రాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఈ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**ఇంధన శాఖ మంత్రి ( శ్రీ జి. జగదీశ్ రెడ్డి) :-** అ) అవునండీ.

ఆ) దిగువ జూరాల 6x40 ఎం.డబ్ల్యు. జల విద్యుత్ ప్రాజెక్టును 01-01-2016 తేదీన ప్రారంభించడమయింది. పులిచింతల 4x30 ఎం.డబ్ల్యు. జల విద్యుత్ ప్రాజెక్టులో ఒక యూనిట్‌ను 29-9-2016 వ తేదీన ప్రారంభించడమయింది. మిగతా మూడు యూనిట్లను 2017-18వ సంవత్సరంలో ప్రారంభించాలని నిర్ణయించడ మయింది.

ఇ) అవునండీ.

ఈ) తుపాకుల గూడెం, మేడిగడ్డ, తమ్మిడిహట్టిల వద్ద బహుళ ప్రయోజక బ్యారేజీలను సాగునీటి శాఖ ప్రతిపాదిస్తున్నది. ఈ బ్యారేజీల వద్ద జల విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టే అవకాశముంది.

**శ్రీ సోమారపు సత్యనారాయణ:-** అధ్యక్షా, విద్యుత్ ఉత్పత్తి విధానాల్లో జల విద్యుత్ చౌకైనది. థర్మల్ విధానంలో గతంలో ఒక యూనిట్‌కు రూ.4 ఖర్చుకాగా, ప్రస్తుతం చేపట్టే ప్రాజెక్టుల ద్వారా ఒక్కో యూనిట్‌కి రూ.5 వరకు ఖర్చౌతుంది. సోలార్ విధానంలో గతంలో ఒక్కో యూనిట్‌కి 12 నుంచి 13 రూపాయలు ఖర్చు అవగా, ప్రస్తుతం 5 నుంచి 6 రూపాయల్లో ఒక యూనిట్ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. కానీ, 30 పైసలకే ఒక యూనిట్ జల విద్యుత్ తయారౌతుంది. రిజర్వాయర్లల్లో నీళ్లు ఉన్నట్లైతే ఎప్పుడంటే అప్పుడు పీక్ అవర్స్‌ల్లోనూ విద్యుత్‌ను తయారు చేసుకోవచ్చు. జల విద్యుత్‌ను ఎంత ఎక్కువగా ఉత్పత్తి చేస్తే రాష్ట్రం అంత గొప్పగా అభివృద్ధి చెందుతుంది.

జల విద్యుత్ విషయంలో ముఖ్యంగా గుర్తుకు వచ్చేది లోయర్ సీలేరు హైడల్ ప్రాజెక్టు. 4 X115 మెగా వాట్ల సామర్థ్యం లోయర్ సీలేరుకు ఉన్నది. ఏదైనా జల విద్యుత్ ప్రాజెక్టు ద్వారా 9 నెలలు విద్యుత్ ఉత్పత్తి అవడమే గొప్పగా చెప్పవచ్చు. కానీ, లోయర్ సీలేరు జల విద్యుత్ ప్రాజెక్టు 365 రోజులు విద్యుత్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఆంధ్ర పాలకులు 60 సంవత్సరాల పాటు మనల్ని ఇబ్బంది పెట్టారు. విభజనలో లేకున్నప్పటికి కొన్ని మండలాలను వెసలుబాటు కోసం ఆంధ్ర పాలకులు వారి రాష్ట్రంలో కలుపుకొని మన ప్రాంతంలోని లోయర్ సీలేరు విద్యుత్ ప్రాజెక్టుని దుర్మార్గంగా లాక్కోవడం వల్ల మనకు తీవ్రమైన అన్యాయం జరిగింది. మనం 2,150 మెగావాట్ల హైడల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటున్నాము. దీనిని ఇంకా పెంచాలని

కోరుతున్నాను. పులిచింతలలో 90 మెగావాట్ల ప్రాజెక్టును ఇంకా నిర్మించుకోవాల్సి ఉంది.లోయర్ జూరాల , పులిచింతల్లో కొత్తగా హైడల్ విద్యుత్ ప్రాజెక్టులను చేపడుతున్నాము. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా, జల విద్యుత్‌ను అధికంగా ఉత్పత్తి చేసేందుకు ఏరకమైన చర్యలు తీసుకుంటున్నారు. ఫ్రెండ్లీ ఇన్వెస్ట్‌మెంట్ కోసం దీనిని ప్రైవేట్ పరంగా ఎంకరేజ్ చేసే అవకాశం ఉన్నదా, ప్రభుత్వమే అన్ని రకాల చర్యలు తీసుకుంటుందా అనే విషయాలను తెలియజేయాలని కోరుకుంటున్నాను.

**శ్రీ ఎమ్. జనార్థన్ రెడ్డి:-** తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రం చీకటి కోరల్లో చిక్కుకుంటుందని ఆరోపణలు వచ్చిన సందర్భంలో కొత్తగా రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యుత్ సమస్యపై ప్రత్యేక దృష్టిని పెట్టింది. మన రాష్ట్రం లోని ఉన్న హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల సంఖ్య ఎంత, వీటి ద్వారా ఎన్ని మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది, రాష్ట్రం వచ్చిన తరువాత చేపట్టిన జల విద్యుత్ ప్రాజెక్టుల వివరాలను తెలియజేయాలని, రాష్ట్రంలో కొత్తగా చేపడుతున్న విద్యుత్ ప్రాజెక్టుల్లో జల విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయా, ఉన్నచో ఆయా వివరాలను తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (నల్గొండ):-** అధ్యక్షా, భవిష్యత్తులో జల విద్యుత్ ద్వారా ఎన్ని మెగావాట్ల విద్యుత్‌ను మన రాష్ట్రంలో తయారు చేయబోతున్నారు. అధునాతన టెక్నాలజీ వల్ల ఉత్పత్తి ఖర్చు తగ్గిపోతుంది. ఈ మధ్య కాలంలో మహారాష్ట్రలో సోలార్ విధానంలో ఒక యూనిట్ 3.3రూపాయలకే టెండర్ రావడం జరిగింది. సోలార్ విధానంలో పగటిపూట గరిష్టంగా విద్యుత్‌ని ఉత్పత్తి చేయవచ్చు. మారుతున్న టెక్నాలజీ ద్వారా రాబోవు ఒకట్రెండు సంవత్సరాల్లో సోలార్ ద్వారా 1.5 రూపాయలకే ఒక యూనిట్ విద్యుత్ వచ్చే అవకాశం ఉంది. మా నల్లగొండ జిల్లాలో 4,000మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించ తలపెట్టిన థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకి అన్ని వేల కోట్ల రూపాయలతో చేపట్టి ప్రజలపై భారాన్ని మోపకుండా, ఆ ప్రాజెక్టును విత్‌డ్రా చేసుకుంటూ, సోలార్ విధానంలో విద్యుత్‌ని చేపట్టాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

హైడల్ ద్వారా ప్రతి మెగావాట్ విద్యుత్‌కు ఎంత మేరకు డబ్బులు ఖర్చౌతున్నాయనే విషయాన్ని తెలియజేయాలని మంత్రి గారిని కోరుకుంటున్నాను. థర్మల్ విధానంలో పొల్యూషన్ మరియు అనేక సమస్యలతోబాటుగా, అధిక ఉత్పత్తి ఖర్చు అధికమౌతున్నది. ప్రస్తుత తరుణంలో సోలార్ ద్వారా వచ్చే విద్యుత్‌ని నిల్వ చేసుకొనే బ్యాటరీలు కూడా వస్తున్నాయి. ఈ సోలార్ విధానంలో విద్యుత్‌ని చేపట్టినట్లైతే హైడల్ మరియు థర్మల్ కన్నా తక్కువగా ఖర్చులో విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మనవి చేస్తున్నాను. వ్యవసాయానికి పగటి పూట 9 గంటల పాటు కరెంటుని ఇస్తున్నందున సోలార్ దిశగా విద్యుత్ ఉత్పత్తిని అధికం చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

10.10 ఉ. **శ్రీ జలగం వెంకటరావు (కొత్తగూడెం) :–** అధ్యక్షా, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలో దుమ్ముగూడెం దగ్గర 360 మెగావాట్ల జల విద్యుత్తు కేంద్రం నిర్మించాలని ప్రతిపాదన ఉంది. దాని పరిస్థితి ఏమిటి? అదే విధంగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్లలో కడుతున్న అనేక ట్యాంకుల్లో సెకెండ్ లెవల్ రీ–జనరేషన్‌తో హైడ్రాలిక్ విద్యుత్తును కూడా జనరేట్ చేయవచ్చు. అటువంటి వాటి విషయంలో ఏమి ఆలోచన చేస్తున్నారు, వివరాలేమిటి తెలియజేయాల్సి ఉంది. ముఖ్యంగా ఇవన్నీ వాడుకుంటే మన రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు తక్కువ ధరకు దొరుకుతుంది. దాని ద్వారా వినియోగదారులకు కొంత ఉపశమనం కలుగుతుందనే ఆలోచనతో అడుగుతున్నాను. రేపు ఎనర్జీ గురించి మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు మాట్లాడతాను. కాని విండ్ ఎనర్జీ టెక్నాలజీ బాగా మారుతుంది. సోలార్ గురించి వెంకట్ రెడ్డి గారు ఏవిధంగా మాట్లాడారో, అదే విధంగా విండ్ ఎనర్జీతో పవర్ జనరేషన్‌ను ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లబోతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో విండ్ ఎనర్జీ వినియోగంలో ఉంది. గత ఆరు సంవత్సరాల నుండి నేను ఆ ప్రాంతంలో విండ్ ఎనర్జీ పనులు చేయించాను కాబట్టి, ఆ మెజర్‌మెంట్ క్రైటీరియా మీద నాకు కొంత అవగాహన ఉంది. దయచేసి పై విషయాల గురించి చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ జి. జగదీశ్ రెడ్డి :–** అధ్యక్షా, జల విద్యుత్తుకు సంబంధించి కాళేశ్వరం వద్ద ఏమైనా ప్రతిపాదన ఉందా, అందులో ప్రైవేటు వారిని ఎంకరేజ్ చేసే అవకాశం ఏమైనా ఉందా అని గౌరవ సభ్యులు సోమారపు సత్యనారాయణ గారు అడిగారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పవర్ జనరేషన్‌కి సంబంధించి పెద్ద ప్రాజెక్టులన్నీ జెన్‌కో ద్వారా చేపట్టాము. హైడల్ పవర్ అనేది గ్రీన్ పవర్. చాలా మంచిదే. అందులోని ప్రధానమైన సమస్య గౌరవ సభ్యులందరికీ తెలుసు. అన్నింటికంటే వాటర్ అవేలబిలిటీ అనేది చాలా ముఖ్యమైనది. మనకు ఉన్న పరిస్థితులను బట్టి నీటి లభ్యత ఏమిటనేది మనం చూస్తున్నాము. ఎక్కడ వీలైతే అక్కడ తప్పకుండా హైడల్ జనరేషన్‌కు ఉన్న అవకాశాలన్నీ వినియోగించుకుని విద్యుత్తు ఉత్పత్తి చేయించాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన. తుపాకుల

గూడెం, మేడి గడ్డ, తమ్మిడి హట్టిల వద్ద కొన్ని ప్రతిపాదనలు ఇప్పటికే వచ్చాయి. కాళేశ్వరం గాని, గౌరవ సభ్యులు వెంకట్ రావు గారు అడిగినట్లుగా దుమ్ముగూడెం దగ్గర గాని గత ప్రభుత్వాలు ఉన్నప్పుడే ప్రతిపాదనలు వచ్చాయి. కాకపోతే ఫీజిబిలిటీకి సంబంధించి దానికి పెట్టే ధర ఎంత, మనకు వచ్చేది ఎంత అనే విషయమై కొంత కన్ఫ్యూజన్‌తో ఆ పనులు ఆగాయి. ఏ ప్రాజెక్టు చేపట్టినా వయబిలిటీ చూసుకుంటాము. సోలార్ అయినా, హైడల్ అయినా, థర్మల్ అయినా మనం పెట్టే ఖర్చు ఎంత, మనకు వస్తున్నది ఎంత అనే విషయాన్ని గమనించుకుని చేయాల్సి వస్తుంది. ఏ ప్రాజెక్టులోనైనా ఎంత వీలైతే అంత తక్కువ ఖర్చుతో పారదర్శకంగా ఓపెన్ కాంపిటీషన్‌లో బిడ్డింగ్ ద్వారా, టెండర్ల ద్వారానే అవలంబిస్తాము. జల విద్యుత్తుకు సంబంధించిన విద్యుత్తు ఎంత ఉందని గౌరవ సభ్యులు జనార్ధన రెడ్డి గారు అడిగారు. ప్రస్తుతం 2,400 మెగా వాట్ల వరకు ఉంది. ఈ మధ్యనే జూరాలది 240 మెగా వాట్లు, పులిచింతల 30 మెగా వాట్లు కలిసింది. సోలార్ గురించి సభ్యులు వెంకట్‌రెడ్డి గారు చెప్పారు. సోలార్ విషయంలో బయట రాష్ట్రాలు చాలా గొప్పలు చెప్పుకున్నా, మొత్తం భారత దేశంలో మన రాష్ట్రమే ఛాంపియన్ అయి ఉంది. ఒక్క రాజస్థాన్ మాత్రమే మన కన్నా ముందు 1300 మెగా వాట్లతో ముందుంది. మనం కూడా 1300 మెగా వాట్లు క్రాస్ అయ్యే అవకాశం ఉంది. గత నెల రోజులుగా రోజుకు ఒక చోట C.O.T అవుతూనే ఉంది. గత సమావేశాల సమయానికే 1000 మెగా వాట్లు దాటాము. ఈ నెల రోజుల్లో ఇంకా కొన్ని వచ్చాయి. ఏప్రిల్, మే మాసాల్లోపు భారత దేశంలో మనమే నెంబర్ వన్ అవుతున్నాము. ఈ సంవత్సరం చివరి నాటికి 2000 మెగావాట్ల సోలార్ పవర్ సామర్థ్యం కలిగిన రాష్ట్రంగాభారత దేశంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉండబోతోంది. ఈరోజుకే మనం దేశంలోని నెంబర్ వన్‌కి వచ్చేసాము. 1456 మెగా వాట్ల సోలార్ విద్యుత్తు యాడ్ అయి ఉంది. రోజుకు 5 నుండి 15 యూనిట్ల మెగావాట్లకు యాడ్ అవుతూ వస్తోంది. దేశంలో మనం మాత్రమే చాలా పారదర్శకంగా 2000 మెగా వాట్లు ఓపెన్ బిడ్ సిస్టమ్ ద్వారా పిలిచాము. మన వద్దనే వాస్తవానికి తక్కువ ధరతో ముందుకు వచ్చింది. సోలార్ సిస్టమ్ గురించి ప్లాంటు ఏర్పాటు చేసి, ల్యాండ్ ఇచ్చి, లైన్లు వేసి అన్ని సౌకర్యాలు ప్రభుత్వ ఖర్చుతో చేసి పెట్టిన చోట పది పైసల ధరకు వచ్చాయి. కాని మన చోట ఒక్క పైసా కూడా డిస్కం నుండి గాని ప్రభుత్వం నుండి గాని పెట్టకుండా రిస్క్ అంతా వాళ్లే భరించి ఇచ్చే పద్ధతుల్లో మనం ప్రయత్నం చేశాము. అప్పటికీ మన వద్దనే దేశంలోకెల్లా తక్కువ ధరకు వచ్చింది. ఇప్పుడిప్పుడు అంతర్జాతీయంగా ప్యానల్స్ తగ్గడం ద్వారా తక్కువ ధరకు వస్తున్నాయని అంటున్నారు. 5వేల మెగావాట్ల వరకు పోవడం గురించి మన వద్ద ప్లాన్ ఉంది. గౌరవ సభ్యులందరూ సూచించినట్లుగా ఇంకా కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. స్టోరేజీకి సంబంధించి కూడా ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి. రీసెర్చ్ జరుగుతోందని అంటున్నారు. అంటున్నారనే దశలోనే ఉంది తప్ప ప్రాక్టికల్‌గా ఆచరణలోకి రాలేదు. ఒకవేళ వస్తే తప్పకుండా మన దేశంలో దానినే ఆచరణలోకి తీసుకుంటాము. నేను ఈ మధ్య చైనా, హాంకాంగ్ వెళ్లి వచ్చాను. రెండు చోట్ల కూడా హైడ్ అండ్ సోలార్ విండ్ ఎనర్జీల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. రెండు చోట్ల కూడా రెండు, మూడు మెగా వాట్లు మాత్రమే ఉత్పత్తి అయ్యింది. ఇంకా సోలార్‌కి సంబంధించి రీసెర్చ్ జరుగుతోంది. గౌరవ సభ్యులు సూచించినట్లుగా సోలార్ ద్వారా ఎంత వీలైతే అంత విద్యుత్తును ఉత్పత్తి చేసుకుని పీక్ సమయాల్లో వాడుకోడానికి అవసరమైన పద్ధతుల్లో చేస్తాము. నేను చైనా వాళ్లను అడిగినప్పుడు ఒక్క మెగావాటుకు రూ.20కోట్ల ఖర్చు వస్తుంది, మేము ఇప్పుడే ప్రారంభించాము, ఫలితం ఏ విధంగా ఉంటుందో తెలియదని వాళ్లు అన్నారు. ఒక్క మెగా వాటుకు రూ.20కోట్ల ఖర్చు పెట్టడం అనేది కరెక్ట్ కాదు. రీసెర్చ్ జరిగిన తర్వాత తక్కువ ధరకు గనక వస్తే తప్పకుండా ఆ వైపుగా ఆలోచిస్తాము. ప్రధానంగా జల విద్యుత్తుకు సంబంధించి ప్రాజెక్టులు కట్టాలి గాని, ప్రాజెక్ట్ కట్టే రేటుకు తగ్గట్టుగా నీటి లభ్యత 30 నుండి 90 రోజులు ఉంటుంది. ప్రస్తుతం ఉన్న శ్రీశైలం గాని, నాగార్జున సాగర్ గాని మహా అయితే 90రోజులు, 120రోజులు అంత మేరకే వచ్చి ఆగుతున్న సందర్భాలు చూస్తున్నాము. తప్పకుండా ఎంత వీలైతే అంత గ్రీన్ ఎనర్జీని పెంచాలని దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా మార్పు వస్తుంది. మన ప్రభుత్వం కూడా అందుకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించే నియమాలకు అనుకూలంగా, అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ, ఎంత వీలైతే అంత తక్కువ ధరలో నాణ్యమైన విద్యుత్తును, గ్రీన్ ఎనర్జీని అందించడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు ఆలోచిస్తున్నారు. వారి సూచనల మేరకు ముందుకు పోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

10.20 ఉ. **శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి:–** అధ్యక్షా, ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. స్లో డౌన్ చేయండి.

**శ్రీ జి.జగదీష్ రెడ్డి:–** యాదాద్రి పవర్‌పాయింట్‌ని ఆపమంటున్నారు. దానిని ఎట్టి పరిస్థితుల్లోను ఆపము. ప్రాజెక్టులను, కరెంటును ఆపి రాష్ట్రాన్ని చీకటిలో పెట్టాలనేదే కాంగ్రెస్ పార్టీ పని, కానీ యాదాద్రిని ప్రారంభం చేసి, నిర్మాణం పూర్తి చేసి, తెలంగాణ

రాష్ట్రాన్ని వెలుగులోకి తేవాలనే విషయాలు మాకు తెలుసని గుర్తు చేస్తున్నాను. కనుక ఇటువంటి ఆలోచనలను మానుకోవాలని తెలియజేస్తున్నాను.

## బి.సి. ఆశ్రమ పాఠశాలలు

ప్రశ్న నెం.(32) 2243

సర్వశ్రీ గోవర్ధన్ బాజిరెడ్డి (నిజామాబాద్-రూరల్), గంగుల కమలాకర్(కరీంనగర్), చింతా ప్రభాకర్ (సంగారెడ్డి):- గౌరవనీయులైన అడవులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో రాబోయే విద్యా సంవత్సరం నుండి ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒక బి.సి. నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) అందుకోసం, ఏవేని అనువైన స్థలాలను గుర్తించడమయిందా;

ఈ) సదరు పాఠశాలలకు సిబ్బంది నియామకాన్ని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**అడవులు, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):-** అ) అవునండీ.

ఆ) ప్రభుత్వం, 10-10-2016 తేదీగల వెనుకబడిన తరగతుల సంక్షేమ (బి) శాఖ, జీ.ఓ.ఎంఎస్.నెం.24 ద్వారా 2017-18 విద్యా సంవత్సరం నుండి ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒకటి చొప్పున రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కోసం 119 కొత్త నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేయడానికి పరిపాలక మంజూరునిచ్చింది.

ఇ) అనువైన స్థలాల గుర్తింపు కొనసాగుతున్నది.

ఈ) బోధనా సిబ్బంది రిక్రూట్‌మెంటు కొనసాగుతున్నది.

**శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి:-** ఈ బలహీన వర్గాల కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు 119 బి.సి రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసి, అదే విధంగా బడ్జెట్‌లో బలహీనవర్గాల కోసం అత్యధికమైన నిధులు కేటాయించిన సంవత్సరం ఈ సంవత్సరమని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం బలహీన వర్గాలకు బంగారు రోజులుగా భావిస్తున్నాను. తమరు, నేను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నామని తెలియజేస్తున్నాను. కానీ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు వానాకాలం చదువుల్లా తయారయ్యాయి. చాలా కుటుంబాలు ఆర్థికంగా బలంగా లేకపోయినప్పటికీ, పిల్లల్ని కార్పొరేట్ పాఠశాలలకు పంపి ఆంగ్లం నేర్పించాలనుకుంటున్న తరుణంలో, వారు సంపాదించుకుంటున్న డబ్బును వెచ్చిస్తున్నారు. కనుక పేదలు ఇబ్బందులు పడకుండా చూడాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం సంతోషకరమైన విషయమని తెలియజేస్తున్నాను. బలహీన వర్గాల సంఖ్య సమాజంలో 35 నుంచి 40శాతం ఉన్నది. వీరికి ఈ సంవత్సరం (119 పాఠశాలలను) ఏర్పాటు చేస్తున్నట్లు, వచ్చే సంవత్సరంలో కూడా ఏర్పాటు చేస్తారా? అదే విధంగా ప్రతి నియోజక వర్గంలో ఒకటి లేదా రెండు పాఠశాలలను ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. భవనాల నిమిత్తం 14ఎకరాలు అవసరమౌతాయంటున్నందున ప్రభుత్వ భూమి ఏమైనా ఉందా? లేకపోతే, ప్రైవేట్‌గా భూమిని కొనుగోలు చేయాలంటే, లక్షల, కోట్ల రూపాయలు ఖర్చౌవుతాయి. కనుక రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలు డిఫంక్టై భవనాలు అలానే ఉన్న వాటిని కొనుగోలు చేస్తారా? అదే విధంగా సమాజంలో ఇ.బి.సిల సంఖ్య ఎక్కువగా ఉంది. అన్ని రకాల క్యాస్ట్ జనరేటైన రెసిడెన్షియల్ పాఠశాలల్లో వీరికి పర్సంటేజీని ఇస్తారా అని అడుగుతున్నాను.

**శ్రీ గంగుల కమలాకర్:-** ఈ ప్రశ్నకు కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలని కోరుతున్నాను. ఎందుకంటే, బి.సి బిడ్డల భవిష్యత్తు కనుక అందరికీ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. చిన్నతనంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారి ఆర్థిక పరిస్థితులు బాగ లేనందున, పిల్లలు కుల వృత్తులు కూడా అబ్బక పిల్లలు యాంటీసోషల్ ఎలిమెంట్స్‌గా తయారై యువత పెడదోవ పట్టి, పిల్లల భవిష్యత్తు అంధకారంలో ఉంది. కనుక ఈ విషయంలో వెనుకబడిన బిడ్డలు ఉన్నత చదువులు చదివి, ఉన్నత పదవులు అలంకరించాలన్న ఉద్దేశంతో, 119 నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రి జోగు రామన్న గారికి బి.సి బిడ్డల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రి గారి సమాధానంలో 119 పాఠశాలలను ఇచ్చారు. ఈ పాఠశాలల్లో బాలుర, బాలికల పాఠశాలలు ఎన్ని? గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు పట్టణాలకు వచ్చి చదువుకుంటున్నందున 119 పాఠశాలలను ఏ రేషియోలో ఏర్పాటు చేస్తున్నారు. కరీంనగర్ నియోజకవర్గానికి ఒక బాలికల పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు మా వద్ద ఉన్న సమాచారం. కనుక ఈ విషయంలో కరీంనగర్ హెడ్ క్వార్టర్ కార్పొరేషన్ కనుక ఒక బాలుర, ఒక బాలికల పాఠశాలను ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ జూన్ నెలలో 5,6,7తరగతులను ప్రారంభిస్తామని అంటున్నారు. ఈ తరగతులను చదివిన తరువాత, 8,9,10,తరగతులు ఎక్కడ

చదవాలి. అదే విధంగా 11,12, తరగతులు చదివేందుకు పిల్లలు ఎక్కడికి వెళ్లి చదుకుంటారనే విషయాలను మంత్రి గారు తెలపాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ పాఠశాలలను జూన్ నెలలో ప్రారంభిస్తే అక్కడ పాఠశాలల్లో పాఠాలు బోధించడానికి కావలసిన ఉపాధ్యాయులు, స్టాఫ్‌ని ప్రభుత్వ పరంగా నియమించుకున్నారా? ఒకవేళ ఈ విధంగా నియమించకపోతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో టీచర్స్‌ని నియమించుకునే ఆలోచన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా? నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం వద్ద ఏమైనా ఉన్నదా? ఈ పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు భూమి అవసరం. కానీ భవనాలు నిర్మించడానికి ప్రభుత్వ భూమి ఉందా, లేక ప్రైవేట్ భూమి ఉందా, లేదా ప్రభుత్వం భవన నిర్మాణాల కోసం నిధులు కేటాయించిందా, భూమిని గుర్తిస్తే ఆ భూమి కోసం నిధులను కేటాయిస్తారా, కనుక భూమి విషయంపై మంత్రి గారు దృష్టికేంద్రీకరించాలని కోరుతున్నాను. ఇప్పటికి ఉన్న హాస్టళ్లలో పిల్లలకు అందిస్తున్న సోప్స్ సరిపోవడం లేదు. కనుక వీటిని ఈ పాఠశాలలకు పెంచే ఆలోచన పెట్టుకోవాలని, యూనిఫార్మ్‌కి రూ.40 మాత్రమే ఇస్తున్నారు. కనుక ఈ స్టిచింగ్ ఛార్జ్‌ని పెంచాలని గౌరవమంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఏ హాస్టల్లోనైనా సరైనా మెయిన్‌టైనెన్స్ లేక నీరు లీకేజీ కారడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కనుక రిపేర్ల కోసం ప్రత్యేక నిధి పెడుతున్నారా, కనుక అన్ని విషయాలపై చర్యలు తీసుకుని, ముఖ్యమంత్రి గారి ఆలోచనలో భాగంగా పిల్లలందరూ చదువుకుంటే బాగుంటుంది. అదే విధంగా గతంలో ఒకసారి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తల్లితండ్రులు పిల్లల్ని కనవచ్చు, ఎందుకంటే వారిని తెలంగాణ ఆస్థిగా భావించి చదువు చెప్పిస్తున్నారు. కనుక వీరి సంక్షేమం కోసం నిధులు పెంచాలని, అదే విధంగా ప్రారంభించిన ప్రక్రియలను తొందరగా పూర్తి చేయాలని, మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని వేడుకుంటున్నాను.

**శ్రీ చింతా ప్రభాకర్:–** అధ్యక్షా, వెనుకబడిన వర్గాల సాధికారతకు కోసం విద్యయే తొలి మెట్టుగా మహాత్మా జ్యోతిరావుపూలే గారు భావించిన విషయాన్ని స్ఫూర్తిగా తీసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు విద్య కేవలం జ్ఞానాన్ని మాత్రమే కాకుండా, సమాజంలో హోదాని అందిస్తుందని భావించారు.

10.30 ఉ. ప్రభుత్వం బి.సి. కులాల అభ్యున్నతి కోసం119 రెసిడెన్షియల్ పాఠశాలలను కే.జి. నుంచి పి.జీ. వరకు ప్రారంభించబోతున్నది. బలహీన వర్గాలకు సంబంధించి ఇంత పెద్ద సంఖ్యలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి, మంత్రి జోగురామన్నగారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక్కొక్క విద్యార్థికి కార్పొరేట్ స్థాయి తరహాలో ఖర్చు పెట్టి చదివిస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. గురుకుల పాఠశాలల్లో చదువుకునే ఒక్కొక్క విద్యార్థికి ప్రతి సంవత్సరం ఎంత ఖర్చౌతుందనే విషయానికి మంత్రిగారు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను. 119 గురుకుల పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇప్పిస్తారో మంత్రిగారు చెప్పాలి. అలాగే, రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన అధ్యాపక సిబ్బందిని ఎప్పటిలోపు నియమిస్తారనే విషయాన్ని చెప్పాల్సిందిగా కోరుతున్నాను. రాష్ట్రంలో 119 గురుకుల పాఠశాలలకు స్థలాలు సేకరించి, వాటికి వెంటనే అనుమతులు ఇచ్చి, అక్కడ బిల్డింగులు ఏర్పాటు చేసుకోవడానికి ఏమైన ఆలోచన చేస్తున్నారా? లేదా? అనే విషయాన్ని కూడా తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఆర్.కృష్ణయ్య (ఎల్.బి.నగర్):–** అధ్యక్షా, ఈ ప్రభుత్వం 119 రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించ బోతున్నందుకు ముఖ్యమంత్రి గారిని నేను అభినందిస్తున్నాను. రెసిడెన్షియల్ పాఠశాలల బిల్డింగుల నిర్మాణానికి సంబంధించి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. ఇతర సామాజిక వర్గాలకు కేటాయించారు. ఎస్.సిలకు రూ.600కోట్లు, ఎస్.టి.లకు రూ.400 కోట్లు, మైనారిటీలకు రూ.300కోట్లు కేటాయించారు. బడ్జెట్ కేటాయించకుండా భవనాలను ఏ విధంగా నిర్మాణం చేస్తారు. కావునా, బిల్డింగులకు బడ్జెట్ కేటాయించాల్సిందిగా కోరుతున్నాను. నిన్న, ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో సంపూర్ణ సమాధానం ఇవ్వలేదు. కాబట్టి బిల్డింగ్ నిర్మాణానికి ఎక్కువ మొత్తంలో బడ్జెట్‌ను కేటాయించాల్సిన అవసరం ఉన్నది.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో 5,6,7, తరగతుల వరకు బోధించబోతున్నారు. 8,9 తరగతులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయి. ఇంటర్మీడియట్, డిగ్రి, పీ.జీ. చదువులను ప్రారంభించాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వం స్టాఫ్ రిక్రూట్‌మెంట్ విషయంలో టీచింగ్‌తోపాటు, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించాల్సిన అవసరం ఉన్నది. మొత్తం రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లను రిక్రూట్ చేయాలని పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు ప్రభుత్వం ఫైల్ పంపింది. మళ్లీ దాన్ని రద్దు చేశారు. టీచర్లను ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతుల్లో నియమిస్తే రెసిడెన్షియల్ స్కూళ్లు అభివృద్ధి చెందవు. కాబట్టి రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ చేయాల్సిందిగా కోరుతున్నాను. ప్రతి నియోజక వర్గానికి ఒక బాలుర, ఒక బాలికల పాఠశాలలను దశల వారిగా ఏర్పాటు చేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకా ఎక్కువ

రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:–** 119 రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణానికి కావలసిన స్థలాలను కేటాయించే విషయంలో కొంత ఇబ్బంది ఏర్పడుతుందని బాజిరెడ్డి గోవర్థన్‌గారు చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో స్థలాలను పరిశీలిస్తున్నాము. ఖాళీగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాల స్థానంలో రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తే భాగుంటుందని సభ్యులు అన్నారు. నేను అన్ని రిపోర్టులను తెప్పించి పరిశీలిస్తాను. ప్రభుత్వానికి సంబంధించిన పాత పాఠశాలలు, మూతబడిన పాఠశాలలు ఉంటే వాటి స్థానంలో కొత్త బిల్డింగులు ఏర్పాటు చేసుకుందాము. మేము ప్రతి శాసనసభ్యుణ్ణి తమ నియోజకవర్గాల్లో 10 నుంచి 15 ఎకరాల స్థలం అడగడం జరిగింది. ఈ పాఠశాలలు 5,6,7 తరగతులకే పరిమితం కాకుండా రాబోయే రోజుల్లో దీన్ని అప్‌గ్రేడ్ చేసుకుంటూ పోతావు. 8,9 తరగతులతోపాటు, జూనియర్ కాలేజీ, డిగ్రీ, పీ.జి. కాలేజీలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రిగారు ఉన్నారు. కాబట్టి 15 ఎకరాల భూమి ఉంటే భవిష్యత్‌లో ఆ పాఠశాలల్లోనే పి.జి. వరకు విద్యను కొనసాగించవచ్చు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఇ.బి.సిలకు ఏమైనా పర్సన్‌టేజ్‌ను ఇస్తున్నారా అని సభ్యులు అడిగారు. అన్ని కులాలకు సంబంధించి బిసికి 74శాతం, ఎస్‌సిలకు 15శాతం, ఎస్.టిలకు 6శాతం, ఇ.బి.సిలకు 2శాతం, అర్బన్స్‌కు 3శాతం ఇవ్వడం జరిగింది.

గంగుల కమలాకర్ మాట్లాడుతూ, భవిష్యత్‌లో రెసిడెన్షియల్ పాఠశాలల్లో డిగ్రీ, పి.జీ. విద్యను కూడా బోధించే ఆలోచన చేయమని చెప్పారు. మొత్తం 119 రెసిడెన్షియల్ పాఠశాలల్లో 56 బాలుర పాఠశాలలు, 63 బాలికల పాఠశాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒక్కొక్క విద్యార్థికి లక్ష నుంచి లక్షా అయిదు వేల వరకు ఖర్చు చేయడానికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. పాపులేషన్ ప్రకారంగా ఎక్కడెక్కడ స్థలాలను కేటాయించారని గంగుల కమలాకర్‌గారు అడగడం జరిగింది. అన్ని పార్టీల నియోజకవర్గాలకు ఒక్కొక్క రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన లొకేషన్లను కూడా సెలెక్ట్ చేసుకోవడం జరిగింది. ఒక వేళ మేము కేటాయించిన లొకేషన్లు మార్చుకొని మీ నియోజకవర్గంలో ఎక్కడ పెడుతామనుకున్నారో మాకు చెప్పండి. అక్కడే ఏర్పాటు చేస్తాము. ఎక్కడెక్కడ నియోజకవర్గాల్లో లొకేషన్లు తీసుకున్నామో లెటర్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో స్టాఫ్ రిక్రూట్ చేయమని పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు పంపాము. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించమని అడిగాము. అది రావడానికి సమయం పట్టవచ్చు. అప్పటివరకు గెస్ట్ టీచరను, రిటైర్ అయిన టీచర్లను తీసుకోవడం జరుగుతుంది. చింతాప్రభాకర్‌గారు, కృష్ణయ్య గారు 119 స్కూళ్లతో పాటు ఇంకా ఎక్కువ పాఠశాలలను ఏర్పాటు చేయాలని అడిగారు. బి.సి.ల జనాభా ప్రాతిపదికన మండలానికి ఒకటి పెట్టినా తక్కువే అని ముఖ్యమంత్రిగారే అన్నారు. ఇది అంతం కాదు. ఆరంభం మాత్రమే. గతంలో ఏ ప్రభుత్వాలు పెట్టనటువంటి పథకాలను తెలంగాణ ప్రభుత్వం పెట్టింది. 19 పాత స్కూల్స్ ఉంటే వాటిని అప్‌గ్రేడ్ చేశాము. రాబోయే రోజుల్లో అంచెలంచెలుగా పెంచుకుంటూపోతాము.

10.40 ఉ. విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేపడుతోంది. నాన్ టీచింగ్ స్టాఫ్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడం కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు మేము పంపించాము. అది కార్యరూపం దాల్చడానికి ఎంత సమయం పడుతుందో మీకు తెలుసు. కాబట్టి నాన్ టీచింగ్ స్టాఫ్‌ను కూడా ఔట్‌సోర్సింగ్ ద్వారా తీసుకోవడానికి నిర్ణయం తీసుకున్నాము. ఎస్.సి., ఎస్.టి., మైనారిటీలకు అవకాశం కల్పించినా, బి.సి.ల సంఖ్యాపరంగా అవకాశం ఇవ్వాలని నిర్ణయించాము. మీకు తెలుసు గతంలో సంవత్సరాల తరబడి పోరాటాలు జరిగాయి. మోస్ట్ బ్యాక్‌వార్డ్ క్లాసులను గత ప్రభుత్వాలు అన్ని రకాలుగా నిర్వీర్యం చేసాయి. అందుకే బి.సి.ల జనాభా ప్రాతిపదికన బి.సి.లకు బడ్జెట్ కేటాయింపు విషయంలో ముందుకు వెళ్లడానికే ఈ రకమైన చర్యలు తీసుకుంటున్నారని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ నుంచి అంతరాయము.)

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్(ఉప్పల్):–** రెండు సలహాలు ఇవ్వాలనుకుంటున్నాను. కేవలం అధికార పక్షం వారికే అవకాశం ఇవ్వడం పద్ధతి కాదు అధ్యక్షా. అందరికీ సంబంధించిన విషయం కాబట్టి సలహా ఇవ్వాలనుకుంటున్నాను. ఇది పద్ధతి కాదు, మేము వాకౌట్ చేస్తాము.

**మిస్టర్ స్పీకర్:–** ప్రభాకర్ గారు మీరు చెప్పడమే కాదు, మేము చెప్పేది కూడా వినండి. ఈ ప్రశ్న మీదే, సిగ్నటరీస్ కాని వారికి కూడా 20 నిమిషాల సమయం ఇచ్చాను. మీరు కావాలనుకుంటే మీ డిమాండ్ల మీద చర్చ జరిగినప్పుడు ఈ

విషయం మాట్లాడండి. బి.ఎ.సి. సమావేశానికి మీరు కూడా హాజరయ్యారు. మీరు తెలియకుండా మాట్లాడుతున్నారు.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు ప్రొటెస్ట్ చేస్తున్నామని అన్నారు.)

క్వశ్చన్ హవర్‌లో ప్రొటెస్ట్ చేయడమనేది ఉండదు. సిగ్నటరీస్ కాని వారు ప్రొటెస్ట్ చేయకూడదు.

**శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట):–** హౌజ్ ప్రాపర్టీ మీద ఎవరైనా ప్రొటెస్ట్ చేయవచ్చు. ప్రొటెస్ట్ చేయడానికి అధికారం ఎవ్వరికైనా ఉంటుంది.

**మిస్టర్ స్పీకర్:–** హౌజ్ ప్రాపర్టీ కాబట్టే ఒక్క క్వశ్చన్‌కు ఇవ్వాల్సిన సమయం కంటే ఎక్కువ ఇచ్చాము. ప్రభాకర్ గారు ఒక్క నిమిషంలో మీరు మాట్లాడాలనుకున్నది మాట్లాడండి.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్:–** ముగ్గురు శాసన సభ్యులు అడిగిన ప్రశ్నే అయినప్పటికీ, ఇది యావత్ తెలంగాణలోని ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధికి సంబంధించిన విషయంగా గుర్తించి రెండు ప్రధానమైన సూచనలు, సలహాలు ఇవ్వాలనే అభిప్రాయంతోనే నేను అడిగాను. ఎస్.సి., ఎస్.టి., మైనారిటీలకు రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించాము. బి.సి.లకు కూడా ఎప్పటి నుంచి ప్రారంభమౌతాయా అని అందరూ ఎదురు చూస్తున్న సమయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి బి.సి.లకు కూడా రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాము. అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామని పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు, ఒక వెబ్‌సైట్‌ను కూడా ఏర్పాటు చేశారు. వెనుకబడిన వర్గాలలోని ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉన్నా, పట్టణ ప్రాంతంలో ఉన్నా ఈ వెబ్‌సైట్లను చూసే అవకాశం, అనుభవం చాలా తక్కువగా ఉంటుంది. వెబ్‌సైట్ల ద్వారా విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవడమే కాకుండా స్థానికంగా ఉన్న మండల ఆఫీస్‌లో లేదా బి.సి. వెల్ఫేర్ ఆఫీసర్ దగ్గరో కానీ నేరుగా దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశాన్ని కల్పించాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. మనం డ్రా కార్యక్రమాన్ని కూడా పెట్టుకున్నాము. చిట్టచివరి వెనుకబడిన వర్గాల పేద వాడికి కూడా దీంట్లో దక్కే విధంగా సవరణ తీసుకు వచ్చి ఆ విధంగా ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. ఔట్‌సోర్సింగ్ పేరున ఒకే ఒక సంస్థకు దీంట్లో అవకాశం కల్పిస్తున్నాము. అనేక ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజీల్లో నిరుద్యోగ యువకులు వారి పేర్లను నమోదు చేసుకొని ఎక్స్చేంజీల ద్వారా అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. కాబట్టి మంత్రి గారిని కోరేదేమిటంటే, ఔట్‌సోర్సింగ్ అనే దానికి మరొక అర్థం వచ్చే విధంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్‌లో నమోదు చేసుకున్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. శాశ్వత ప్రాతిపదికన రిక్రూట్‌మెంట్‌ను ఒక నిర్ణీత వ్యవధిలో మొదటి మూడు నెలల్లోనే పూర్తి చేసే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ టి.జీవన్ రెడ్డి(జగిత్యాల):–** ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ సభ్యులు, సిబ్బంది నియామకానికి సంబంధించి చెప్పుకునే కొన్ని విషయాలు చెప్పారు. శాశ్వత ప్రాతిపదికన సిబ్బంది నియామకం అనేది వెనువెంటనే కాదని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా బోధన లేదా బోధనేతర సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టాలని ప్రభుత్వం సర్వీస్ కమీషన్‌కు నివేదించడంతో, పబ్లిక్ సర్వీస్ కమీషన్ నోటిఫికేషన్‌ను కూడా జారీ చేయడం జరిగింది. ఆ నిబంధనలు కొంత ఆక్షేపణీయంగా ఉండడంతో దాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. నిబంధనలను సవరించడం కోసం ఎన్ని రోజులు పడుతుంది. మార్చి నెల కూడా గడిచి పోతోంది. Still we have the months of April and May. బోధనా సిబ్బంది నియామకానికి సంబంధించి ఔట్‌సోర్సింగ్ ద్వారా రిటైర్ అయిన సిబ్బందిని నియమించి, బోధన చేయించాలని చూస్తున్నారు. ఒకవేళ వాళ్లు వచ్చినా మధ్యలోనే వెళ్లిపోవాల్సి వస్తుంది. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసేదేమిటంటే, ఈ సిబ్బంది నియామకానికి సంబంధించిన నిబంధనల్లో వచ్చిన ఆక్షేపణలను సవరించి వెంటనే నోటిఫికేషన్‌ను, షెడ్యూల్ క్యాలెండర్‌ను జారీ చేయండి. Within one month the total process can be completed. రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నది. డి.ఎస్.సి. నియామకాలను చేపట్టలేకపోతున్నందుకు కనీసం ఈ గురుకుల పాఠశాలల్లో అయినా నియామకాలు చేపడితే వారికి కూడా కొంత అవకాశం లభిస్తుంది. సిబ్బంది నియామకానికి సంబంధించి వెంటనే నిబంధనలు సవరించండి.

**శ్రీ బి.గోవర్ధన్:–** బి.సి. సంక్షేమ శాఖ మంత్రి గారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో బి.సి. వర్గాలకు సంబంధించిన ప్రభుత్వ హాస్టళ్లకు ఎమ్.ఎల్.ఏ.లుగా మేము అప్పుడప్పుడు వెళతాము. బి.సి. హాస్టళ్లల్లో చదువుకునే వారి చదువు చాలా నాసిరకంగా ఉంటోంది. బి.సి. హాస్టళ్ల విద్యార్థులకు, ఏ మోడల్ స్కూలుకో, రెసిడెన్షియల్ స్కూలుకో వెళితే అక్కడున్న విద్యార్థులకు భూమికి, ఆకాశానికి ఉన్నంత తేడా ఉంది. బి.సి. హాస్టళ్లలో ఉండి చదువుకునే పిల్లలు పేదవారు కావడంతో వారు చదువుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీల

కోసం ప్రారంభించే రెసిడెన్షియల్ స్కూళ్లలో ముందుగా 5వతరగతి నుంచి ప్రారంభిస్తున్నాము కాబట్టి, హాస్టళ్లలో చదువుతున్న 5 వ తరగతి విద్యార్థులను వంతుల వారీగా ఇక్కడకు షిఫ్ట్ చేస్తే బాగుంటుంది. అప్పుడే అందరినీ మనం సమానంగా చదివించిన వాళ్లమౌతాము. రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే పిల్లలను చూసిన తరువాత హాస్టళ్లలో ఉండి చదువుకునే పిల్లలను కూడా రెసిడెన్షియల్ స్కూళ్లకు పంపితే బాగుంటుందని నా విజ్ఞప్తి. ధన్యవాదాలు.

**శ్రీ గంగుల కమలాకర్:–** గౌరవ స్పీకర్ గారూ, మీ ద్వారా ప్రభుత్వానికి ఒకసూచన. మా కరీంనగర్‌లో ఉన్న రెవెన్యూ ల్యాండ్‌ను అయితే కలెక్టర్ గారు అలకేట్ చేయగలుగుతానని, డైరీ ల్యాండ్ లేదా వేరే ల్యాండ్‌ను అలకేట్ చేయలేనని చెబుతున్నారు. మా వద్ద 171 ఎకరాల డైరీ ల్యాండ్ ఉంది. ఆ ల్యాండ్‌ను బి.సి. రెసిడెన్షియల్‌స్కూల్ నిర్మాణం కోసం ప్రపోజల్‌కు పెడితే, కలెక్టర్ దగ్గర నుంచి ప్రభుత్వానికి, ప్రభుత్వం నుంచి డైరీ డెవలప్‌మెంట్‌కు ఆ ప్రపోజల్ వెళ్లింది. డైరీ డెవలప్‌మెంట్‌వారు మేము స్థలము ఇవ్వమని అంటున్నారు. కాబట్టి బి.సి. రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కావాల్సిన ల్యాండ్‌కు సంబంధించిన పూర్తి అధికారాలు కలెక్టర్ గారికి ఇవ్వాలని మేమంతా కోరుకుంటున్నాము. ఏ ప్రభుత్వ భూమినైనా అలకేట్ చేసే విధంగా కలెక్టర్ గారికి పూర్తి అధికారాలు ఇస్తే బాగుంటుంది.

10.50 ఉ. **శ్రీ జోగు రామన్న:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు మేము ఆల్‌రెడీ సమాధానం చెప్పడం జరిగింది. డ్రా సిస్టమ్ గురించి వారు చెబుతున్నారు. ఆల్‌రెడీ రిజర్వేషన్ ఎవరికి ఎంత ఇస్తున్నామో చెప్పడం జరిగింది. బీసిల్లో కూడా పేదాతి పేద కులాలు ఉండవచ్చు. వారికి కొంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఎందుకంటే ఒక సిస్టమ్ ఉంది. ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్‌లలో డ్రా సిస్టమ్ ఉంది. ఆ రకంగా ఈ సంవత్సరం తీసుకోవడం జరిగింది. ఉద్యోగుల విషయం గురించి చెప్పారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగస్తుల విషయంలో పూర్తి బాధ్యత జిల్లా కలెక్టర్స్‌కు అప్పచెప్పాము. ఆ జిల్లా కలెక్టర్స్ ఆ జిల్లాకు చెందిన అభ్యర్థులతో సెలక్షన్ చేస్తామన్నారు. వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జీవన్‌రెడ్డిగారికి నేను సమాధానం చెప్పాను వారు అర్థం చేసుకోలేదు. మీరన్నట్టు గతంలో రిక్రూట్‌మెంట్ చేయమని చెప్పడం జరిగింది. తరువాత మీరన్నట్టుగా కొన్ని రిప్రజంటేషన్స్ ముఖ్యమంత్రిగారి వద్దకు వచ్చిన తరువాత దానిని సవరణ చేసి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు పంపించాము. రిక్రూట్‌మెంట్ చేయమని ఆదేశాలు ఇచ్చాము. మీరన్నట్టు టి.పి.ఎస్.సి.లో నెలలోపల చేస్తామా, రెండు నెలల్లో చేస్తామనేది కాదు. అప్పటి వరకు పాఠశాలలో స్టాఫ్ కావాలి కాబట్టి అప్పటి వరకు గెస్ట్ టీచర్స్, రిటైర్డ్ టీచర్స్ పెట్టుకుంటామని తెలపడం జరిగింది. అది దాటేయాలనే ఉద్దేశ్యం కాదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. చేయాలనే ఉద్దేశ్యముతోనే ఉన్నాము. ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది. తప్పకుండా ఉద్యోగస్థులకు టీచింగ్, నాన్ టీచింగ్‌కు సంబంధించినన్నిటిని చేయమని టి.పి.ఎస్.సి.కి ఆదేశాలిచ్చాము. ఆ ప్రక్రియ కొనసాగుతుంది. అప్పటి వరకు టీచింగ్, నాన్ టీచింగ్‌కు సంబంధించి టెంపరరీగా పెట్టుకుంటాము.

గంగుల కమలాకర్ గారు జిల్లా హెడ్ క్వార్టర్ గురించి చెప్పారు. వారు చెప్పిన ల్యాండ్‌కు సంబంధించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతాము. తప్పకుండా ప్రభుత్వానికి సంబంధించిన వేస్ట్ ల్యాండ్ ఉంటే అటువంటి స్థలాలు చూపించాలని ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ప్రభుత్వం నుండి కలెక్టర్స్‌కు వ్రాసే విధంగా చేస్తామని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

## జి.హెచ్.ఎం.సి. ప్రజా రవాణా వ్యవస్థ

ప్రశ్న నెం.33(2649)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకుత్‌పురా), మహమ్మద్ మోజంఖాన్ (బహదూర్‌పురా), జాఫర్ హుస్సేన్ (నాంపల్లి), సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రీ (చార్మినార్), అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల (మలక్‌పేట), కౌసర్ మొయినుద్దీన్ (కార్వాన్):– గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనులో ప్రస్తుతమున్న ప్రజా రవాణా వ్యవస్థ ప్రయాణికుల డిమాండ్లను తీర్చడానికి తగినంతగా లేదన్న విషయం వాస్తవమేనా ;

ఆ) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఉన్న పాత బస్సుల సగటు జీవిత కాలం ముగిసిన తరువాత కూడా నడుపుతున్న విషయం వాస్తవమేనా ;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి ; ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ పి. మహేందర్ రెడ్డి):–** అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**SRI AKBARUDDIN OWAISI**:- Mr. Speaker, Sir, it is very surprising. I would even say that it is very disappointing also to get such a reply for a question. Sir, my first question is whether it is a fact that the public transport system is not sufficient to meet the present demand of commuters in the GHMC area. For this the reply is 'No'. Fine. If you are saying 'No' okay. I would like to know, Sir, because the transport system is sufficient is it the reason for the losses of the TSRTC? Please let him give reply to this. Is this the reason for the losses? Everybody knows that if the present transport system viz., the TSRTC is sufficient to meet the demand of the commuters in the Twin Cities then what is the need and necessity for the Metro Rail? Because there is requirement and there is a dire necessity we are going for Metro Rail. The reply does not show the seriousness of the Government and the concerned Ministry. Sir, I have all the details and I say that the existing public transport system is not at all sufficient. We require more number of buses. Question (b) is whether it is also a fact that many old buses of the TSRTC are being run even after completion of their average life span. The reply for this question also is 'No'. Mr. Speaker, Sir, I have got all the details and I will give through you to the Hon'ble Minister. My question to the Minister is that what is the average life span of a bus? Kindly give answer to this. With regard to third question what I would like to know from the Minister Saab is what is the total number of buses run in the GHMC area and the type of buses run viz., A/C, non A/C, Metro Luxury, Metro Delux, ordinary and mini buses. At the same time, let him provide details of all the buses. What is the age of the buses? That is very important. I would like to know as to how many buses are being run on hire basis. How many buses are run in TSRTC on hire after taking from the private contractors and out of them how many years old are those buses? I would like to know how many bus stops are there in the GHMC area and how many bus shelters are there in the GHMC area and how many new buses have been added in the last two years and how many new bus shelters have been constructed in the last two years. I would like to know these details from the Hon'ble Minister Saab. Please give details of the age of the buses, what is the amount spent and collected yearly from the buses run in the GHMC area. What are the losses of the TSRTC in the GHMC area? What is the total number of posts sanctioned viz., drivers, conductors and depot staff like managers etc., I would also like to know what is the total number of vacancies of the posts which are sanctioned for women. How many of these posts have been de-reserved after not getting applications for women staff in TSRTC in the GHMC area? What is the Government doing to de-reserve these women posts? This is very important. What is the average KM covered by the TSRTC buses in the GHMC area in one day? I would like to know what is the loss for TSRTC because of traffic jam?

**మిస్టర్ స్పీకర్:–** మీరు సీనియర్ శాసనసభ్యులు. ప్రశ్నోత్తరాల సమయంలో అంత పెద్ద ప్రశ్న అడిగితే సమాధానం ఇవ్వడానికి అంత సమయం ఉంటుందా?

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب، Question Hour میں ایسا ہی کرتے ہیں صاحب۔

**MR. SPEAKER:**- You are a senior Member and you know things.

**SRI AKBARUDDIN OWAISI**:- Sir, you have rightly said. I am a senior Member. With all my experience of being a legislator in Assembly I can say that a Member asks specific questions. They may be five or ten or twelve. I have been here for so many years. My fashion is question-hour. In the erstwhile APLA also I used to ask question after question and I used to get answers also to them. I would like to recall and say that the best Ministers in my legislative career are Mr. Rosaiah and Mr. Kadiam Srihari. They used to give reply to each and every question.

اگر Question Hour میں ہم question نہیں پوچھ سکتے ہیں تو کیا ہوگا صاحب؟ میں تو پوچھوں گا صاحب، اور مجھے جواب دینا ہے یا نہیں دینا ہے، وہ ان کا اختیار ہے۔

**11.00 ఉ.**

صاحب! میرا کام question پوچھنا ہے۔ ضروری نہیں ہے کہ میں جو پوچھا، حکومت اس کا جواب دے۔ وہ دینا چاہے دے سکتے، نہیں دینا چاہے، نہیں دے سکتے۔ اس کے بعد میرا اختیار ہے کہ میں protest کر کے walk out کروں۔ لیکن اگر question بھی نہیں پوچھنا بولے تو یہ کیسی بات ہے صاحب؟ نئی نئی چیزیں نظر آ رہی ہیں صاحب۔ ہم روز آتے تھے اسمبلی میں۔ آتے ہی پورے questions کے ansswers دے دیتے تھے۔ اب بول رہے ہیں کہ جیسا question آئے گا، اس وقت ہی اس کا answer دیں گے۔ یہ کون سے rule position میں ہے صاحب؟ ہمیں اسمبلی میں مت بلاؤ صاحب۔ Dictatorial democracy نہیں ہوتا صاحب۔

We have to be very accommodative, vibrant and an open democracy.

صاحب! اب ایسا ہو گیا کہ ہم جیسے چاہیں گے، چلائیں گے، ٹھیک ہے، ویسا ہے تو ہم چلے جاتے ہیں، question بھی نہیں پوچھتے۔

**మిస్టర్ స్పీకర్ : -** నేను మిమ్మల్ని ఇంటరప్ట్ చేయడం లేదు. మీరు అడిగిన క్వశ్చన్స్‌కి వివరాలు కావాలంటే ఈ క్వశ్చన్ అవర్ సరిపోదని గుర్తుచేస్తున్నాను. నేను నా ఫీలింగ్‌ని మీకు చెబుతున్నాను.

**SRI AKBARUDDIN OWIAISI:-** Through you, I would like to know from the Minister for Transport as to how many mini buses will be operated from the proposed Hyderabad Metro Rail Stations.

**మిస్టర్ స్పీకర్ : -** నేను మిమ్మల్ని క్వశ్చన్స్ అడగమనే చెబుతున్నాను.

**SRI K. TARAKAKA RAMA RAO:-** With all due respects to the Hon'ble Member I would like to make it very clear that the usage of word "dictatorial democracy" is unwarranted because this House is being run in a more democratic fashion under your leadership. Questioning the chair or casting aspersions on the chair is not good at all. అది పద్ధతి కాదు. He is a senior legislator. As Presiding Officer, you are right in reminding the Hon'ble Member that this is question hour and putting such a lengthy supplementaries will take lot of time for the Minister to reply and the other Members will certainly lose their questions in the question hour.

Demands تو ہیں ہی۔ Demands میں بھی آپ ان مسائل کو اٹھا سکتے ہیں۔ Demands میں بھی آپ بات کر سکتے ہیں۔ آپ پورا نہ کیجئے۔ آپ تحقیقات کرنا شروع کر دے۔ اسپیکر صاحب نے آپ سے کہا۔۔۔۔

جناب اکبر الدین اویسی (Janab Akbaruddin Owaisi): Demands پر ہم تھوڑی دیر بھی بات نہیں کرتے، اسپیکر صاحب bell بجا کر ختم کرنے کا حکم دیتے۔ ہم ابھی شروع بھی نہیں کرتے ہیں یہ disturb کرتا کیا ہے صاحب؟ Will you not lose your thougts? میں نے 8-10 اسپیکر کو دیکھا اور آپ کو بھی دیکھ رہا ہوں۔ ایسا نہیں ہوتا صاحب۔

SRI K.TARAKA RAMA RAO:- The Member can always have follow up questions under Demands for Grants and in other forms. But to ask elaborate questions and expecting the Minister to answer is not appropriate. The Hon'ble Speaker was reminding the Member about the same.

(Interruptions from Sri Akbaruddin Owaisi)

You cannot dictate the Chair. In fact, you have said "dictatorial". I request you to kindly withdraw your words.

Dictatorial democracy کہاں سے ہو گئی ہے؟

جناب اکبر الدین اویسی (Janab Akbaruddin Owaisi): میں چیئر کو dictate نہیں کر رہا ہوں صاحب۔ میں ویسا بھی نہیں کہا کہ Dictatorial democracy ہو رہی ہے بول کر نہیں بولا میں۔ Dictatorial democracy نہیں بولا میں۔ آپ کر رہے ہیں بول کر نہیں بولا میں۔ ویسا نہیں ہو بولا میں۔

جناب اسپیکر (Mr.Speaker): نہیں ہو رہا ہے تو وہی تو نکلتے ہیں کہ وہ ہو رہی ہے۔ ہم بھی تھوڑا الجھ گئے کر۔

నేను మీ నిర్ణయానికే వదిలేస్తున్నాను.

**SRI AKBARUDDIN OWAISI:-** I have not said that there is dictatorial democracy.

میں نہیں بولا صاحب اس بات پر۔ میں آپ سے یہی بولوں گا کہ میں سوال پوچھ رہا ہوں۔ سوال کا مجھے جواب ہونا ہے اور جواب دینا یا نہیں دینا منسٹر صاحب کا اختیار ہے۔ تو مجھے سوال پوچھنے دیجئے صاحب۔

I cannot force the Hon'ble Minister to reply to all my questions.

I would like to know whether RTC plans to run mini buses connecting all the Hyderabad Metro Rail Stations.

کچھ کنٹراکٹ ہے کیا ان کے ساتھ؟ آنے کے بعد کیا آپ ان کو permission دیں گے؟

How many CNG buses are there in the fleet of buses run in GHMC area? Is there any proposal to buy new CNG buses in GHMC area so as to reduce pollution? Sir, it is very dangerous to go behind a RTC bus because of large scale emission of carbon monoxide.

بسوں میں سے کاربن مونا کسائڈ آ رہا ہے۔ RTC bus کے پیچھے سے آٹو میں یا two wheeler پر کوئی جاتا ہے تو اس کا منھ کالا ہو جاتا ہے۔ بس کے لئے ٹھہرتے ہیں تو اس وقت آدھے گھنٹے تک بس نہیں آتی۔

When we are going in for cash-less transactions, the RTC should run conductor-less buses in Hightech City area. Other wise, RTC should atleast make swiping machines available in all the buses. Further, the RTC can also think of issuing some cards in IT Corridor.

ہائی ٹیک سٹی علاقہ میں، دفاتر ہیں۔ ہم کیوں ان سے بات نہیں کرتے؟ ہم ان کے ساتھ کیوں ایک میٹنگ نہیں کرتے؟

There is every need to take up dedicated lanes for buses atleast in the city. The city is expanding and while giving layout permissions, the

Government should ensure a separate bus lanes in all the new colonies that are coming up. The Government should make it mandatory. Lastly, through you, I would like to inform the Government that we need mini buses on a large scale.

صاحب بڑی بڑی بسیں تو بہت ہیں۔ چھوٹی بسیں ہونا ہے صاحب۔ چھوٹی بسیں نہ ہونے کی وجہ سے لوگ آٹو میں بیٹھ کر آ رہے ہیں۔ 40-50 روپے دے کر مین روڈ پر آتے ہیں بس اسٹاپ پر بس میں جانے کے لئے۔ آپ چھوٹی منی بسیں لائیے۔ منی بسوں کو کنٹراکٹ پر لے رہے ہیں صاحب۔

Is it right or wrong?

ہم کیوں منی بسیں نہیں خرید رہے ہیں؟ پرانے شہر میں منی بسیں ہونا ہے صاحب۔

Setwin is also running mini buses. If the Hon'ble Minister does not have the time to reply to all my questions, I request him to see that these problems are addressed at the earliest. Let the Minister convene a meeting of city legislators so that we can sit together, discuss the problems and improve the functioning of RTC buses in GHMC area.

جناب محمد معظم خاں (Janab Md.Moazam Khan): اسپیکر صاحب میرے حلقہ اسمبلی بہادر پورہ میں فلک نما ڈپو کی تعمیر ہو کر ایک سال ہو گیا ہے۔ آج تک بھی اس کا افتتاح نہیں ہوا۔ میں نے دو تین مرتبہ ہمارے منسٹر صاحب کو یاد بھی دلایا۔ منسٹر صاحب نے اسی فوری شروع کرنے کا وعدہ بھی کیا۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے پوچھنا چاہ رہا ہوں کہ فلک نما کے بس ڈپو کا کب افتتاح ہوگا؟ اسی طرح محمد حافی کا بس ڈپو بھی بن کر تیار ہو چکا ہے، چھ مہینے سے زیادہ ہو چکے ہیں۔ آپ اس کا بھی افتتاح کب کریں گے؟ دوسری چیز سیٹون قائم کیا گیا تھا پبلک کی سہولت کے لئے، اور سیٹون کی جانب سے منی بسیں چلائی جاتی تھیں۔ آج آپ دیکھ سکتے ہیں کہ شہر حیدرآباد میں صرف نئے شہر میں سیٹون کی بسیں چل رہی ہیں، پرانے شہر میں سیٹون کی ایک بھی بس نہیں چل رہی ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے پوچھنا چاہ رہا ہوں کہ سیٹون کی کتنی بسیں پرانے اور نئے شہر میں چل رہی ہیں؟ دوسری چیز جو ہم پہلے دیکھتے تھے کہ شہر میں خواتین کی بسیں علحدہ ہوتی تھیں جس میں زنانہ بیٹھ کر جاتا تھا۔ آج پرانے شہر سے کتنے ladies special buses چل رہے ہیں؟ کتنے ladies special buses کا operation ہو رہا ہیں، اور نئے شہر میں کتنا ہو رہا ہے؟ آج نئے شہر میں نئے روٹس پر اے سی بسیں چلائی جاتی ہیں۔ میرے حساب سے پرانے شہر میں ایک بھی اے سی بس نہیں چلائی جا رہی ہیں۔ پرانے شہر کے ساتھ یہ سوتیلا سلوک کیوں کیا جا رہا ہے؟ صاحب ایک اور چیز ہے۔ RTC buses کے جو علحدہ روٹس ہوتے ہیں، ان روٹس پر اگر بسیں چلائی جائیں تو ہمارے پاس ٹرافک کم ہو سکتی ہے۔ ان روٹس پر بسیں نہ چلنے کی وجہ سے آج موٹر سائیکل، آٹو وغیرہ سڑکوں پر آتے چل رہے ہیں کہ ٹرافک جام ہو رہی ہے۔ اور کئی روٹس پر بسیں نہ چلنے کی وجہ سے عوام کو تکلیف ہو رہی ہے اور عوام اپنی ذاتی گاڑیاں نکال کر شہر میں پھر رہی ہے۔ اور جو بس شیلٹرس بنائے جاتے ہیں آج خانگی کمپنیاں اس کو sponsor کر رہے ہیں اور اس پر اپنے hoardings لگا رہے ہیں۔ نئے شہر میں ان کا advertisement کرنے کا prefer ہے اس لئے کر رہے ہیں اور عوام کو بٹھانے کے لئے اچھے اچھے بس اسٹاپس بنا رہے ہیں۔ پرانے شہر میں ایسے کوئی بس اسٹاپس نہیں بن رہے ہیں جہاں پر پبلک کو سہولت ہو سکے اور وہ برسات اور دھوپ سے بچ سکیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کروں گا کہ میں نے جتنے سوالات کئے ہیں ان کا جواب دیجئے۔ شکریہ۔

جناب اسپیکر (Mr.Speaker): آپ cover کر لے کے بعد پوچھنے کے سوالات ہیں تو ایک سوال straight پوچھئے۔

11.10
ఉ.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آج کا جو question ہے، وہ public transport کا question ہے۔ آج آپ دنیا کے کسی کونہ میں چلے جائیے تو سب سے زیادہ سہولیات public transport میں ہوتی ہیں۔ مگر unfortunately ہمارے پاس RTC کے sufficient buses نہ ہونے کی وجہ سے۔۔۔ sufficient کا مطلب یہ ہوتا ہے کہ ہر روٹ پر بس چلنا چاہئے۔ مگر ہمارے پاس سب روٹس پر بسیں نہیں چلتیں۔ اگر کوئی تجویز بھی جاتی ہے تو ہمارے پاس یہ کہا جاتا ہے کہ اس روٹ کے اوپر ہمیں business آنے والا نہیں ہے۔ تو میں یہ کہنا چاہتا ہوں کہ RTC کو اگر business سمجھیں تو آج common public کو کیسے سہولیات ملیں گی؟ اگر عوام کو آپ کو سہولتیں دینا ہے تو آپ کو ہر طرح کی بس کو ڈالنا پڑے گا especially Mini buses بھی۔ اور ایک چیز، جتنے سرکاری دواخانے ہیں، وہاں سے بسیں ہونا بے انتہا ضروری ہے۔ اور morning hours میں جب اسکولس کا وقت رہتا، اسی وقت بسوں کی کمی رہتی۔ تو میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ یہ جو بسیں کم ہیں، اس پر غور کیجئے۔ ایک اور چیز، اگر بسیں زیادہ ہوتیں، تو آج اتنی ٹرافک جام نہیں ہوتی۔ عوام کو اگر public transport ملتا ہے تو کوئی شخص اپنی ذاتی گاڑی لے کر نہیں نکلتا۔ Own vehicle اسی لئے لے کر نکل رہا ہے کیونکہ پبلک ٹرانسپورٹ برابر نہیں ہے۔ Public transport کی کمی کی وجہ سے آج pollution زیادہ ہو رہا ہے۔ آج آپ نے شی ٹیمس بنائی ہیں کیونکہ خواتین کے ساتھ چھیڑ چھاڑ ہو رہی ہے۔ اگر آپ خواتین کے لئے علحدہ بسیں چلائیں گے تو آپ کو شی ٹیمس کی اتنی ضرورت محسوس نہیں ہوگی۔

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): اتنا غصہ کیوں آرہا ہے آپ لوگوں کو؟ کیا یہ کوئی خراب question ہے؟ کیا یہ اہم سوال نہیں ہے؟ Why are you all angry? Is it not an important question? Have patience, be cool. It is a very important question. آپ سوال پوچھے تو لوگوں کو تکلیف ہو رہی ہے۔ Why are you all disturbing?

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదు నగరంలో రోజుకు 33 లక్షల మంది ప్రయాణీకులు ప్రయాణం చేస్తున్నారు. 3519 బస్సులు నడుస్తున్నాయి. సిటీలో 160 ఏ.సి బస్సులు, 154 మెట్రో డీలక్స్ బస్సులు, 882 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు, 100 మినీ బస్సులు, 2223 ఆర్డినరీ బస్సులు అంటే మొత్తం హైదరాబాదు సిటీలో 3,500 బస్సులు నడుపుతున్నాము. సంస్థలో ఒక బస్సును ఉపసంహరించాలంటే ఆ బస్సు పదిహేను సంవత్సరాల సర్వీస్ కలిగి ఉండాలి లేదంటే 13 లక్షలా 50వేల కిలోమీటర్ల ఫ్లీట్ తిరగాలి. ప్రస్తుతానికి అన్ని కొత్త బస్సులనే సిటీలో నడుపుతున్నాము. ఆర్.టి.సి నష్టాలకు గల కారణాలు బస్సులు మరియు సిబ్బంది వినియోగం తక్కువ ఉండటం వల్ల ఆక్యుపెన్సీ రేట్ 69 శాతం ఉన్నందున సంస్థ నష్టాలలో ఉన్నది. సిటీలో 424 కొత్త బస్సులను నడుపుతున్నాము. సిటీలో పనిచేస్తున్న డ్రైవర్లు,

కండక్టర్లకు సంబంధించి ఎంతమంది ఉన్నారని సభ్యులు అడిగారు. 9వేల మంది డ్రైవర్లు, 9 వేల మంది కండక్టర్లు ఉన్నారు. ఇందులో మహిళా ఉద్యోగులు 1,630 మంది పనిచేస్తున్నారు. సిటీలో 300 వేకెన్సీలు ఉన్నాయి. అలాగే హైదరాబాదు నగరంలో 131 సి.ఎన్.జి. బస్సులతోబాటు మినీ బస్సులు కూడా నడుపుతున్నాము.

మెట్రో రైల్ ప్రారంభమైన అనంతరం వివిధ కాలనీలకు మెట్రో స్టేషన్‌ల నుంచి ఏ విధంగా అనుసంధానం చేస్తారని అక్బరుద్దీన్ ఓవైసీ గారు అడిగారు. మెట్రో రైలు సమయానికి అనుకూలంగా మినీ బస్సులు నడిపించాలని సంస్థ పరిశీలనలో ఉన్నది. బస్సు షెల్టర్ల నిర్మాణానికి సంబంధించి అది మా పరిధిలో లేదు. గ్రేటర్ హైదరాబాదు పరిధిలో ఉన్నందున మునిసిపల్ శాఖా మంత్రిగారు చూస్తారు. అదే విధంగా ఫలక్‌నూమా డిపో గురించి కూడా అడిగారు. రాబోయే మూడు మాసాలలోనే నిర్మాణ పనులు పూర్తి చేస్తాము. అక్కడ ఉన్న ఇబ్బంది ఏమిటంటే ఆ ప్రాంతంలో పెద్దపెద్ద రాళ్ళు ఉన్నందున వాటిని తొలగించడానికి కొంచెం ఇబ్బంది ఆవుతున్నది. అయినప్పటికీ మూడు మాసాలలో పనులు పూర్తిచేస్తామని తెలియజేస్తున్నాను.

సభ్యులు మౌజంఖాన్ గారు జాతీయ రహదారులలో సెట్విన్ బస్సులు నడిపిస్తారా అని అడిగారు. జాతీయ రహదారులలో సెట్విన్ బస్సులు నడపడానికి వీలులేదు. ఓల్డ్ సిటీలో ఏ.సి బస్సులు నడపాలని గౌరవ సభ్యులు కోరుతున్నారు. ఏప్రిల్ మొదటి వారం నుంచి తప్పకుండా నడుపుతాము. బస్సులలో మందులను అందుబాటులో ఉంచాలని కూడా సభ్యులు అడిగారు. మందులను అందుబాటులో ఉంచే ఏర్పాటు చేస్తున్నాము. ఇంకా MIM పార్టీ సభ్యులకు ఏమైనా ఇబ్బంది ఉంటే ఏప్రిల్ మొదటి వారంలో ఆ సభ్యులను పిలిచి మా ఆర్.టి.సి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆర్.టి.సి.కి రూ.140 కోట్లు కేటాయించారు. వాటిని ఉపయోగించి 230 కొత్త మినీ బస్సులను కొనుగోలు చేస్తాము. వాటిని కూడా పర్మిషన్ తీసుకొని వీలైనంత తొందరలోనే ప్రజలకు అందుబాటులో ఉంచుతాము. హైదరాబాదు నగరంలో ఆర్.టి.సి బస్సుల కొరత లేకుండా నడిపిస్తామని తెలియజేస్తున్నాను.

**SRI AKBARUDDIN OWAISI:-** I would like to thank the Hon'ble Minister for Transport for conceding to our demand of holding a meeting with all the city legislators to address the problems being faced by the Road Transport Corporation in GHMC area.

Sir, earlier all the bus sign boards indicating the routes used to be written in Urdu Language also.

ماضی میں تمام بس اسٹاپس اور بسوں پر اردو میں لکھا ہوا رہتا تھا کہ یہ بس کدھر جاری ہے۔

However, it is not being implemented now. Atleast, it should be continued in all the buses operated in Muslim dominated areas.

During the year 2015-16 as many as 827 accidents have occurred involving RTC buses, resulting in 402 deaths. However, the RTC authorities are not making note of the deaths occurred due to commuters getting down from the running buses. I request the Hon'ble Minister to kindly give instructions to RTC authorities to note down such deaths. In the absence of the same, every body is counting the deaths as if it is caused by the RTC buses.

There is a huge requirement of mini buses in GHMC area and the RTC should buy maximum number of mini buses so that RTC will come into profits automatically. Lastly, many of the RTC buses are causing lot of pollution. I am having the details of the same and I will furnish it to the Hon'ble Minister when he conducts the city legislators' meeting. Further, instead of conducting the meeting during the first week of April, I request the Hon'ble Minister to convene a half-an-hour meeting in the legislature premises during the ongoing Assembly session itself.

اس اسمبلی سیشن کے ختم ہونے سے پہلے ہی میٹنگ بلا لئے تو مہربانی ہوگی صاحب۔ ورنہ میٹنگ بلاتے بولتے۔ زمانہ ہوجاتا، وہ میٹنگ آتی نہیں، ہوتا نہیں۔ یہیں اسمبلی میں بلانے کے لئے کہیے صاحب۔ اور سی این جی کی بسوں کو بھی زیادہ لے لیجئے صاحب۔

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, అక్బరుద్దీన్ ఓవైసీ గారు కోరిన విధంగా ఈ సమావేశాలు పూర్తయ్యేలోపలే ఇక్కడేవారితో సమావేశాన్ని ఏర్పాటు చేస్తాము. మినీ బస్సులు కావాలని అడుగుతున్నారు. ఏప్రిల్ మాసంలో మినీ బస్సులు వస్తున్నాయి కాబట్టి వాటిని ఓల్డ్ సిటీలో అవసరమున్నచోట వాటిని తప్పకుండా నడిపిస్తాము. ప్రస్తుతానికి 131 సిఎన్‌జి బస్సులు సిటీలో నడుస్తున్నాయి. సిటీ బస్సుల సైన్ బోర్డులు ఉర్దూలో కూడా పెట్టాలని అక్బరుద్దీన్‌గారు కోరినట్లుగా తప్పనిసరిగా అమలు చేస్తాము. MIM పార్టీ సభ్యులు చెప్పిన విధంగా ఓల్డ్ సిటీలో ఆర్.టి.సి బస్సులకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా బస్సులు నడిపించే ప్రయత్నం చేస్తాము.

## 11.20 ఉ. గజ్వేల్ మరియు సిద్దిపేట్‌కు గోదావరి జలాలు

ప్రశ్న నెం. 34(2659)

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్):– గౌరవనీయులైన సమాచార, సాంకేతిక విజ్ఞాన, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఎల్లంపల్లి నుండి హైదరాబాద్ నగరానికి వచ్చే గోదావరి నీటిని గజ్వేల్, సిద్దిపేట్ పట్టణాలకు మళ్లిస్తున్న విషయం వాస్తవమేనా; అందుకు గల కారణాలు ఏమిటి;

ఆ) కృష్ణా నుండి, గోదావరి నీటిని హైదరాబాదు నగరానికి పూర్తి సామర్థ్యంతో తీసుకురావడం లేదన్న విషయం వాస్తవమేనా; అయితే, అందుకు గల కారణాలు ఏమిటి ;

ఇ) వరంగల్ పట్టణ, వరంగల్ గ్రామీణ, జనగాం, భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లోని అనేక ప్రాంతాలకు సాగునీటిని అందించడానికి శ్రీరాం సాగర్ కాలువతో దేవాదుల పైపులైనును అనుసంధానించాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా, అయితే, అవివరాలేమిటి?

**సమాచార,సాంకేతిక విజ్ఞాన,మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు ) :-** అ ) అవునండీ. గోదావరి నీటి సరఫరా పథకం ఎల్లంపల్లి బ్యారేజీ వద్ద గల ముర్మూర్ నుండి ప్రారంభమయి, కరీంనగర్ జిల్లా, బొమ్మకల్ (పంపింగ్ స్టేషను) గుండా మరియు సిద్దిపేటజిల్లా మల్లారం (డబ్ల్యూ.టి.పి. ) కొడపాక (పంపింగ్ స్టేషను ) గుండా మేడ్చల్ జిల్లా, ఘన్‌పూర్ వద్ద గల రిజర్వాయర్ లోకి మొత్తం 186 కి.మీ. పొడవుతో ప్రవహిస్తున్నది. వనరుల పంపిణీ పథకాలతోపాటు మార్గంలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల త్రాగునీటి అవసరాల కోసం ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖకు పెద్ద మొత్తంలో నీటి సరఫరాను సమకూర్చడానికి ఒక విధానం అమలులో ఉన్నది.

మంజీరా, సింగూర్, కృష్ణా నీటి సరఫరా పథకాల నుండి, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి. టారిఫ్ ప్రకారం నీటి సెస్సు చెల్లించే హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి. కి చెందిన అనేక మంది వినియోగదారులు ఉన్న మార్గంలోని ప్రాంతాలకు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు పెద్దమొత్తంలో నీటి సరఫరాను సమకూర్చడమయింది. అదే మాదిరిగా, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖ అభ్యర్థన పై హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి. నిబంధనల ప్రకారం నీటి సెస్సు చెల్లించే హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి.కి చెందిన అనేక మంది వినియోగదారులు ఉన్న మార్గంలోని గజ్వేల్, సిద్దిపేట్ మున్సిపాలిటీలకు గోదావరి పథకం నుండి నీటి సరఫరాను కూడా సమకూర్చడమయింది.

ఆ ) అవునండీ. కృష్ణా నీటి సరఫరా పథకం క్రింద, ప్రస్తుతం 270 ఎంజిడి స్థాపిత సామర్థ్యంతో 242 ఎం.జి.డి.ని సేకరించడమవుతున్నది. సాహెబ్‌నగర్ నుండి మైలార్ దేవ్‌పల్లి మధ్య ఉన్నట్టి ప్రీ స్ట్రెస్‌డ్ కాంక్రీట్ మెయిన్ పునరుద్ధరణలో ఉంది. 2017, మార్చి చివరి నాటికి పూర్తవుతుందని ఆశించడమౌతున్నది. గోదావరి నీటి సరఫరా పథకం నుండి, 172 ఎం.జి.డి. స్థాపిత సామర్థ్యానికి గానూ ప్రస్తుతం114 ఎం.జి.డి.ని సరఫరా చేయడమౌతున్నది. క్వైరా సర్కిళ్లలో నిర్వహణలో ఉన్న కొత్త రిజర్వాయర్లను ప్రారంభించిన మీదట మిగిలిన 58 ఎం.జి.డి.ని సేకరించడమౌతున్నది. వీటిని 2017, ఏప్రిల్ 15వ తేది నుండి దశల వారీగా పూర్తి చేసి, ప్రారంభించాలని ఆశించడమయింది.

ఇ) లేదండీ.

**శ్రీ చింతల రామ చంద్రారెడ్డి: –** అధ్యక్షా, కృష్ణా నది నుంచి నీళ్లు రావాల్సిన మూడు ఫేజుల్లో రెండు మరియు మూడో ఫేజు నుంచి నీళ్లు రాకముందే, 2008వ సంవత్సరంలోనే 3,325 కోట్ల రూపాయలతో గోదావరి నుంచి హైదరాబాద్‌కు నీళ్లు రావాలని, ఈ ప్రాజెక్టుని మొదలు పెట్టారని మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను. 10 టి.ఎమ్.సి., 172 ఎం.జి.డి.ల నీళ్ల రావాల్సి ఉన్నప్పటికీ, 114 ఎం.జీ.డీ.లు మాత్రమే ఎందుకు వస్తున్నాయనేది ఇంత కాలం ఒక ప్రశ్నగా మిగిలింది. స్వర్గీయ శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రూ.3,325 కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

కృష్ణా మరియు గోదావరుల ద్వారానే కోర్ హైదరాబాద్‌లోని 9.5 లక్షల నల్లాలకు మంచి నీటిని సరఫరా చేయడానికి 650ఎమ్.ఎల్.డి.లు అవసరమవగా, 400 ఎం.ఎల్.డి.లు మాత్రమే ఇస్తున్నారు. ఈ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా మిగిలిన ఆ 250 ఎం.ఎల్.డి.లను అందించే దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని మంత్రి గారిని అడుగుతున్నాను. హైదరాబాద్‌లో గత అరవై, డెబ్బై సంవత్సరాల కింద నిర్మాణం చేసిన చెరువులు, రిజర్వాయర్లే ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా కొత్త ట్యాంక్స్ ఏర్పాటు చేయడం కోసం ఎలాంటి చర్యలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం పని చేస్తుంది.

సిద్దిపేట్ మరియు గజ్వేల్ ప్రాంతాలకు మీరు నీళ్లందిస్తున్న విధంగానే పెరిఫెరల్ ఏరియాలో ఉన్న 2,500 కిలోమీటర్లకు 56 రిజర్వాయర్లు కట్టి నీటిని సరఫరా చేసే విషయమై మంత్రి గారు హైదరాబాద్ నగర ఎమ్మెల్యేలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నెల రోజుల తరువాత మరల సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి పనులను తెలియజేస్తామని చెప్పినప్పటికీ, నాలుగు నెలలుగా ఎటువంటి సమావేశాలను ఏర్పాటు చేయలేదు. గోదావరి నీటిని మీరు గజ్వేల్, సిద్దిపేట్‌కు మళ్లించారు. హైదరాబాద్‌కు రావాల్సిన గోదావరి నీళ్లు మిషన్ భగీరథ ద్వారా వస్తాయా, గోదావరి నీటి పథకం ద్వారానే వస్తాయా. స్వయంగా ప్రధానమంత్రి గారిచే మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌కు రావాల్సిన 172 ఎం.జి.డీ.ల గోదావరి నీటి నుండి మీరు గజ్వేల్, సిద్దిపేటలకు నీళ్లను తీసుకున్నారా లేదా మిషన్ భగీరథ ద్వారా అక్కడికి నీళ్లు తీసుకున్నారనే విషయాన్ని తెలియజేయాలని మనవి చేస్తున్నాను. ఆరు పంపుల ద్వారా 172 ఎం.జి.డీ.ల నీళ్లను పంప్ చేయాల్సి ఉన్నప్పటికీ కేవలం నాలుగు పంపుల ద్వారా 114 ఎం.జి.డీ.ల గోదావరి నీళ్లనే హైదరాబాద్‌కు తీసుకు వస్తున్నారు.

షామీర్‌పేట ఘన్‌పూర్ దగ్గర కొండపై రూ.400 కోట్లతో నిర్మించాల్సిన రిజర్వాయర్‌ని హైదరాబాద్‌కు తీసుకురాకుండా పటాన్‌చెరువుకు తీసుకు వెళ్లారు. సింగూర్, మంజీరా నుండి హైదరాబాద్‌కు రావాల్సిన 22 టి.ఎం.సి. నీటిని తీసుకురాకుండా, దీనిని మిషన్ భగీరథకు లింక్ పెట్టాలని చూస్తున్నారు. సింగూర్, మంజీరా ప్రాజెక్టు విషయమై ప్రపంచ బ్యాంకు నుండి లోన్ తీసుకున్న సమయంలో హైదరాబాదుకు 7 టి.ఎం.సి.ల త్రాగు నీటిని అందిస్తామని ఇచ్చిన జీ.ఓ.94 వాస్తవమా, కాదా అనే విషయాన్ని మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను. సింగూర్ నీటిని హైదరాబాద్‌కి తరలించకుండా అక్కడే ఎందుకు ఉంచారనే విషయాన్ని తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హిమాయత్ సాగర్ మరియు ఉస్మాన్ సాగర్ నుంచి హైదరాబాద్ పాత బస్తీకి కావాల్సిన రెండు టి.ఎం.సి.ల నీటిని,

( అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మీరందరూ మంత్రులా, ఈ విధంగా ఎందుకు బుల్‌డోజ్ చేస్తున్నారు.

**మిస్టర్ స్పీకర్: –** రామచంద్రా రెడ్డి గారు, మీరు సీనియర్ సభ్యులు, వారు కూడా సీనియర్లే, క్వశ్చన్ అవర్ తీరు కూడా ఈ విధంగా ఉంటుందనే అవగాహనతో మీరు ఉంటే, మిమ్మల్ని నేను ఇంటరప్ట్ చేస్తున్నాని మీరనుకుంటే నేను నా బాధను వ్యక్తం చేస్తున్నానే తప్ప మరొకటి కాదు. క్వశ్చన్‌కి రిలవెంట్‌గా అడిగితే ప్రభుత్వం సమాధానం చెప్పేలా మేము కూడా చూస్తాము.

(అంతరాయం )

**శ్రీ కె. తారక రామారావు: –** అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకు ప్రభుత్వం దగ్గర సమాధానం ఉంది. ఈ ఒక్క ప్రశ్న గురించి కాదు. తమరి దృష్టికి ఒక విషయాన్ని తీసుకు వస్తాను. క్వశ్చన్ అవర్‌లో 10 ప్రశ్నలు పూర్తి చేసే ప్రయత్నం మీరు చేస్తున్నారు. ఈ రకమైన సుదీర్ఘమైన ప్రశ్నలడిగే విధానం వల్ల ఒక క్వశ్చన్‌కే గంట సమయం పడుతున్నందున ఇబ్బంది కలుగుతోంది.

Sir, I am quoting from the Kaul and Shakdhar. "When a question is raised for an oral answer, the members are not allowed to put lengthy supplementaries. The Supplementaries have to be brief and concise and they have to be within the scope of the main question".

Even the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly also make it very clear. Rule 50, Clause 1 says that "No discussion shall be permitted during the time for questions under Rule 38 in respect of any question or of any answer given to a question".

Clause (2) further makes it very clear that "Any member when called by the Speaker may put the supplementary question for the purpose of further elucidating any matter of fact regarding which an answer has been given".

ఇది బడ్జెట్ సెషన్, క్వశ్చన్ అవర్ జరుగుతోంది, పద్దులు ఉన్నాయి, ఒక ప్రశ్నకే ఇన్ని అనుబంధ ప్రశ్నలు సంధించి ఈ విధంగా ప్రతి ప్రశ్నకు ఒక గంట సమయం తీసుకుందామంటే మేము రెడీ, మాకెలాంటి అభ్యంతరం లేదు, సభ్యులు షార్ట్ డిస్కషన్, వాయిదా ప్రతిపాదనల ద్వారా, పద్దుల్లో అడిగే అవకాశం ఉంది. తమరు సమయం ఇస్తే సవివరంగా తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నాము. కానీ, నాతోబాటుగా మరో పది మంత్రులు కూడా సమాధానాలు చెప్పడానికి ప్రిపేర్ అయి వచ్చారు. ప్రశ్నలడిగిన మరో పది మంది సభ్యులు సమాధానం కోసం చూస్తున్నారు. ఎమ్ఐఎమ్ పార్టీ వారొక ప్రశ్నకు 45 నిమిషాలు తీసుకున్నారు. అదే విధంగా రామ చంద్రారెడ్డి గారి ప్రశ్నకు మరో 45 నిమిషాలు, ప్రజలకు సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. దయచేసి సమయాన్ని రెగ్యులేట్ చేయాలని కోరుతున్నాను. ఒక్కో ప్రశ్నకు పది నిమిషాల సమయం ఇచ్చినట్లైతే 90 నిమిషాల్లో అన్ని ప్రశ్నలు పూర్తౌతాయి. మీరు ఒక్కో ప్రశ్నను ఇంత సుదీర్ఘంగా అడిగితే మాకు ఇబ్బంది, ప్రజలకు ఇబ్బంది, ప్రజలకు కూడా ప్రభుత్వం వైపు నుంచి ఆశించినంత సమాచారం

రాదనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనంలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

11.30 ఉ. **శ్రీ చింతల రామ చంద్రా రెడ్డి :-** అధ్యక్షా, గౌరవ సభ్యులను నేను గౌరవిస్తాను. వారు సీనియర్ శాసన సభ్యులై ఉండొచ్చు, నాలాగా కొత్తసభ్యులై ఉండొచ్చు. కాని ఈ రకంగా మధ్యలో మాట్లాడడం, కామెంటరీలు చేస్తూ, మంత్రుల యొక్క మెప్పు పొందడానికి ప్రయత్నం చేయడం మంచి సాంప్రదాయం కాదు. మెజారిటీ ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. వాళ్లు కూడా ఎప్పుడో ఒకప్పుడు ఇక్కడికి రావాల్సిన వాళ్లే, దయ చేసి అర్థం చేసుకోవాలి. పదిహేను నిమిషాల సమయం వృధా చేశారు అధ్యక్షా. తమరు మా హక్కులను కూడా కాపాడాలి.

**మిస్టర్ స్పీకర్ :-** హక్కులను కాపాడే క్రమంలో నన్ను కూడా ఇబ్బంది పెట్టకండి.

**శ్రీ చింతల రామ చంద్రా రెడ్డి :-** అధ్యక్షా, మీరు సీనియర్ సభ్యులు, మిమ్మల్ని ఇబ్బంది పెట్టము. సింగూరు, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ నీళ్లను ఎందుకు వాడడం లేదు? ఆ నీటిని వాడకుండా ఉండడం వలన ఎవాపరేట్ అయిపోతున్నాయి. ట్రీట్‌మెంట్ ప్లాంట్ల వద్ద పని చేయకుండా 600 మంది ఉద్యోగులు జీతాలు తీసుకుంటున్నారు. వారికి ఓవర్ టైం జీతాలు కూడా ఇస్తున్నారు. పని చేయకుండా ఓవర్ టైం జీతాలు ఇస్తున్న విషయం మంత్రి గారు గమనించాలి. ఇది వాస్తవమా, కాదా? గండిపేట నుండి నీళ్లు తీసుకొచ్చి సప్లై చేస్తే నాలుగు రూపాయలు, మంజీరా నుండైతే పదిహేను రూపాయలు, కృష్ణ నుండైతే ముప్పై రూపాయలు, గోదావరి నుండైతే నలభై ఐదు రూపాయలు చొప్పున ఒక కిలో లీటరుకు పడుతుంది. తమరు కూడా హైదరాబాదులో ఉండి నీళ్లు తాగాల్సిన వాళ్లే. హైదరాబాదు త్రాగు నీటి గురించి ఎన్నో పథకాలను గురించి ఆలోచించిన గత ప్రభుత్వాలు గాని, ఈ ప్రభుత్వం గాని ఎందుకు ఆలోచించడంలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రిజర్వాయర్ల గురించి గానీ, మంచినీటి గురించి గానీ ఏమైనా పట్టించుకున్నారా? 2,500 కిల్లో మీటర్ల పైప్ లైన్లు వేస్తున్నామని, 56 రిజర్వాయర్లు కడుతున్నామని అన్నప్పుడు వాస్తవంగా మేము స్వాగతించాము. ఇన్ని సంవత్సరాల తర్వాత మున్సిపాలిటీల్లో నీళ్లు వస్తున్నాయని చాలా సంతోషించాము. కాని, కోర్ సిటీ అయిన హైదరాబాదును ఎందుకు పట్టించుకోవడం లేదని తమరి ద్వారా అడుగుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు :-** అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చింతల రామచంద్రా రెడ్డి గారు ప్రాతినిధ్యం వహిస్తున్నది ఖైరతాబాదు నియోజక వర్గం. ఖైరతాబాదులోనే హెచ్.ఎమ్.డబ్ల్యూ.ఎస్ కేంద్ర కార్యాలయం ఉంది. ఖైరతాబాదు కేంద్ర కార్యాలయం గురించి రామచంద్రా రెడ్డి గారికి చాలా అనుభవం ఉంది. వారి నియోజక వర్గంలోనే ఎన్నో సార్లు పదుల సార్లు ఖాళీ కుండల ప్రదర్శనలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఒక్క సారైనా కుండలు పట్టుకునే రోజులు వచ్చాయా అనే విషయాన్ని రామచంద్రా రెడ్డి గారి గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పమని అడుగుతున్నాను. తమరి మంచితనంతో గౌరవ సభ్యుడికి స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం ఇస్తున్నారు. బట్ట కాల్చి ప్రభుత్వం మీద వేసే ప్రయత్నం చేస్తున్నారు. వారు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు. నగర రాజకీయాల్లో ఎదిగి వచ్చి శాసన సభలో అడుగు పెట్టారు. చాలా సంతోషం. ఈ నగరంలో నీటి సరఫరా ఏ విధంగా ఉండేదనే విషయం వారికి కూడా తెలుసు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నీటి సరఫరా మెరుగు పడడం వలన హైదరాబాదు నగరంలో 155 బస్తీల్లో ప్రతి రోజు మంచి నీటి సరఫరా చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను. మీ నియోజకవర్గాల్లోని బస్తీలకు మంచి నీళ్లు రావడం లేదా, అడిగే ముందు కొంచెం ఆలోచించాలి. గ్రేటర్ హైదరాబాదులో విలీనమైన 13 మున్సిపాలిటీలకు రూ.2వేల కోట్ల రూపాయలతో బ్రహ్మాండంగా మంచి నీటిని అందించబోయే ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేస్తున్నాను. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వివేక్ గారు, కూకట్‌పల్లి నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కృష్ణారావు గారు ఇప్పుడే చెప్తున్నారు. కూకట్‌పల్లిలోని కాలనీ వాసులు శాసన సభ్యుని వద్దకు వచ్చి రోజు నీళ్లు ఇవ్వకండి, మాకు ఇబ్బంది అవుతోంది, రోజు తప్పించి రోజు నీళ్లు ఇవ్వమని మనవి చేసుకున్నారు. గత ప్రభుత్వాలు కుత్బుల్లాపూర్‌లో 15రోజుల ఒకసారి నీళ్లు ఇచ్చేవి. ఈరోజు ప్రతి రోజు లేక రోజు విడిచి రోజు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉందంటే తెలంగాణ ప్రభుత్వ ఘనత కాదా? తమరి ద్వారా వారికి ఒక మాట స్పష్టంగా చెప్పదలచుకున్నాను. గౌరవ శాసన సభ్యులు రామ చంద్రా రెడ్డి గారిని భవిష్యత్తులో కూడా ఇబ్బంది పెట్టబోము. మీకు ఇక్కడ ప్రశ్నలు అడిగే కంఠశోష ఉండదు. ఖైరతాబాదులో ఖాళీ కుండల ప్రదర్శన లేకుండా చేసే బాధ్యత ఈ ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ జూన్ జూలై మాసాల్లో కనుక వర్షాలు సరిగా పడితే ఈ సంవత్సరం చివరికల్లా హైదరాబాదు మహా నగరంలో ప్రతి రోజు మంచి నీళ్లు ఇచ్చే బాధ్యత

కూడా తెలంగాణ ప్రభుత్వానిదిని తెలియజేస్తున్నాను. నీళ్లు గోదావరి నుండి తెస్తున్నారా, కృష్ణ నుండి తెస్తున్నారా, మంజీరా నుండి తెస్తున్నారా, సింగారు నుండి తెస్తున్నారా, గండిపేట నుండి తెస్తున్నారా అని రెండు, మూడు ప్రశ్నలు వారు అడిగారు. కొన్ని సిస్టమ్స్ ఇదివరకు డెవలప్ అయ్యాయి, కొన్ని మధ్యలో ఉన్నాయి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత శరవేగంగా రైల్వే శాఖతో, అటవీ శాఖతో నేషనల్ హైవేలతో ఎక్కడెక్కడ ఇబ్బందులు ఉంటే అక్కడి వారితో ముఖ్యమంత్రి గారే స్వయంగా మాట్లాడారు. రైల్వే అధికారులనైతే బెదిరించాల్సి వచ్చింది. కంటోన్మెంట్ అధికారులు, డిఫెన్స్ అధికారులు పర్మిషన్ ఇవ్వకపోతే మీకు మంచి నీళ్లసప్లై కట్ చేస్తామని బెదిరించాల్సిన పరిస్థితి వచ్చింది. హైదరాబాదు నగరం పట్ల, ఇక్కడ ఉండే అవసరాల పట్ల మాకు ఒక ఆలోచన ఉంది కాబట్టి, భవిష్యత్ రూపకల్పన ఉంది కాబట్టే గతంలో ఏ ప్రభుత్వం ఆలోచించని విధంగా హైదరాబాదుకు వరుసగా 2 లేక 3 సంవత్సరాలు కరువు వచ్చినా మంచి నీళ్లకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతో 220 టి.ఎమ్.సి.ల రిజర్వాయర్లను నిర్మించడానికి తలపెట్టిన మొట్ట మొదటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. మొట్టమొదటి రిజర్వాయరు కోసం కార్యక్రమాన్ని కూడా త్వరలోనే ప్రారంభించబోతున్నాము. షామీర్ పేట్, మల్కాపూర్ వద్ద ఉన్న రిజర్వాయరు పనుల ప్రారంభానికి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నాము. వారు మాట్లాడుతూ 640 ఎమ్.జి.డి. అని అన్నారు. 640 ఎమ్.జి.డి. కాదు. హైదరాబాదులో గత సంవత్సరం మార్చి మాసం మధ్యలో 352 ఎమ్.జీ.డి.ల నీటి సరఫరా చేశాము. కాని ఈరోజు మా వద్ద ఉన్న సమాచారం ప్రకారం 370 ఎమ్.జి.డి.ల నీటిని ఎక్కువగా ఇస్తున్నాము. ఈ సంవత్సరం కూడా ఎక్కడా ఏ రకమైన ఇబ్బంది లేకుండా మంచి నీటి సరఫరా చేసే బాధ్యత మాది అని హామీ ఇస్తున్నాను. మంజీరా, సింగూరు గురించి నేను చేసే విజ్ఞప్తి ఏమనగా నిజాంసాగర్‌కు డెడికేటెడ్ లింక్ లేదు కాబట్టి, సింగూరు బేస్డ్‌గా సంగారెడ్డి, జహీరాబాదు, నిజామాబాదు మరియు కామారెడ్డి నాలుగు జిల్లాలకు మిషన్ భగీరథలో నీటి సోర్స్‌గా సింగూరును పెట్టుకున్నాము. ఈ సంవత్సరం చివరికల్లా నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో కొంత నీటిని ఆయా ప్రాంతాలకు కేటాయించావము. హైదరాబాదులోనే ప్రజలు లేరు అన్ని జిల్లాల్లోని ప్రజలకు నీటి సరఫరా చేయాల్సిన బాధ్యత ఉంది. గోదావరి నీటి పథకాన్ని మళ్లించి సిద్ధిపేటకు, గజ్వేల్‌కు ఇచ్చారని అన్నారు. ఇది మేము మాత్రమే చేయలేదు. గతంలో ఉన్న సాంప్రదాయం. నల్గొండ జిల్లా నుండి నీళ్లు తీసుకువస్తున్నప్పుడు ఫ్లోరోసిస్ పీడిత గ్రామాలు చాలా ఉన్నాయి. వాటికి నీళ్లు ఇవ్వద్దని అంటారా? గోదావరి జలాలు రామగుండం, బెల్లంపల్లి నుండి హైదరాబాదు వరకు తీసుకువస్తున్నాము. మధ్యలో ఎన్నో గ్రామాలు త్రాగు నీటి కోసం అల్లాడుతున్నాయి. వాళ్లకు నీళ్లు ఇస్తే హైదరాబాదు ప్రజలు వద్దని అంటారా? మధ్యలో వాళ్లు ప్రజలే కాదన్నట్టు, హైదరాబాదులో ఉన్న వారే ప్రజలన్నట్టు వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు. వారికీ నీళ్లు ఇవ్వాలని, ఇక్కడ ఉన్న వారికీ నీళ్లు ఇవ్వాలని కోరండి. మంజీరా ఫేజ్–వన్ నుండి కంది, ఇస్నాపూర్, రుద్రారం, లక్డారం, కౌరారం పేట్, పోతు రెడ్డి పాలెం, చిట్కూరు, అమీన్‌పూర్, ఇస్మాయిల్‌ఖాన్ పేట్, పోచారం గ్రామాలకు మూడు ఎమ్.జి.డి.ల నీళ్లు మేము ఇచ్చింది కాదు. గతంలో మంజీరా కమీషన్ చేసిన వాళ్లే ఇచ్చారు. మంజీరా ఫేజ్–టు నుండి కళాపూర్, నిజాంపేట్, ప్రగతి నగర్ గ్రామ పంచాయతీకి, ఫేజ్–త్రీ మరియు ఫేజ్–ఫోర్ నుండి, సదాశివ్ పేట్ మున్సిపాలిటి, వికారాబాద్ మున్సిపాలిటి, పుప్పాలగుడ గ్రామ పంచాయతి, మణికొండ, నార్సింగిలకు మూడు ఎమ్.జి.డి.ల కేటాయింపు ఉంది. పెద్ద అడిసర్లపల్లి గ్రామం, హాలియా, గౌరవనీయులు జానారెడ్డిగారి నియోజకవర్గంలో ఉండే 88 గ్రామాలు కోదండపూర్, మల్లేపల్లి, దేవరకొండ, చింతపల్లి, నాసర్లపల్లి, మాల్, మునుగోడు గ్రామాలు ఫ్లోరోసిస్‌తో అతలాకుతలమైన గ్రామాలు. ఎక్కడెక్కడి నుండో నీళ్లు తెచ్చి ఇంత పెద్ద మహా నగరాన్ని కాపాడుకుంటూ, మార్గ మధ్యలో ఉన్న గ్రామాలకు కూడా నీళ్లు ఇవ్వాలనే మానవీయ కోణం ఏ ప్రభుత్వానికైనా ఉంటుంది. అక్కడి నుండి పైప్ లైన్లు వస్తున్నప్పుడు ఆ కోణంలోనే గోదావరి నీళ్లను ఆయా గ్రామాలకు నీళ్లు ఇవ్వడమనేది ప్రభుత్వ ధర్మం. త్రాగు నీటిని కూడా రాజకీయం చేయడం మంచిది కాదు. మీకు కావాల్సింది నీళ్లు. హైదరాబాదు మహా నగరంలో మీ నియోజక వర్గంలో ఖాళీ కుండల ప్రదర్శన లేకుండా రోజు మంచి నీళ్లు ఇచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. మీరు బేఫికర్‌గా ఉండండి. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడితే రోజూ నీళ్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభిస్తాము. మీతోనే కొబ్బరికాయ కొట్టించి మీ నియోజక వర్గంలో కూడా ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER:-** Question Hour is over. Now Adjournment Motions…

11.40 ఉ.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానం అనుమతి గురించి

శ్రీ కె.జానారెడ్డి గారు మరియు ఇతరులు " రైతులకు కనీస మద్దతు ధర" గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ జి.కిషన్ రెడ్డి గారు " సాగునీటి ప్రాజెక్టులు, బొగ్గుగనుల కోసం తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లించడం" గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సున్నం రాజయ్య గారు " ఉపాధి హామి కూలీల బకాయిలు ఇప్పించుట" గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

**MR.SPEAKER:-** Now tea break for 15 minutes.

(The House then adjourned at 11.41 AM for 15 minutes)

12.10 మ. (The House re-assembled at 12.12 Noon with the Hon'ble Speaker in the Chair)

***MR. SPEAKER:*** Please resume your seats.

I request the Ministers concerned to move their respective Demands.

## 2017–2018 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్)

## గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

**ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2017-2018**

**SRI TUMMALA NAGESWARA RAO (MINISTER FOR ROADS & BUILDINGS) (DEPUTIZING THE CHIEF MINISTER):** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 302,29,13,000/- under Demand No. VII (7) – Commercial Taxes Administration."

***SRI TUMMALA NAGESWARA RAO (MINISTER FOR ROADS & BUILDINGS) (DEPUTIZING THE DEPUTY CHIEF MINISTER (REVENUE):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1533,54,48,000/- under Demand No. V (5) – Revenue, Registration and Relief."

***SRI TUMMALA NAGESWARA RAO (MINISTER FOR ROADS & BUILDINGS) (DEPUTIZING THE MINISTER FOR FINANCE AND CIVIL SUPPLIES):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1807,81,02,000/- under Demand No. XXXVIIi (38) – Civil Supplies Administration."

***SRI T. PADMA RAO (MINISTER FOR EXCISE AND PROHIBITION):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 190,65,82,000/- under Demand No. VI (6) – Excise Administration."

***SRI P. MAHENDER REDDY (MINISTER FOR TRANSPORT):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 86,46,20,000/- under Demand No. VIII (8) – Transport Administration."

***SRI TUMMALA NAGESWARA RAO (MINISTER FOR ROADS & BUILDINGS) (DEPUTIZING THE MINISTER FOR HOME):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 4828,17,70,,000/- under Demand No. IX (10) – Home Administration."

***SRI TALASANI SRINIVAS YADAV (MINISTER FOR ANIMAL HUSBANDRY AND FISHERIES):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 594,74,28,000/- under Demand No. XXVIII (28) – Animal Husbandry and Fisheries"

***SRI TUMMALA NAGESWARA RAO (MINISTER FOR ROADS & BUILDINGS) (DEPUTIZING THE MINISTER FOR AGRICULTURE AND CO-OPERATION):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 5899,52,76,000/- under Demand No. XXVII (27) – Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs. 92,25,58,000/- under Demand No. XXX (30) – Co-operation"

## కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధం–1)

DEMAND NO.V - REVENUE, REGISTRATION AND RELIEF

Dr. J. Geeta:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

గత ఆర్థిక సంవత్సరం కంటే రిజిస్ట్రేషన్ల రాబడి లక్ష్యాలను తగ్గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

రాష్ట్రంలోని కరువు ప్రాంతాలలో ఉపాధి కల్పనా పనులను కల్పించలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ కారణంగా నిర్వాసితులైన రైతాంగానికి తగిన నష్టపరిహారం చెల్లించనందుకు నిరసనగా.

Dr. J. Geeta:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ప్రభుత్వ భూవముల అక్రమణలను అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

రాష్ట్రంలోని భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు భూ పంపిణీని పూర్తి చేయనందుకు నిరసనగా.

Dr. J. Geeta:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

ఇప్పటివరకు నిరుపేద దళితులకు పంపిణీ చేయబడ్డ భూములలో భూ అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి స్థాయిలో చేపట్టనందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

రాష్ట్రంలో ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణను లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయనందుకు నిరసనగా.

Dr. J. Geeta:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రాలలో కార్యలయాల్లో సరైన మౌలిక సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

పట్టాదారు పుస్తకాల పంపిణీని పూర్తి స్థాయిలో చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

రాష్ట్రంలో వలన మరియు కూలీలకు సరైన రీతిలో ఉపాధి అవకాశాలను కల్పించలేకపోతున్నందుకు నిరసనగా.

Sri G. Kishan Reddy:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

జవహార్‌నగర్ గ్రామం కాప్రా మండలం, మెడ్చెల్ జిల్లాలోగల పేద ప్రజల గుడిసెలకు, ఇండ్లకు పట్టాలు ఇప్పించనందుకు.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

జవహార్‌నగర్ గ్రామంలోగల 5,977.03 ఎకరముల మాజీ సైనికుల భూమిని మాజీ సైనికులకు ఇప్పించనందుకు.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

హైదరాబాదు నగరంలోని మూసీ నదికి రెండువైపులా భూ ఆక్రమణదారులు వేలాది లారీల మట్టిపోసి అమాయకులైన పేద ప్రజలకు అమ్మడం, అక్రమ నిర్మాణాలు జరుగడం తద్వారా మూసీ నది రోజు రోజుకు కుంచించుకుపోవడం పట్ల ప్రభుత్వం నిస్సహాయంగా ఉన్నందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

ఎస్సీ, ఎస్టీలకు మూడు ఎకరాల భూ పంపిణీ చేస్తామని ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించనందుకు, యిచ్చిన హామీకి అనుగుణంగా భూ పంపిణీకి వున్న అవకాశాలను ప్రయత్నించకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

ఎస్సీ, ఎస్టీలకు మూడు ఎకరాల భూ పంపిణీ చేయమని ప్రకటించిన భూములలో సేద్యం చేసుకునే విధంగా వ్యవసాయ ఉపకరణాలన్నింటిని కల్పిస్తామని, కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

రంగారెడ్డి జిల్లాలో మారు మూల ప్రాంతాలలో వున్న గ్రామాల్లో దళితులు, గిరిజనులు ఇతర వెనుకబడిన తరగతుల వారు సాదా బైనామాల కింద కొనుగోలు చేసి, సేద్యం చేసుకుంటున్న వారికి ఆర్. ఓ. ఆర్.లో పట్టాలు పొందేందుకు దరఖాస్తులు పెట్టుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించనందుకు, గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 791 కోట్ల రూపాయలను ఇంతవరకు రైతులకు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

2013 చట్ట ప్రకారం భూ సేకరణ చేయాలని, నిర్వాసితులకు పునరావాసం, పరిహారం అందించాలని కోరుతున్నా ప్రభుత్వం రకరకాల G.O. లతో పిల్లి మొగ్గలేస్తూ నిర్వాసితులకు నష్టం కలిగించే విధంగా చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

జనగాం జిల్లా, పాలకుర్తి మండలం, విస్నూర్ గ్రామంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు దళితులకు పంపిణీ చేసినట్లు రికార్డుల్లో చూపుతూ ఒక్క ఎకరం కూడా దళితుల ఆక్రమణలో లేకుండా అన్యాక్రాంతమైనా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

జనగాం జిల్లా, పాలకుర్తి మండలం, విస్నూర్ గ్రామంలో సర్వే నెం. 278, 373, 542లలో 500 ఎకరాలకు పైగా వున్న ప్రభుత్వ భూమి దొరల వారసుల చేతిలో అన్యాక్రాంతమైవున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

జనగాం జిల్లా, పాలకుర్తి మండలం, విస్నూర్ గ్రామంలో సర్వే నెం. 373, 542 లలో 30 ఎకరాలు, మరో వంద ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమౌతున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విమానాశ్రయం పేరిట నిర్వాసితులవుతున్న వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు, ఇక్కడ ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇండ్ల పట్టాలివ్వాలని, సర్కారు కొనుగోలు చేసిన 40 ఎకరాల భూమిలో పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించాలని, పరిశ్రమల పేరుతో భూములు తీసుకొని, తోటలను పెంచుకున్నవారి నుండి భూములు స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో కౌలుదారులకు గుర్తింపు కార్డులివ్వాలని, పంట నష్టపరిహారం వర్తింపజేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో భూ సర్వే నిర్వహిస్తామని, అన్యా క్రాంత భూములను స్వాధీనం చేసుకుంటామని యిచ్చిన హామీని అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో భూముల సర్వే నిర్వహించి, మండల రెవెన్యూ కార్యాలయాలయందు భూ రికార్డులు సక్రమంగా నిర్వహించకుండా తరతరాలుగా సాగుదారులను యిబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో మిషన్ భగీరథ, ప్రాజెక్టులు, పరిశ్రమల పేరుతో దళిత, గిరిజనుల నుండి అసైన్డ్ భూములను ఎలాంటి పరిహారం లేకుండా స్వాధీనం చేసుకుంటున్న ప్రభుత్వ దౌర్జన్యవైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి.లకు భూ పంపిణీ క్రింద 3 ఎకరాలు పంపిణీ చేస్తామని హామీ యిచ్చి సక్రమంగా అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1533,54,48,000/- for Revenue, Registration and Relief Rs.100/-

తెలంగాణ రాష్ట్రం నుండి లక్షలాది మంది కూలీలు ఉపాధి హామీ పనులు లేక యితర ప్రాంతాలకు వలసలు పోతున్నా, ప్రభుత్వం ఉపాధి హామీ పనులు నిర్వహించనందుకు నిరసనగా.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

Sri S.A. Sampath Kumar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

మద్యం వాడకాన్ని నియంత్రించడానికి బదులుగా దానినే ప్రధాన ఆదాయ వనరుగా పరిగణిస్తూ 2017–18 సంవత్సరానికి ఎక్సైజ్‌శాఖ ఆదాయాన్ని పెంచడానికి (రూ. 8,999 కోట్లు) నిర్ణయం తీసుకున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

రాష్ట్రంలో విచ్చలవిడిగా బార్లకు అనుమతి ఇస్తున్నందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పాఠశాలలు మరియు ప్రార్థనా మందిరాలకు సమీపంలోనే మద్యం దుకాణాలకు అనుమతులను ఇస్తున్నందుకు నిరసనగా.

Sri S.A. Sampath Kumar:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికి ఆ ఘటనలను నియంత్రించలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

రాష్ట్రంలో దొంగ సారా తయారీని నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

రాష్ట్రంలో మద్యం వాడకాల నియంత్రణకు సంబంధించిన ప్రచార కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నందుకు నిరసనగా.

Sri G. Kishan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

అంబర్‌పేట నియోజకవర్గం, కాచిగూడ స్టేషన్ రోడ్డులో 4 వైన్ బార్స్ వుండి విద్యార్థులను, మహిళలను ఇబ్బంది పెడుతున్నందుకు.

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

ఫీవర్ హాస్పిటల్ ఎదురుగా హనుమాన్ టెంపుల్, గొల్నాక అంబర్‌పేటలో గల వైన్ షాప్స్ తీసేయనందుకు.

Sri Sunnam Rajaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో తాటిచెట్టు పై నుండి ప్రమాదవశాత్తు పడి మరణించిన, గాయపడిన వారికి, శాశ్వతంగా వికలాంగులైన వారికి ఎక్స్‌గ్రేషియా 6 లక్షలకు పెంచి చెల్లిస్తామని చెప్పి యివ్వకుండా కోట్లాది రూపాయల బకాయిలను ఇంకా విడుదల చేయనందుకు, బాధితులకు ఘటన జరిగిన కనీసం నెల రోజుల తర్వాత వెంటనే యిచ్చేందుకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులందరికి గుర్తింపు కార్డులు యివ్వాలని, టి.– ఎఫ్.టి., టి.సి.ఎస్. లైసెన్సులు యివ్వాలని, కార్మికులకు ఇతర సంక్షేమ కార్యక్రమాలు వర్తింపజేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో తాటి, ఈత చెట్ల పెంపకానికి ప్రభుత్వం ప్రత్యేకంగా భూమి కేటాయించి, తాటి ఈత వనాలను అభివృద్ధి, కార్మికుల ఉపాధి, తాటి, ఈత నీరా, ఉత్పత్తుల పరిశ్రమలను నెలకొల్పాలని, కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది గీత వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నందుకు వారి ఉపాధి, వృత్తి అభివృద్ధికి నూతన కల్లు విధానం ప్రకటించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు మరియు గీత కార్పొరేషన్‌ను బి.సి. కార్పొరేషన్‌లో కలిపినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ఏరియాలలో సొసైటీలు పునరుద్ధరించాలని, గౌడ, కల్లు గీత కార్మికులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో బి.సి., ఎ.బి.సి.లకు బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, కేటాయించిన నిధులు ఖర్చు చేయుటకు సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి, ఖచ్చితంగా ఖర్చు చేయుటకు చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 190,65,82,000/- for Excise Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే తాటి, ఈత చెట్ల పెంపకంలో హైబ్రిడ్ విత్తనాలను ప్రోత్సహించి, తాటి, ఈత వనాలను అభివృద్ధి చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. VII - COMMERCIAL TAXES ADMINISTRATION

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 302,29,13,000/- for Commercial Taxes Administration Rs.100/-

బోధన్ వంటి ప్రాంతాలలో వసూలు చేయబడ్డ వాణిజ్య పన్నులను ప్రభుత్వ ట్రెజరీలో సక్రమంగా జమ చేయనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 302,29,13,000/- for Commercial Taxes Administration Rs.100/-

రాష్ట్రంలోని సినిమాలకు వాణిజ్య పన్నుల మినహాయింపు విషయంలో పక్షపాత, ఏకపక్ష ధోరణులను అవలంబిస్తున్నందుకు నిరసనగా.

Sri C. Vamshi Chand Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 302,29,13,000/- for Commercial Taxes Administration Rs.100/-

అంతర్ జిల్లా మరియు అంతర రాష్ట్ర చెక్‌పోస్ట్‌ల వద్ద సరకు రవాణా దారులనుండి సక్రమంగా వాణిజ్య పన్నుల వసూలును చేపట్టనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 302,29,13,000/- for Commercial Taxes Administration Rs.100/-

పన్ను ఎగవేతదారులు మరియు రిజిస్ట్రేషన్ లేకుండా వ్యాపారాలు చేసేవారి గురించి సమాచారం సకాలంలో రివార్డులను అందజేయనందుకు నిరసనగా.

Sri C. Vamshi Chand Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 302,29,13,000/- for Commercial Taxes Administration Rs.100/-

వ్యాట్ వసూలు నెపంతో చిన్న, మధ్య తరహా వర్తకులపై వేధింపులకు పాల్పడుతున్నందుకు నిరసనగా.

DEMAND NO. VIII - TRANSPORT ADMINISTRATION

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

బస్‌పాస్‌పై రాయితీలు, ఉద్యోగులకు ఫిట్‌మెంట్ చెల్లింపు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్.టి.సి. సంస్థకు రావలసిన బకాయిలను పూర్తిగా చెల్లించనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఎదురౌతున్న నష్టాలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

Sri C. Vamshi Chand Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

రాష్ట్రంలో అక్రమ పర్మిట్‌లతో నడుస్తున్న వాహనాల నియంత్రణ చేయలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలకు నేటికి పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యాలను కల్పించలేనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

రాష్ట్రంలోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించ నందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

రాష్ట్రంలో రవాణా చెక్‌పోస్ట్‌ల వద్ద రవాణా పన్ను వసూళ్ళలో అలసత్వం ప్రదర్శిస్తున్నందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

తెలంగాణ ఆర్.టి.సి. కార్మికులకు పిఆర్సీ బకాయిలు యివ్వనందుకు, కొత్తగా ఉద్యోగాల భర్తీ చేయలేకపోవడంవల్ల కార్మికులపై పని భారం పడుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

తెలంగాణ ఆర్.టి.సి.లో కార్మికులకు వ్యతిరేకంగా 1-17 సర్క్యులర్ జారీ చేసినందుకు, ఎన్నికల హామీ మేరకు ఒక్క కొత్త బస్సు కూడా కొనుగోలు చేయనందుకు, 1500 ప్రైవేటు బస్సులను అద్దెకు నడుపుతూ సంస్థకు ఏటా వందల కోట్ల నష్టం కలిగిస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

తెలంగాణ ఆర్.టి.సి. బి.బి.యును మూసివేసే దశకు చేర్చుతున్నందుకు, వరంగల్‌లో టైర్ రీట్రేడింగ్ షాప్‌ను మూసివేసినందుకు, బడ్జెట్‌లో ఏటా 1000 కోట్లు కేటాయించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

తెలంగాణ ఆర్.టి.సి. కార్మికులకు డి.ఎ., పి.ఆర్.సి. బకాయిలు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,46,20,000/- for Transport Administration Rs.100/-

హైదరాబాదులో బస్ షెల్టర్లు లేక ప్రయాణికులు ఎండ, వానలకు యిబ్బంది పడుతున్నా పట్టించుకొనందుకు నిరసనగా.

DEMAND NO. X - HOME ADMINISTRATION

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

నయీం కేసు ఉదంతానికి సంబంధించిన కేసు, దర్యాప్తులో పారదర్శకతను పాటించనందుకు.

Sri Ch. Vamshichand Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

రాష్ట్రంలోని హోంశాఖకు చెందిన ఉన్నతాధికారి ఇండ్లల్లో క్రింది స్థాయి సిబ్బందితో చేయిస్తున్న వెట్టిచాకిరి సంఘటనలను నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో గృహ దోపిడీలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలను అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

ఇటీవల జరిగిన కానిస్టేబుల్స్, నియామక ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న పోలీస్ ఉన్నతాధికారుల ఆత్మహత్యల ఘటనలను నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

సర్వీసుల క్రమబద్ధీకరణ విషయమై హోంగార్డుల డిమాండ్ అంగీకరించనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

రాష్ట్రంలో హుక్కా, మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి అమ్మకాలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

Sri Ch. Vamshichand Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

పోలీస్ ఉన్నతాధికారుల ఇండ్లల్లో హోంగార్డులచే వెట్టిచాకిరి చేయిస్తున్న ఘటనలను నియంత్రించలేకపోతున్నందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

రాష్ట్రంలో సైబర్ నేరాల నియంత్రణలో విఫలం అవుతున్నందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

2017-18 ఆర్థికసంవత్సరంలో కొత్తగా ఏర్పడిన కమీషనరేట్లు మరియు ఎస్.పి. కార్యాలయాల నిర్మాణానికి సంబంధించి నిధుల ప్రతిపాదనను ఎదుర్కోనందుకు నిరసనగా.

Sri G. Kishan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

అంబర్‌పేట్ నియోజకవర్గం, రత్నానగర్ చైన్ స్నాచింగ్ వలన మహిళ మృతి చెందింది. ఇంకా స్నాచింగ్ నివారించనందున.

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

అంబర్‌పేట (హైదరాబాదు నగరం) అసెంబ్లీ పరిధిలో అనేక రోడ్లలో ప్రతీరోజు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడినప్పటికి ట్రాఫిక్ జామ్ అవుతున్నప్పటికి ప్రభుత్వం ఏ రకమైన నివారణ చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

నయిం డైరీ బయట పెట్టనందుకు, అతడు దోచుకున్న ఆస్తులను, బాధితులకు యిప్పించనందుకు మరియు నయీంకు సహకరించిన ముఠా సభ్యుల పేర్లు బయటపెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ స్టేషన్లు, కోర్టులలో మహిళలకు సంబంధించిన కేసులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించుటకు వారి జీవితాలను మెరుగుపరుచుకొనుటకు మరియు భద్రత కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న గృహ హింస, వేధింపులు, హత్యలు, ఆత్యాచారాలపై కఠిన చర్యలు తీసుకొని దోషులను శిక్షించాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో శిక్షలను అనుభవిస్తూ శిక్షాకాలం పూర్తిచేసి ఇంకా శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను సత్ప్రవర్తన కలిగినవారిని విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4828,17,70,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో అవినీతి, అక్రమాలు, ఆత్మహత్యలు పెరిగిపోతున్నా సరైన సంస్కరణలను తెచ్చి నియంత్రణకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXVII - AGRICULTURE

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

ఋణ భారం కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతాంగ ఆత్మహత్య సంఘటనలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

రాష్ట్రంలో పూర్తి స్థాయిలో రైతాంగ ఋణ మాఫీని జరుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

బ్యాంకుల ద్వారా సకాలంలో రైతాంగానికి ఋణ పంపిణీని చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

రాష్ట్రంలోని కౌలు రైతాంగానికి అందరికి గుర్తింపు కార్డులను ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

రాష్ట్రంలో కందిని పండించే రైతాంగానికి గిట్టుబాటు ధరను కల్పించలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

రాష్ట్రంలో నకిలి విత్తనాల అమ్మకాలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

రాష్ట్రంలో కల్తీ ఎరువుల అమ్మకాలను అరికట్టలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

రాష్ట్రంలో రైతాంగానికి, సకాలములో ఎరువులు, విత్తనాలను సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

ఋణ భారం కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన రైతాంగ కుటుంబాలను ఆదుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

రాష్ట్రంలో అనేక వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించలేక పోతున్నందుకు నిరసనగా.

Sri G. Kishan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

మహబూబ్ నగర్ జిల్లా నారాయణ్ పేట మార్కెట్‌లో కందుల కొనుగోళ్ళలో దళారులను అరికట్టనందుకు.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

నల్గొండ జిల్లాలో కందుల ధర లేకపోవడం దళారుల వ్యవస్థ వల్ల రైతులు నష్టపోతున్నందున.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

నిర్మల్ జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తామని చేయనందున.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

నిర్మల్ జిల్లాలో మిర్చి, పసుపు, కందులు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించనందున.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

నల్గొండ జిల్లా నిడమనూరు లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు కనీస వసతులు కల్పించనందుకు.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

నల్గొండ జిల్లా కొండ మల్లె పల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు క్యాంటీన్ నిర్మించనందుకు.

Sri Sunnam Rajaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో పంటల నష్టపరిహారం కొరకు చట్ట సవరణ చేసి, పూర్తి పరిహారం రైతులకు అందించాలని కోరుతున్నా అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు వ్యవసాయ రుణాలు 18 శాతం యివ్వాలన్న చట్టాన్ని అమలు పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్లలో ఎం. ఎస్.పి.కి కొనుగోలు కొరకు మార్కెట్ ఇన్‌టర్వెన్షన్ స్కీంకు అవసరమైన నిధులు కేటాయించి రైతులకు మద్దతు ధర కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో సౌడు భూములను అభివృద్ధి చేయుటకు తగిన నిధులు కేటాయించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టు ఏరియాల్లో పంట పొలాల్లో ఎలుకల బెడదతో రైతులు పంట నష్టపోతున్నందున వాటి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో అడవి జంతువులు పంట పొలాలపై పడి పంటలకు నష్టం కలిగిస్తున్నందున వాటిని నియంత్రించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5899,52,76,000/- for Agriculture Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో గద్వాల రైతులకు పత్తి విత్తనం పరిహారం అందించాలని ప్రభుత్వ కమిటి సిఫారసు చేసినా, ఇంతవరకు రైతులకు పరిహారం అందించనందుకు నిరసనగా.

DEMAND NO. XXVIII - ANIMAL HUSBANDRY AND FISHERIES

Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 594,74,28,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

రాష్ట్రంలోని అనేక పశు వైద్యశాలల్లో ఖాళీగా ఉన్న పశు వైద్యుల ఖాళీలను భర్తీలను భర్తీ చేయనందుకు నిరసనగా.

Dr. J. Geetha:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 594,74,28,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

రాష్ట్రంలో అనేక పశు వైద్యశాలల్లో మౌలిక సదుపాయాలను మరియు తగినంతగా మందుల లభ్యతను కల్పించలేక పోతున్నందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 594,74,28,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

రాష్ట్రంలోని కల్తీ పాల విక్రయాలను మరియు కల్తీ పాల తయారీని అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా.

Dr. J. Geetha:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 594,74,28,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

రాష్ట్రంలో పశువులకు సోకుతున్న గాలికుంటు, బొబ్బ వ్యాధులను మరియు గొర్రెలకు బ్లూ టంగ్ వ్యాధి వ్యాప్తిని అరికట్టలేక పోతున్నందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 594,74,28,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

రాష్ట్రంలోని ప్రభుత్వ పశు వైద్య శాలలకు తగినంతగా పొదుగు వాపు, పాము, కుక్కకాటు చికిత్స వాక్సిన్‌లను సరఫరా చేయలేక పోతున్నందుకు నిరసనగా.

Dr. J. Geetha:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 594,74,28,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

రాష్ట్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాలలకు తగినంతగా హెచ్. ఎస్., ఇ.టి. వాక్సిన్లతో పాటు, వైరల్‌కు సంబంధించిన మందులను సరఫరా చేయనందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 594,74,28,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

రాష్ట్రంలోని అనేక ఏజెన్సీ మరియు గిరిజన ప్రాంత గ్రామాల్లోని పశువులకు సరైన వైద్య సౌకర్యాలను కల్పించలేక పోతున్నందుకు నిరసనగా.

Dr. J. Geetha:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 594,74,28,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

రాష్ట్రంలోని చెరువులలో చేప పిల్లల పెంపకానికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో అక్రమాలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

DEMAND NO. XXX - CO-OPERATION

Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 92,25.58,000/- for Co-operation Rs.100/-

ప్రాథమిక సహకార పరపతి సంఘాల ద్వారా లక్ష్యాల మేరకు ఎరువులు, విత్తన సరఫరాను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 92,25.58,000/- for Co-operation Rs.100/-

రాష్ట్రంలోని అనేక సహకార పరపతి సంఘాలు లక్ష్యాల మేరకు ఋణ పంపిణీని చేపట్టనందుకు నిరసనగా.

Dr. J. Geetha:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 92,25.58,000/- for Co-operation Rs.100/-

రాష్ట్రంలో నష్టాల ఊబిలో కూరుకుపోయిన అనేక సహకార పరపతి సంఘాల ఆర్థిక పుష్టికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 92,25.58,000/- for Co-operation Rs.100/-

సహకార పరపతి సంఘాల్లో పనిచేసే అనేకమంది ఉద్యోగస్థులకు సకాలములో వేతనాలను చెల్లింపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 92,25.58,000/- for Co-operation Rs.100/-

రాష్ట్రంలోని వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకుల పటిష్టతకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXVIII - CIVIL SUPPLIES ADMINISTRATION

Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1807,81,02,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచుటలో విఫలం అవుతున్నందుకు నిరసనగా.

Dr. J. Geetha:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1807,81,02,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్రంలోని అనేకమంది నిరుపేదలకు ఇంకనూ రేషన్ కార్డులను జారీ చేయాల్సి ఉండగా అందులకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1807,81,02,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్రంలో అనేక మందికి చెందిన రేషన్ కార్డులను తొలగించినందుకు నిరసనగా.

Dr. J. Geetha:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1807,81,02,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రేషన్ దుకాణాల పని వేళల విషయమై సమయపాలనను పాటింపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1807,81,02,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్రంలో పలు బడా ప్రయివేట్ మార్ట్‌లలో నాణ్యత లోపించిన నిత్యవసర వస్తువుల విక్రయాలను అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1807,81,02,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్రంలో అర్హులైన అనేక మందికి ఇంకనూ ఆధార్ కార్డులను జారీ చేయనందుకు నిరసనగా.

Dr. G. Chinna Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1807,81,02,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్రంలో కల్తీ నెయ్యి తయారీ మరియు అమ్మకాలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

Dr. J. Geetha:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1807,81,02,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్రంలో కల్తీ కారం మరియు వంట నూనెల విక్రయాలను అరికట్టలేక పోతున్నందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1807,81,02,000/- for Civil Supplies Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫరాల శాఖ ద్వారా వినియోగదారులకు అవసరమైన కనీసం 12 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయనందుకు నిరసనగా.

***Mr. Speaker:-*** Cut Motions moved.

Demands moved. Cut Motion Nos. 1 to 122 deemed to have been moved. Now Discussion on Demands.

## 2017–2018 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

***డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి):–** అధ్యక్షా, ఈ రోజు డిమాండ్లపైన చర్చ జరుగుతున్న మొదటి రోజు. ఈ మొదటి రోజు డిమాండ్స్ అయినటువంటి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ రిలీఫ్, ఎక్సైజ్ అడ్మినిస్ట్రేషన్, కమర్షియల్ ట్యాక్సెస్ అడ్మినిస్ట్రేషన్, ట్రాన్స్‌పోర్ట్ అడ్మినిస్ట్రేషన్, హోం అడ్మినిస్ట్రేషన్, అగ్రికల్చర్, అనిమల్ హస్బెండరీ అండ్ ఫిషరీష్ కో ఆపరేషన్, సివిల్ సప్లైస్ అడ్మినిస్ట్రేషన్ వంటి డిమాండ్లపైన నాకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మొట్టమొదటగా తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఒక వ్యవసాయదారునిగా వ్యవసాయం, అనిమల్ హస్బెండరీ, ఫిషరీష్ వంటి అంశాలపైన ఎక్కువ దృష్టికేంద్రీకరిస్తూ, మిగతా వాటిలో కొన్ని విషయాలను నేను ప్రస్తావించదలచుకున్నాను.

తెలంగాణ రాష్ట్రము వస్తే, వ్యవసాయం బాగుపడుతుంది, రైతాంగం బాగుపడుతుందని మనమందరం అనుకున్నాము. దాదాపుగా మూడు సంవత్సరాలు కావస్తున్నది. మూడు అగ్రికల్చరల్ సీజన్స్ కూడా పూర్తి కావస్తున్నాయి. కానీ, పరిస్థితి దిగజారుతున్నదే తప్ప, వ్యవసాయ రంగంలో ఏ మాత్రం అభివృద్ధి కనబడడం లేదు. ముఖ్యంగా ఒకసారి గణాంకాలను చూసినట్లయితే, 2013–2014వ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముప్ఫై నాలుగు లక్షల యాభై ఆరు వేల హెక్టార్ల భూమిలో పంటలు వేయడం జరిగింది. ఆనాటి ఆహారధాన్యాల ఉత్పత్తి 107.49లక్షల టన్నులు. టి.ఆర్.ఎస్ ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరం 2014–2015లో 26.13లక్షల హెక్టార్ల భూమిలో పంటలు వేయగా 78.18 టన్నుల ఆహార ఉత్పత్తి వచ్చింది. అంటే గతంతో పోలిస్తే ఇప్పుడు గణనీయంగా తగ్గిపోయింది.

12.20 ప. 2015–16వ సంవత్సరంలో ఏరియా ఇంకా తగ్గిపోయి 21.80 లక్షల హెక్టార్లలో విత్తనాలను విత్తుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఉత్పత్తి కూడా 51.45 లక్షలకు పడిపోయిందన్న మాట కూడా సవినయంగా మనవి చేస్తున్నాను. మొదటి రెండు సంవత్సరాలు రాష్ట్రంలో వర్షాలు సరిగ్గా లేకపోవడం వల్ల, వర్షాభావ పరిస్థితుల వల్ల ఏరియా తగ్గి, ఉత్పత్తి కూడా తగ్గింది. వ్యవసాయం ఏరియా తగ్గి, ఉత్పత్తులు తగ్గి రైతాంగము కష్టాల్లో ఉండడంతో బడ్జెట్టును పెంచి, రైతుకు అండగా నిలబడాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ శాఖా మంత్రి గారి తరఫున తుమ్మల నాగేశ్వరరావు గారు డిమాండ్‌ను ప్రవేశ పెట్టారు. ఈ సంవత్సరానికి 5,899 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ఆమోదించాల్సిందిగా వారు ఈ సభను కోరడం జరిగింది. గత సంవత్సరం 6,600 కోట్ల పైన బడ్జెట్ ఉంటే, ఎందుకు ఈసారి బడ్జెట్లో కోత పెట్టారనే విషయాన్ని మంత్రి గారు సమాధానంలో వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

2015–16 సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు వ్యవసాయానికి 22వేల 92 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. 2016–17 సంవత్సరానికి 44వేల 485కోట్లను కేటాయించారు. దాన్ని రివైజ్డ్ ఎస్టిమేట్‌గా చూపిస్తూ 44వేల కోట్ల రూపాయలను, 48 వేల కోట్ల రూపాయలకు పెంచుకోవడం జరిగింది. ఈ సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 51వేల కోట్ల రూపాయలకు పైగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి కేటాయించుకోవడం జరిగింది. కేంద్రంలో ప్రతి సంవత్సరం వ్యవసాయానికి బడ్జెట్‌ను పెంచుతూ వెళుతున్నారు. రాష్ట్రంలో మాత్రం ఒకప్రక్క ఏరియా, ఉత్పత్తి రెండూ తగ్గుతూ వస్తున్నా, బడ్జెట్ కేటాయింపులు కూడా తగ్గిస్తూ రావడం శోచనీయమైన విషయం. ఈ బడ్జెట్ పాస్ అయి, ఈ డిమాండ్లకు గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పే వరకు ఈ మొత్తాన్ని గత సంవత్సరం కేటాయించిన 6,600కోట్ల కంటే ఎక్కువగా కేటాయించి, వ్యవసాయానికి, రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలబడాలని కోరుతున్నాను. వ్యవసాయం ఈ రాష్ట్రంలో సంక్షోభంలో కూరుకొని పోయింది. 2014వ సంవత్సరం జూన్ నుంచి ఇప్పటి వరకు దాదాపు 2,700 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలియజేస్తున్నాను. వ్యవసాయం వైపు చూస్తే పరిస్థితి చాలా గడ్డుగా ఉంది. ప్రభుత్వం చాలా విషయాల్లో పెద్ద ఎత్తున చొరవ తీసుకుంటున్నా, వ్యవసాయం విషయానికి వచ్చే సరికి సరైన పద్ధతిలో వ్యవసాయానికి అండగా ఉండడం లేదనే భావన ఈరోజు రైతాంగంలో కనిపిస్తోంది.

వ్యవసాయానికి ప్రధానంగా పండించడానికి పొలం కావాలి. సాయిల్ హెల్త్ కార్డులను ఇష్యూ చేస్తామని ప్రభుత్వం పదే పదే చెబుతోంది. కేవలం రాష్ట్రమే కాకుండా కేంద్రం కూడా ఈ సాయిల్ హెల్త్ కార్డులను పెద్ద ఎత్తున ఇవ్వాలనే ఆదేశాలను ప్రతి రాష్ట్రానికి పంపించడం జరిగింది. కానీ, ఈ కార్యక్రమం రాష్ట్రంలో నత్తనడకన నడుస్తోంది. సాయిల్ హెల్త్ కార్డులను ఇవ్వకపోవడం వల్ల రైతుకు ఆయన పొలంలో ఎలాంటి పంట పండించాలి, ఎలాంటి మందులు

* An asterisk before the name indicates confirmation by the Member.

ఎంత మోతాదులో వెయ్యాలి అనే అవగాహన రావడం లేదు. సాయిల్ టెస్టింగ్ ల్యాబొరేటరీలు చాలా తక్కువగా ఉన్నాయి, ఉన్న వాటిల్లో కూడా ఎక్విప్‌మెంట్, సిబ్బంది సరిగ్గా లేదు. వాటిని పెద్ద ఎత్తున పెంచుకోవాల్సిన అవసరం ఉన్నందున కేంద్రం కూడా వీటిని పెంచుకోవడానికి సహాయం చేస్తోంది. 31 చిన్న జిల్లాలను ఏర్పాటు చేసుకున్నాము, ప్రతి జిల్లాకు ఒక సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకుని, హెల్త్ కార్డులను కూడా రైతులకు ఇస్తే ఆ కార్డు ప్రకారం ఏ పంట వేసుకోవాలి, ఏ న్యూట్రియెంట్స్‌ను ఎంత మోతాదులో వేసుకోవాలనే ఒక అవగాహన రైతులకు వస్తుంది.

దాదాపుగా 113 లక్షల హెక్టార్లలో తెలంగాణ విస్తీర్ణం ఉంది. ఈ విస్తీర్ణంలో 53 లక్షల హెక్టార్ల భూమి సాగుకు అనుకూలంగా ఉంది. 53 లక్షల హెక్టార్లలో నీటి సౌకర్యం ఉన్న పొలాన్ని చూస్తే 40 శాతం కన్నా ఎక్కువగా లేదు. అందుకే మన తెలంగాణ ఉద్యమం కూడా నీళ్లు, నిధులు, నియామకాల చుట్టూ తిరుగుతూ పోరాటం సాగించి చివరగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. నీటి పారుదల రంగంలో గొప్ప ప్రగతిని చూపించ లేకపోయాము. రుతు పవనాలు సహకరించకపోవడమే ఈ రాష్ట్రంలో వ్యవసాయం తిరోగమన దిశలో నడవడానికి ప్రధాన కారణం. అలాంటి సహకారం లేని రుతుపవనాలను అధిగమించడానికి శాశ్వతమైన నీటి పారుదల సౌకర్యాలను రైతాంగానికి అందించినట్లైతే రైతు బంగారం పండిస్తాడు.

గత కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చాలా పెద్ద ఎత్తున పెండింగ్ ప్రాజెక్టులను తెలంగాణలో, ఉమ్మడి రాష్ట్రంలో తీసుకోవడం జరిగింది. అలాంటి ప్రాజెక్టులు చివరి దశలో ఉన్నాయి. మీరు కొద్దిగా కష్టపడి, కొద్దిగా డబ్బు వెచ్చిస్తే ఆ ప్రాజెక్టులు పూర్తి అవుతాయి. అవి ఎవరి హయాంలో కట్టినా, ఎవరి హయాంలో పూర్తి అయినా రైతాంగానికి మేలు చేకూరుస్తాయి. ఈ ప్రభుత్వం చేపట్టిన రెండు పెద్ద ప్రాజెక్టులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, ఒకనాడు ప్రాణహిత చేవెళ్ల అని పిలుచుకున్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనులు చాలా నత్తనడకలో నడుస్తున్నాయి. వీటి మీద శ్రద్ధ పెట్టి త్వరగా ఈ పథకాలను త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తేనే, గౌరవ ముఖ్యమంత్రి గారు పదే పదే చెప్పే కోటి ఎకరాల మాగాణికి నీళ్లు ఇస్తామని, ప్రతి నియోజక వర్గంలో లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తామని అంటున్నారో ఆ ఉద్దేశం నెరవేరుతుంది. లేకుంటే చాలా వెనుక బడిపోతాము. ఆల్‌మట్టి ఎత్తు పెంచుతామని, లేదా 4 ఎత్తిపోతల పథకాలు క్రొత్తగా వస్తున్నాయని అంటున్నారు. దక్షిణ తెలంగాణకు జీవనాధారం అయిన కృష్ణా నదిలో పూర్తిగా నీళ్లు రానటువంటి పరిస్థితి రాబోతోందని తెలియజేస్తున్నాను. దాన్ని కంపెన్సేట్ చేయడానికి ఎక్కువగా నీరు ఉండే గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించడానికి ఈ ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేయాలి.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:-** అధ్యక్షా, 8 డిమాండ్ల మీద చర్చ జరుగుతుంటే ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఐదుగురు మంత్రులు లేకుండా చర్చ ఎందుకు, ఎవరు వ్రాసుకుంటారు. మనకు బడ్జెట్‌కు సంబంధించి చర్చ ఉండేది ఈ ఒక్క రోజు మాత్రమే. ఈ విధంగా చర్చ జరిగితే ఏమి లాభము?

**శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు:-** కౌన్సిల్ కూడా నడుస్తోంది. గౌరవ పౌర సరఫరాల శాఖా మంత్రి తదితరులు అక్కడ ఉన్నారు. పద్దులు లేవు. బడ్జెట్ మీద రిప్లై ఉంది.

**డా. జి. చిన్నా రెడ్డి:-** అధ్యక్షా, నీటి పారుదల రంగం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి. టి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో ఉన్న పెద్దలంతా కోటి ఎకరాలు అంటుంటే, కేవలం ఈ ప్రభుత్వమే కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తోందా అనే భావన చాలా మందిలో కలుగుతోంది. మీరు ఒక్కసారి గణాంకాలు చూస్తే, మనకు 2004 వరకు దాదాపు 40 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి ఉండేది. 2004 నుంచి 2014 వరకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మరొక 40 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడానికి ప్రాజెక్టుల ద్వారా ప్రయత్నం చేసింది. ఆ విధంగా 80 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే ప్రయత్నాలు గత ప్రభుత్వాలు చేశాయి. పాలమూరు, రంగారెడ్డి, కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసుకోగలిగినట్లైతే వీటి ద్వారా దాదాపుగా 25 నుంచి 30 లక్షల ఎకరాలకు సాగునీరు కనుక వస్తే గతంలో ఉన్న 80 లక్షల ఎకరాలు మొత్తంగా తప్పకుండా కోటి ఎకరాలను దాటుతామనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

నాణ్యమైన విత్తనం చాలా ముఖ్యమైనది, వ్యవసాయంలో విత్తనం అనేది గొప్ప ఇన్‌పుట్. నాణ్యమైన విత్తనాలను సకాలంలో రైతుకు సబ్సిడీ మీద అందిస్తే రైతు తప్పకుండా మంచి పంటలు పండించడానికి ఆస్కారం ఉంటుందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

12.30 మ. తెలంగాణ విత్తన బాండాగారం కాబోతుందనే మాట ముఖ్యమంత్రిగారు పదే పదే చెబుతున్నారు. కాని ప్రభుత్వం మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకున్నట్టు కనపడడం లేదు. ఈ విత్తన ఉత్పత్తి అంతా ప్రయివేటు వాళ్లచేతులలోనే ఉందని మనవి చేస్తున్నాను. బిటి కాటన్ ఒకటే మనం ఒక ఉదాహరణగా

తీసుకోవచ్చు . బిటి కాటన్ రావడానికంటే ముందు ఈ రాష్ట్రంలో పత్తి రైతు పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. పురుగుల మందుపైనే ఎక్కువగా ఖర్చు పెట్టే పరిస్థితిని మనం చూశాము. కాని పత్తికి సంబంధించి బిటి కాటన్ రావడం వల్ల గొప్ప రెవల్యూషన్ వచ్చింది. ఆదిలాబాద్‌లాంటి జిల్లాలో చూస్తే మాకు తెల్ల బంగారం పండుతుందని చాలా గొప్పగా చెప్పుకునేవారు. అలాంటి నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేయాలి. ప్రభుత్వపరంగా ముఖ్యమంత్రిగారు చెబుతున్నట్టుగా విత్తనభాండాగారం కాదు, మొదలు మన రైతులకు కావలసిన విత్తనాలు తయారు చేసుకుందాము. మన వాతావరణం అనుకూలంగా ఉంది కాబట్టి మన దేశానికే కాక విదేశాలకు కూడా ఎగుమతి చేసే విధంగా విత్తన ఉత్పత్తి చేసుకుందాము. దానికి వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని, వ్యవసాయ శాఖను సమన్వయం చేసి సమాయత్తం చేస్తేనే అది సాధ్యమవుతుంది. విత్తనాలు కూడా సకాలంలో మనకు ప్రభుత్వం తరపున సప్లై చేసే విధంగా ఉండాలి. విత్తనాలు సీజన్ అయిపోయిన తరువాత వచ్చే పరిస్థితిని చూస్తున్నాము. ఆ మాదిరిగా కాకుండా ఇవ్వాల్సిన సబ్సిడీని మొదలే ప్రకటించి రైతుకు మే నెల చివరి వారంకల్లా ప్రతి నియోజక వర్గ హెడ్ క్వార్టర్‌లో లేదా మండల హెడ్ క్వార్టర్‌కు విత్తనాన్ని చేర్చగలిగితే రైతుకు లాభం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

వ్యవసాయంలో మరో ముఖ్యమైన అంశం పెట్టుబడి. రైతాంగానికి క్రెడిట్ ఫెసిలిటీ కల్పించాలి. ఎందుకుంటే మన రాష్ట్రంలోని రైతాంగం 86 శాతం మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. పెద్ద రైతులు కేవలం పది శాతం ఉంటారనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. పెద్ద రైతులు వాళ్ల స్వంతంగా క్రెడిట్ ఫెసిలిటీ చూసుకోగలుగుతారు. కాని చిన్న, సన్నకారు రైతుకు మాత్రం ప్రభుత్వమే తప్పకుండా క్రెడిట్ ఫెసిలిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మనం ప్రతి సంవత్సరం లక్ష్యాలు నిర్దేశిస్తున్నాము. కాని ఏ బ్యాంకు కూడా ఆ లక్ష్యాలను చేరుకోలేకపోతున్నాయి. రైతాంగాన్ని బాగా ఇబ్బంది పెడుతున్నారు. అదీగాక గౌరవ ముఖ్యమంత్రిగారు వారి టి.ఆర్.ఎస్. పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకు ఉండే రుణాలను లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తామని చెప్పారు. ఆ ప్రకారంగా రూ.17వేలకోట్లు రుణాన్ని మాఫీ చేస్తామని చెప్పి, ఒక్కసారే మాఫీ చేయలేదు. నాలుగు విడతలలో ఆ డబ్బు కడుతూ ఉండడం వల్ల రైతులు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి చూస్తున్నాము. ఈ సంవత్సరం నాలుగో విడత కడుతున్నారు కాదనడం లేదు. ఇదే మొదటి సంవత్సరంలోనే కట్టి ఉంటే రైతుకు ఇంత ఇబ్బంది ఉండదు. అందుకని ప్రభుత్వం బ్యాంకర్స్ ముక్కు పిండి మన రైతు పక్షాన నిలబడి రుణ సహాయం ఇప్పించవలసి ఉంది. రైతుకు వచ్చే రుణా సహాయమే కాకుండా ప్రభుత్వ పని తీరు చూస్తే చాలా బాధగా ఉంది. వ్యవసాయం అనేది కేంద్రం, రాష్ట్రానికి సంబంధించింది. దీనిలో కేంద్రానికి సంబంధించినవి కొన్ని స్కీమ్స్ ఉన్నాయి, రాష్ట్రానికి సంబంధించినవి కొన్ని స్కీమ్స్ ఉన్నాయి. వాటి గురించి చెబుతాను.

2014-15కు సంబంధించి సెంట్రల్లీ అసిస్టెడ్ స్టేట్ ప్లాన్స్ స్కీమ్‌లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్‌లో బడ్జెట్ ఎస్టిమేట్ రూ.80.23కోట్లు అయితే రిలీజ్‌చేసింది మాత్రం రూ.83.20 కోట్లు కాని ఖర్చు పెట్టింది మాత్రం రూ.69.33 కోట్లు. 2014-15 కు సంబంధించిన మొదటి సంవత్సరం లెక్కలు. రిలీజెస్ ఎక్కువ ఇచ్చినా చాలా తక్కువ ఖర్చు పెట్టారని తెలియచేస్తున్నాను. శాఖా పరంగా ఖర్చు పెట్టడంలో వెనుకపడ్డాము. నేషనల్ మిషన్ ఆయిల్ సీడ్స్ అండ్ ఆయిల్ పామ్ మనకు బడ్జెట్ ఎస్టిమేట్ రూ.70.34కోట్లు అయితే రిలీజెస్ మాత్రం రూ. 27.29కోట్లు కాని ఖర్చు పెట్టింది మాత్రం రూ.19.54కోట్లని మనవి చేస్తున్నాను. ఆ ప్రకారంగా ఐదు సెంట్రల్ స్కీమ్స్ ఉన్నాయి. వాళ్ల మొత్తం మనకు రూ.765.55 కోట్లు బడ్జెట్ ఎస్టిమేట్‌లో పెట్టినా వాళ్లు రిలీజ్ చేసింది రూ.401.80కోట్లు, కాని రూ.363.64కోట్లు ఖర్చు చేశారని మనవి చేస్తున్నాను. రిలీజెస్ అయిన వాటిని సరిగా ఖర్చు చేయకపోవడం వల్ల రైతాంగానికి నష్టం కలిగిస్తున్నాము. అదే విధంగా రాష్ట్రంలో ఉండే ప్లాన్ బడ్జెట్‌లో దాదాపుగా పద్నాలుగు అంశాలున్నాయి. ఈ మొత్తానికి మనం రూ.1.34లక్షల కోట్లు బడ్జెట్ ఎస్టిమేట్‌లో పెట్టుకున్నాము. కానీ రిలీజెస్ 1/3వ వంతు కూడా లేదు. కేవలం రూ.352.31 కోట్లు మాత్రమే రిలీజ్ చేయగా అందులో రూ.214.30కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని సభ దృష్టికి తెస్తున్నాను. మొత్తం రాష్ట్రం, కేంద్రానికి సంబంధించిన స్కీమ్స్ చూస్తే రూ.1212.10కోట్లు బడ్జెట్ ఎస్టిమేట్ అయితే మనకు రిలీజ్‌చేసింది మాత్రం రూ.767.07కోట్లు . అందులో రూ.584.85కోట్లు ఖర్చు పెట్టగలిగాము. అంటే బడ్జెట్ ఎస్టిమేట్‌కు మనం ఖర్చు పెట్టిన దానిని చూస్తే 1/3 వ వంతు మాత్రమే ఖర్చు పెడుతున్నామనే మాట తమరి ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను.

2015-16కు సంబంధించి అభివృద్ధి ఉందా అని చూస్తే ఏమాత్రం అభివృద్ధి సాధించలేకపోయాము. కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన స్కీమ్స్‌ను చూస్తే రూ. 1186.27 కోట్లు ఉంటే రిలీజెస్ మాత్రం రూ.621.34 కోట్లు . అందులో రూ. 441.98కోట్లు ఖర్చు పెట్టగలిగాము. అంటే బడ్జెట్ ఎస్టిమేట్‌లో కేవలం 1/3వ వంతు మాత్రమే ఖర్చు పెట్టాము.

ఈ సంవత్సరం అంటే మార్చి నెల ఇంకా పది రోజుల సమయం ఉంది. కాబట్టి ఇప్పటి వరకున్న గణాంకాలు చూస్తే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్, స్టేట్ స్కీమ్స్ మొత్తం చూస్తే రూ.1291.45కోట్లు అయితే రిలీజెస్ రూ.292.16కోట్లు చేశారు. కాని రూ.203.67కోట్లు మాత్రమే ఖర్చు పెట్టగలిగామని తమరి ద్వారా తెలియచేస్తున్నాను. వ్యవసాయ శాఖ సరైన పద్ధతిలో పని చేస్తే స్కీమ్స్ అన్ని సక్రమంగా ఇంప్లిమెంట్ అయితే వ్యవసాయానికి, రైతాంగానికి ఎంత ఉపయోగం జరుగుతుందనే విషయాన్ని సభకు తెలియచేస్తున్నాను. రాబోయే రోజులలో వ్యవసాయం ప్రధాన వృత్తి . రాష్ట్రంలో 55 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. కాని గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారు నూటికి నూరు శాతం మంది వ్యవసాయం పైనే ఆధారపడుతున్నారు. అలాంటి జీవనోపాధి చూపించే వ్యవసాయ రంగానికి డబ్బులున్నా ఖర్చు చేయని పరిస్థితి ఏర్పడింది. దానికి ప్రధాన కారణం డిపార్ట్‌మెంట్స్‌లో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్, అగ్రికల్చరల్ ఆఫీసర్స్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పోస్టులు చాలా ఖాళీలున్నాయి. వాటన్నిటినీ భర్తీ చేస్తేనే డిపార్ట్‌మెంట్‌ను సరిగా నడపగలరు.

అదేవిధంగా ఫెర్టిలైజర్స్‌కు సంబంధించి చెబుతాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో ఎక్కువ ఫెర్టిలైజర్స్ వాడేవారు. ఫెర్టిలైజర్స్ ఎక్కువ వాడడం వల్ల నష్టం జరుగుతుందని చెప్పడం వల్ల చాలా మంది రైతులు ఫెర్టిలైజర్స్‌ను చాలా వరకు తగ్గించారు. అయినా సకాలంలో రైతుకు కావలసిన ఎరువులు మనం ఇప్పించగలిగితే గొప్పగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

12.40 మ. అవసరం ఉన్నా, లేకపోయినా పెస్టిసైడ్స్ వాడడం మంచిది కాదు. ఆర్గానిక్ ఫార్మింగ్ అందరూ ఇష్టపడుతున్నారు. నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు ఇచ్చే బాధ్యత డిపార్ట్‌మెంట్ పైన, ప్రభుత్వం పైనా ఉంది. రైతులకు సకాలంలో విత్తనాలు ఇవ్వండి, సకాలంలో రుణ సదుపాయం కల్పించండి. ప్రకృతి వైపరీత్యాలు వచ్చి రైతు పంట నష్టపోతే ఆయనకు ఇన్స్యూరెన్స్ వచ్చే అవకాశం కల్పించండి. రైతు నాకు ఇన్‌పుట్‌సబ్సిడీ ఇవ్వండని చేయి చాచే పరిస్థితి కాకుండా వాహనానికి ఇన్స్యూరెన్స్ చేస్తే, యాక్సిడెంట్ అయితే పూర్తిగా డబ్బు ఇన్స్యూరెన్స్ కంపెనీ నుండి తిరిగి పొందగలుగుతామో రైతాంగానికి అలాంటి పరిస్థితి రావాలి. ఇన్స్యూరెన్స్ విషయంలో మూడు అంశాలున్నాయి. అందులో మొట్టమొదటిది "ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనా" అధ్యాక్ష. ఇంతకు ముందు ముందు ఉన్న ఇన్స్యూరెన్స్ స్కీమ్ కన్నా ఇది మెరుగైన స్కీమ్. ఇది కూడా సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. అది సక్రమంగా అమలైతే చాలా గొప్పగా ఉంటుంది. వడగళ్లవానపడినప్పుడు, అకాల వర్షాలు పడినప్పుడు పూర్తిగా వర్షాలు లేకపోయినా, పంట ఎండిపోయినా రైతు పెట్టిన పెట్టుబడి తిరిగి పొందే అవకాశం ఉంటుంది. వెథర్ బేస్డ్ క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ ఒకటి ఉంది. వాతావరణానికి అనుకూలంగా ఇన్స్యూరెన్స్ స్కీమ్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా వర్షాభావ పరిస్థితులున్న జిల్లా కాబట్టి పత్తి పంట వేసుకోండని, వర్షాలు తక్కువ అయినా, పత్తి దిగుబడి లేకపోయినా ఇన్స్యూరెన్స్ ద్వారా సహాయం దొరుకుతుంది. మూడవది, యునైటెడ్‌ప్యాకేజ్ ఇన్స్యూరెన్స్ స్కీమ్. ఇందులో వ్యక్తిగత, ప్రమాద బీమా, జీవిత బీమా, విద్యార్థి సంరక్షణ బీమా, ఉద్యోగ బీమా, ట్రాక్టర్స్ బీమా ఉంటాయి. వ్యక్తిగతంగా వాళ్ల పిల్లలకు, ఆయన వాడే ఈ ఇంప్లిమెంట్స్‌కు బీమా వర్తిస్తుంది. ఇది ఒక పైలెట్ ప్రాజెక్ట్‌గా నిజామాబాద్ జిల్లాలోనే ఈ సంవత్సరం అమలుచేస్తున్నారు. పాత నిజామాబాద్‌లో అమలు చేస్తున్నారు. ఈ స్కీమ్‌ను 31 జిల్లాలలో అమలు చేయాలని కోరుతున్నాను. ఇన్స్యూరెన్స్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలుచేస్తే రైతుకు మేలు జరుగుతుంది. రైతు ఏవిధంగా పంట పండించాలి, ఏ విధంగా రైతుకు విత్తనాలు ఇప్పించాలి, పంటలకు రోగాలు వచ్చినప్పుడు ఏ విధంగా మందులిప్పించాలని వ్యవసాయాధికారి రైతులకు సలహా ఇచ్చి, పండించిన పంటను మార్కెట్‌కు తీసుకెళ్లే విధంగా సహాయపడే విధంగా వ్యవసాయాధికారిని మౌల్డ్‌చెయ్యాలి. రైతు కష్టపడి, ఎండనక, వాననక, చలి అనక పండించిన పంటను మార్కెట్‌కు తీసుకొచ్చిన తరువాత చాలా ఇబ్బంది పడుతున్నాడు. రాష్ట్రంలో మిర్చి రైతుల పరిస్థితిని చూస్తున్నాము. తమరు వరంగల్ జిల్లా వాస్తవ్యులు. తుమ్మల నాగేశ్వర రావు గారు ఖమ్మం జిల్లా వాస్తవ్యులు. మిర్చి పంట విపరీతంగా పెరిగిపోయింది. పోయిన సంవత్సరం క్వింటాల్ మిర్చి ధర రూ.12000/- పలికింది. ఈ సంవత్సరం ఆరు వేల రూపాయలకు అమ్మవలసి వస్తుంది. దొడ్డు శెనగలు, కందులు రూ. 5050/- ప్రకటించాము. కర్నాటకలో రూ. 450/- బోనస్ ఇచ్చి రూ. 5500 కొంటున్నారు. హరీష్‌రావు గారు రూ. 5050/- కొనిపించారు. ఈ మధ్య సెంటర్స్ మూసివేశారు. రైతుల దగ్గర కంది పంట ఉంది. దాన్ని కొనవలసిన అవసరం ఉంది. మార్కెటింగ్ వ్యవస్థ అనేది రైతుకు చాలా ముఖ్యం. మార్కెట్ కమిటీలను మనం నామినేట్‌చేస్తున్నాము. మార్కెట్ కమిటీలకు నామినేషన్ చేసే పద్ధతులు పోవాలి. గుజరాత్ లాంటి రాష్ట్రాలలో నేను మార్కెట్‌యార్డ్‌కి వెళ్లినప్పుడు అక్కడ రైతుల

నుండి ఎన్నుకోబడిన అధ్యక్షులు ఉన్నారు. చాలా చక్కగా మార్కెట్‌యార్డులు నడుస్తున్నాయి. రైతులకు జవాబుదారీతనంగా అక్కడున్న పాలకవర్గం నడుస్తోంది. రైతులకు కావలసిన వసతులు కల్పిస్తున్నారు. ఇక్కడ మాత్రం నామినేటెడ్ అధ్యక్షులు ఎవరైతే ఉన్నారో ఏ మాత్రం రైతులను పట్టించుకోకుండా ఉంటున్నారు. అందుకని మార్కెటింగ్ వ్యవస్థలో మీరు మార్పులు తీసుకురావాలని మనవిచేస్తున్నాను. వాల్యూ ఎడిషన్. పండించిన పంట నేరుగా అమ్ముకోవాలంటే సరైన ధర రైతుకు రాదు అధ్యక్షా. ఒడ్లను బియ్యం, కందులను పప్పు, మొక్కజొన్నలను పాప్‌కార్న్, స్వీట్‌కార్న్‌గా చేసి అమ్మితే మూడింతల ధర వస్తుందని నేను మనవి చేస్తున్నాను. నేను గత సమావేశాలలో వ్యవసాయ డిమాండ్‌పై మాట్లాడేటప్పుడు చెప్పాను. వ్యవసాయ శాఖ అనే పేరును వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖగా, ఈ డిపార్ట్‌మెంట్ పేరును మార్చాలని నేను కోరుతున్నాను. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో కూడా వ్యవసాయ, రైతు సంక్షేమ ఫార్మర్స్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అని అంటున్నారు. కేవలం రైతు పండించిన పంట పైన్నే కాకుండ, పండించిన పంట పైన సంక్షేమం చూడవలసిన అవసరం ఉంది. అలాంటి రైతులను ఆదుకోవాలని, రైతులకు ఏమి చేసినా తక్కువేనని సవినయంగా మనవిచేస్తున్నాను. ఎనిమల్ హస్బెండ్రీకి వస్తే, పాడి పంట అని అంటాము. తెలంగాణ రాష్ట్రంలో గొర్రెలు, మేకలు, పాడికి ఏమాత్రం కొదవ లేదు. నాలుగు లక్షల మంది యాదవులకు 84 లక్షల గొర్రె పిల్లలను 75 శాతం సబ్సిడీపైన పంచుతామని అన్నారు. నిన్న కిషన్ రెడ్డి గారు మాట్లాడిన మాటలకు సీయం గారు ఏకీభవించలేదు, సీయం గారు చెప్పిన దానితో కిషన్ రెడ్డి గారు ఏకీభవించలేదు. అయిదు వేల కోట్ల రూపాయలలో నాలుగు వేల కోట్ల రూపాయలు ఎన్.సీ.డీసి ఇస్తుంది ఇందులో వెయ్యి కోట్ల రూపాయలు గ్రాంట్ ఉందని మీరిచ్చిన పుస్తకంలో రాసి ఉంది. దాని గురించి క్లారిఫై చెయ్యాలి. ఎవరిచ్చినా ఈ యాదవులకు మేలు చేసే విధంగా ప్రయత్నం చెయ్యాలి తప్ప మరొకటి కాదు. ముఖ్యమంత్రి గారు ఏ ప్రోగ్రామ్ చేసినా ఆంబీషియస్ ప్రోగ్రామ్‌గా ఉంటుంది. ఈ సంవత్సరంలోనే అన్ని అయిపోవాలి. 84 లక్షల గొర్రెల పిల్లలు దొరుకుతాయా అని మన వంశీచంద్ రెడ్డి గారు గణాంకాలతో చెబుతున్నారు. కర్నాటక, మహారాష్ట్రలలో మన చుట్టుపక్కల ఎక్కడా దొరికే పరిస్థితి లేదు. ఎక్కడ నుండి తెస్తారని అడుగుతున్నాను. కరప్షన్‌కి దారి తీసే స్కీమ్ అవ్వకూడదని మనవిచేస్తున్నాను. చేప పిల్లలను పెంచడం ఇవ్వాళ కొత్తేమి కాదు. గతంలో ఎన్నో పర్యాయాలు మనం చేప పిల్లలను వదిలిపెట్టాము. 28 వేల కోట్ల చేప పిల్లలను రూ.24 కోట్లతో అన్ని జలాశయాలలో వదిలామని చెప్పుకుంటున్నాము. చాలా గొప్ప సంపద రాబోతుందని చెప్పుకుంటున్నారు. వెనుక చెప్పుకుంటున్నారు, 28 వేల కోట్ల చేప పిల్లలన్నారు వదలలేదన్నారు. ఇందులో పెద్ద తప్పులు జరిగాయి. రూ. 24 కోట్లలో దాదాపు 10 కోట్లు దళారుల చేతులు మారాయి. ఇలాంటి వాటికి తావు ఇవ్వకుండా మన తెలంగాణ బంగారు తెలంగాణ కావాలి. ఇలాంటి వృత్తులపైన ఆధారపడిన వారు ధనవంతులు కావాలని మన కోరిక. దానిని సక్రమంగా అమలుచేసే ప్రయత్నం చెయ్యాలని మనవిచేస్తున్నాను.

**12.50 మ.** ఎర్రజొన్నలు అనే మాట టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వింటున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్రజొన్నలకు వ్యతిరేకం, రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకుండా వారిని ముంచితే టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఆ రైతులను ఆదుకున్నదని, పెండింగు ఉన్న బకాయిలను వారే చెల్లించామని చెబుతున్నారు. వాస్తవానికి ఏ.పి సీడ్స్ కార్పొరేషన్ ద్వారా క్వింటాల్ ఒక్కింటికి రూ.1,220 చొప్పున రూ.34 కోట్లు గత ప్రభుత్వమే చెల్లించింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.9 కోట్ల బకాయిలుంటే వాటిని చెల్లించింది. నేను కాదనడం లేదు. కానీ ఎర్రజొన్న రైతులకు ఇంకా రూ.7 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉన్నదని అంటున్నారు. కాబట్టి ఆ రూ.7 కోట్లు కూడా వెంటనే చెల్లించాల్సిన అవసరమున్నది. ఎర్రజొన్నలను కేవలం నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ ప్రాంతంలోనే పండిస్తారు.

సివిల్ సప్లైస్‌కు సంబంధించి గౌరవ మంత్రివర్యులకు నా మనవి ఏమిటంటే, గత ప్రభుత్వం ఒక కుటుంబానికి నాలుగు కిలోల బియ్యం ఇవ్వగా ఈ ప్రభుత్వం దానిని మనిషి ఒక్కింటికి 6 కిలోలకు పెంచింది. మేం కూడా సంతోషిస్తాము. కానీ రేషన్‌షాపులలో బియ్యం, కొంచెం చక్కెర, కొంత కిరోసిన్ తప్ప పప్పు, ఉప్పు, నూనె వంటివి కార్డుమీద ఇవ్వడం లేదు. మార్కెట్‌లో ధరలన్నీ పెరుగుతున్నాయి. కాబట్టి పప్పు, ఉప్పు, నూనె వంటివి కార్డుమీద ఇస్తే ప్రభుత్వం ఎంతో సహాయం చేసినట్లు అవుతుంది.

సారాను నిషేధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. చాలా సంతోషం కానీ నా నియోజకవర్గ ప్రజలు నాకు ఈరోజు ఫోన్‌చేసి అడిగిందేమిటంటే ఉగాది పండుగకు బెల్లం అందుబాటులో లేకపోతే బక్ష్యాలు ఎలా చేసుకుంటామని అడుగుతున్నారు. వనపర్తి మార్కెట్‌లో ఏ షాపులో కూడా బెల్లం అందుబాటులో లేదు. నల్లబెల్లం కాకపోయినా కనీసం తెల్ల బెల్లమైనా షాపులలో అమ్ముకునేందుకు

వెసులుబాటు కల్పించవలని అడుగుతున్నారు. కనీసం గృహావసరాలకు వాడుకునే బెల్లానికైనా వెసులుబాటు కల్పించమని కోరుతున్నాను. సారా తయారుచేసే వ్యక్తులపైన ఎక్సైజ్ శాఖ ఎంత దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నదంటే నా నియోజకవర్గమైన వనపర్తిలోని పెద్దగూడెం అనే తండాలో మహిళ అని కూడా చూడకుండా ఒక ఎక్సైజ్ సూపరింటెండెంట్ స్థాయి అధికారి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లి విపరీతంగా కొడితే ఆమె చేతిపైన, వీపుపైన అన్ని దాదులొచ్చాయి. ఈ రకంగా కొట్టే హక్కు వారికి ఎవరిచ్చారు? వారేమైనా తప్పు చేస్తే ప్రభుత్వ నియమ నిబంధనల క్రింద కేసు పెట్టాలి తప్ప ఫిజికల్‌గా వాళ్లను కొట్టే అధికారం ఎవరికీ లేదని సవినయంగా మనవి చేస్తున్నాను. సారా తయారీదారులకు ప్రత్యామ్నాయ వృత్తి చూపిస్తామని చెప్పారు. కానీ చాలాచోట్ల అది అమలు కావడం లేదు. వారికి ప్రత్యామ్నాయ వృత్తిని చూపిస్తే తప్పనిసరిగా సారా తయారీని మానుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ట్రైబల్స్ కూడా బాగా చదువుకుంటున్నారు.

మనం రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ ద్వారా పది నుంచి 31 జిల్లాలు చేశారు. రెవెన్యూ డివిజన్‌లు, మండలాలు పెంచారు, చాలా సంతోషం. కానీ కొంత మంది అనుకుంటున్నదేమిటంటే ముఖ్యమంత్రిగారు వారి మేనిఫెస్టోలో 24 జిల్లాలు చేస్తామని చెప్పి 31 జిల్లాలు చేయడం వలన జిల్లాలు ఎక్కువయ్యాయని అనుకుంటున్నారు. వనపర్తి కూడా జిల్లా కేంద్రమైనది. నాకు అవసరముండి జిల్లా కేంద్రంలోని ఆఫీసులకు వెళితే అక్కడ ఒక జిల్లా అధికారి మాత్రమే కనబడతారు. ఆయన కింద పనిచేసే సపోర్టింగ్ స్టాఫ్ లేరు. ఏదైనా అవసరం పడి ఫలానా రిప్రజెంటేషన్ అక్కడినుంచి ఫార్వర్డ్ కావాలంటే రాయడానికి ఎవ్వరూ లేకపోతే కొన్నిసార్లు నేనే కూర్చొని రాసుకొని టైప్ చేయించి పంపించామని చెబుతున్నాను. తగినంత సిబ్బంది లేకుండా కేవలం టేబుల్, కుర్చీలుంటే మనకు పని జరగదు. కాబట్టి వీలైనంత తొందరగా ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేస్తే బాగుంటుంది.

అంతేకాకుండా జిల్లాల ఏర్పాటులో కొన్ని చోట్ల కొన్ని పొరపాట్లు జరిగాయి. నా నియోజకవర్గంలోని గోపాల్‌పేట్ అనే మండలం పెద్ద మండలమని రెండు మండలాలుగా విభజించారు. ముందేమో ఏదుల గ్రామాన్ని మండల్ హెడ్‌క్వార్టర్ అన్నారు. వాస్తవంగా రేవల్లి కావాలి కానీ ఏదులను హెడ్‌క్వార్టర్ చేశారు. ఆ పొరపాటును గమనించి మరలా రేవల్లికి మార్చారు. కానీ మా గ్రామాన్ని మొదలు హెడ్‌క్వార్టర్‌గా ప్రకటించి తరువాత మా పక్క గ్రామానికి మారుస్తారా మేం ఆ మండలంలో ఉండం మమ్మల్ని తీసుకెళ్లి ఒరిజినల్ గోపాల్‌పేట్‌లో పెట్టాలంటే దానికి అమెండ్‌మెంట్ జీ.ఓ ఇచ్చారు. అది వాస్తవ విరుద్ధమని మనవి చేస్తున్నాను. ఎందుకంటే గైడ్‌లైన్స్ ప్రకారం proximity to Mandal Headquarters నియరెస్ట్‌గా ఉండాలి, దాని తరువాత కంటిగ్యూయిటీ ఉండాలనే రెండు ప్రధాన సూత్రాలను మనం పాటిస్తున్నాము. మండలంలో ఉండే ఏదుల గ్రామాన్ని గోపాల్‌పేటలో కలిపినందున నాలుగు గ్రామాలు దాటుకొని ఇంకొక మండలానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరు కిలోమీటర్ల దూరం ఉన్న రేవల్లిని వదిలేసి 17 కిలోమీటర్ల దూరంలో ఉండే గోపాల్‌పేటలో కలుపడం చాలా దారుణం. ఇలాంటి తప్పులు కొన్ని జరిగాయి. కాబట్టి వాటిని సరిచేసుకుంటే బాగుంటుదా విజ్ఞప్తిచేస్తున్నాను.

మనకు అతి ప్రధానమైన రంగం వ్యవసాయ రంగం కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వం కూడా డబుల్ డిజిట్ అభివృద్ధి మనకు రాబోతున్నదని, చెబుతున్నది. వ్యవసాయరంగంలో 4 శాతం అభివృద్ధి దాటితేనే డబుల్ డిజిట్ అభివృద్ధి వస్తుంది లేకపోతే రాదు. మనకు కరువు వచ్చినప్పుడల్లా వ్యవసాయం దెబ్బతిని సింగిల్ డిజిట్‌కి చేరుకున్నాము. కేంద్రప్రభుత్వం కూడా వ్యవసాయాభివృద్ధి 4.4 శాతం ఉండబోతున్నందున వాళ్లే భారతదేశంలో ఓవరాల్‌గా 7.1 శాతం అభివృద్ధని చెబుతున్నది. మన రాష్ట్రంలో ఏరియా తగ్గడంతోబాటు ప్రొడక్షన్ తగ్గుతున్నందున ఆత్మహత్యలు పెరుగుతుంటే ప్రభుత్వమేమో వ్యవసాయాభివృద్ధిని చాలా పెద్దఎత్తున ప్రొజెక్ట్ చేస్తున్నది. అది వాస్తవ ప్రొజెక్షన్ కాదు. ఓవరాల్‌గా 10 శాతంపైన అభివృద్ధి ఉంటుందని ఈ ప్రభుత్వం చెబుతున్నట్లుగా వ్యవసాయరంగంపైన కాన్‌సంట్రేషన్ చేస్తేనే ఉంటుంది తప్ప లేకపోతే ఉండదని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులందరికీ సవినయంగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):** - అధ్యక్షా, పద్దులపైన మాట్లాడటానికి అవకాశం కల్పించిన ఉపసభాపతి గారికి, వారి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, శాసనసభా వ్యవహారాల మంత్రి హరీశ్‌రావు గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇదే శాసనసభలో ఎన్నో అవమానాలకు లోనై ప్రతి బడ్జెట్ సందర్భంగా తెలంగాణ ప్రాంతంలోని ఏ శాఖకు సంబంధించి కూడా అతి తక్కువ బడ్జెట్‌ను కేటాయిస్తే మన తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నదని, ఆదాయ, వనరులు చూస్తే తెలంగాణ ప్రాంతం నుంచే ఎక్కువ ఉన్నప్పటికీ కేటాయింపులు మాత్రం మన ప్రాంతానికే తక్కువ కేటాయిస్తుంటే చాలా బాధపడిన సందర్భాలున్నాయి. ఎన్నో త్యాగాల ఫలితంగా రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత ప్రతి అంశంలో

ప్రతి అడుగులో అడుగు ముందుకేస్తూ గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రపురోగాభివృద్ధి మాత్రమే కాకుండా అమెరికాలో స్థిరపడిన వారు కూడా మన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి సంతోషిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉద్యమ సమయంలో చెప్పిన ప్రకారం రాష్ట్రం సాధించుకుంటేనే మనకు జరిగే అన్యాయాలు పోతాయని చెప్పి రాష్ట్రం ఏర్పడకముందే రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏ రకంగా ప్రణాళికలు చేసుకోవాలని అప్పుడు మాతో చర్చించిన సందర్భాన్ని మీద్వారా గుర్తుచేస్తున్నాను.

జిల్లాల విభజనకు సంబంధించి కూడా ఉద్యమ సమయంలోనే మన ముఖ్యమంత్రి గారు చెప్పిందేమిటంటే రాష్ట్రం ఏర్పడితే ప్రాజెక్టులు కట్టుకోవాలి, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలి, ఎడ్యుకేషన్‌ని అభివృద్ధి చేసుకోవాలి, రైతాంగాన్ని ఆదుకోవాలి, రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఏ విధంగా మేలు చేయాలనే ప్రణాళికలకు ఆనాడే రూపకల్పన చేశారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రిగారు తీసుకునే నిర్ణయాల వల్ల జరిగే అభివృద్ధిని చూస్తుంటే ఇది కలా నిజమా అనిపిస్తున్నది. ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రిగారు మాతో చర్చిస్తుంటే రాష్ట్రం ఎప్పుడు ఏర్పాటవుతుంది, కేంద్రం ఎప్పుడు స్పందించి రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తుందని మేం అనుకుని బాధపడిన సందర్భాన్ని గుర్తుచేస్తున్నాను.

1.00 మ. అలాంటి పట్టుదల, దీక్షతో తెలంగాణ రాష్ట్రం వస్తుందనే నమ్మకంతో ముందుకు నడిచి సాధించాము, ఈరోజు రాష్ట్రాన్ని ఇంత గొప్పగా అభివృద్ధి చేశారు. ఎన్ని అనుమానాలు ఎదురైనప్పటికీ భయపడకుండా, ప్రక్క రాష్ట్రం వాళ్లు మరియు ఇక్కడ ఉన్న వాళ్లు మనల్ని అన్ని రంగాల్లో అభాసు పాలు చేయడానికి, వెనక్కు వేయడానికి, అనేక విధాలుగా ఇబ్బందులపాలు చేస్తున్నప్పటికీ, ఆత్మ విశ్వాసంతో ముందుకు ప్రయాణిస్తున్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. ప్రక్క రాష్ట్రంలో అన్ని విషయాల్లో అన్ని పక్షాలు ఐక్యమయ్యి అభివృద్ధి దిశగ ముందుకు పోతున్నారు. మన రాష్ట్రంలో అన్ని పక్షాలు ఐక్యం కావాల్సిన అవసరం ఉన్నది. 60 సంవత్సరాలుగా దగా పడిన, వేలాది మంది ప్రాణాలు కోల్పోయి కొట్లాడి సాధించికున్న ఈ తెలంగాణలో ఒక ఉద్యమ నాయకుడిగా ముఖ్యమంత్రి గారు ముందుకు పోతుంటే వారిని ఎంకరేజ్ చేయడంతోబాటుగా, అభివృద్ధి విషయంలో అందరం కలిసికట్టుగా ముందుకు పోవాల్సిన అవసరం ఉన్నదని తెలియజేస్తున్నాను.

గతంలో హైదరాబాద్‌లోనూ మరియు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో శాంతిభద్రతలు సక్రమంగా ఉండేవి కావు. ఏదైన భూమిని కొనుగోలు చేసి రెండు, మూడు సంవత్సరాలు మనం దానిని పర్యవేక్షించనట్లైతే, ఆ భూములు కబ్జాలయ్యేవి. చెరువులు, నాలాలు కబ్జాలయ్యేవి. 2300 కుంటల మరియు చెరువులకు గాను ప్రస్తుతం 167 ఉన్నాయి. కబ్జాలు మరియు బెదిరింపులు చేసే వాళ్లు. హైదరాబాద్ నగరంలో సినిమా షూటింగ్ జరుపుకుంటామంటే బాంబులు వేసి బెదిరించే వాళ్లు. అమాయకులు ప్రాణాలు కోల్పోయేవారు. సాయింత్రం సమయంలో పిల్లలను తీసుకొని పార్కులకు వెళ్లినా కూర్చొనే పరిస్థితి ఉండేది కాదు. తీవ్రవాదులు, భూకబ్జాదారులు, ఫ్యాక్షనిస్టులు, ముఠాదారులు ఇలా పలు కారణాల వల్ల సామాన్య ప్రజలకు రక్షణ ఉండేది కాదు. ఏదైన సంఘటన కానీ, దొంగతనం జరిగితే పోలీసులు పట్టుకోవడానికి వెళ్దామనుకుంటే, డొక్కు జీపులు ఉండేవి, వాటిలో డీజిల్ కూడా ఉండేది కాదు.

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఈ రాష్ట్రం బాగుపడాలంటే శాంతిభద్రతలు సరిగా ఉండాలని, హోం శాఖను పటిష్టం చేయాలని, గత 60 సంవత్సరాలుగా కొనివ్వలేని కొత్త వాహనాలను వెను వెంటనే వారందరికి కొనివ్వడం జరిగింది. అదే విధంగా సాగు నీరు మరియు త్రాగునీరు అనేక రకాల అంశాలపై దృష్టిసారించారు. ముఖ్యంగా ప్రజలకు మరియు మహిళలకు భరోసా ఇవ్వాలని, పోలీసు శాఖకు కొత్త వాహనాలను కొనిచ్చిన సమయంలో పోలీసులు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తారని అనేక మంది విమర్శించడం జరిగింది. కానీ, ఈరోజు హైదరాబాద్‌లో శాంతి భద్రతలు గొప్పగా ఉన్నాయి. గతంలో ఎవ్వరైన కేసుల విషయమై పోలీసు స్టేషన్‌కు వెళ్తే స్టేషనరికీ, వాహనాలకు కావాల్సిన పెట్రోల్‌ను వెళ్లిన వారి నుంచే తెప్పించేవారు. కానీ, ఈ రోజు అలాంటి పరిస్థితులు ఉండ కూడదని ప్రతి పోలీసు స్టేషనుకు దాదాపుగా నెలకు 50,000 చొప్పున నిర్వహణ ఖర్చులను చెల్లించి పోలీసుల్లో బాధ్యతను పెంచారు. ఎవరైన స్టేషనులో కంప్లైంట్ చేసినట్లైతే సమస్యను రిజిష్టర్ చేసుకొని వెంటనే తగు చర్యలు తీసుకొని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని చెప్పడం జరిగింది. గతంలో హైదరాబాదులో అనేక మంది పేకాట ఆడి డబ్బులు కోల్పోయి బిల్డింగ్‌పై నుంచి దూకి చనిపోయిన సందర్భాలు అనేకం. గతంలో ఎక్కడ చూసినా క్లబ్బులు, అరాచకాలు, ఎక్కడ చూసిన కబ్జాలు, దాదాగిరి చేసేవారు. ఈ రోజు రాష్ట్రంలో అలాంటి పరిస్థితి కనుబడటం లేదు.

గతంలో మా భర్తలు వారాల నుంచి ఇంటికి రాకుండా క్లబ్బుల్లో గడుపుతున్నారని గతంలో అనేక మంది మహిళలు కంప్లైంట్ చేసినా పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ, ఈ రోజు కేవలం ఇద్దరు మహిళలు నేరుగా ముఖ్యమంత్రిగారికి ఫోను చేసి అయ్యా, మా భర్తలు క్లబ్బులోనుంచి ఇంటికి రావట్లేరని, బాధపడుతున్నామని

చెప్పగా మానవీయ కోణంతో ఆలోచించి వెంటనే పోలీసు శాఖ ద్వారా క్లబ్బులన్నింటిని మూసి వేసి మహిళలకు మేలు చేశారు. హోం శాఖలో అనేక మార్పులు తీసుకురావడం జరిగింది. గత ప్రభుత్వంలోనూ మహిళల రక్షణ విషయంలో కొన్ని చర్యలు తీసుకున్నప్పటికీ అనుకున్న విధంగా చేయలేకపోయారు. కానీ, ఈ రోజు మహిళల కోసం ప్రత్యేకంగా షీ టీములను ఏర్పాటు చేసి మహిళలకు మేలైన రక్షణ కల్పిస్తున్నాము. ఈ తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరూ మాకు స్వాతంత్ర్యం, స్వేచ్ఛ వచ్చాయని, మాకు అన్యాయం జరిగితే కచ్చితంగా ప్రభుత్వంలో ఉన్న అధికారులు సహకారం అందిస్తారనే నమ్మకంతో ఉన్నారు.

కోట్లాది రూపాయలతో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఒక చిన్నారిని కొందరు కిడ్నాప్ చేసిన విషయంలో పోలీసు శాఖ వారు సెర్చ్ చేయగా ఒకే సంఘటన దాదాపు 13 ప్రదేశాల్లోని సిసి టివిలో ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారనే అంశాలన్ని రికార్డు అయ్యాయి. ఒక సిసికెమెరా వంద మంది పోలీసులకు సమానం. అధునాతన పరికరాలను ఉపయోగించి ఏదైనా జరిగితే దోషులను ప్రభుత్వం కచ్చితంగా పట్టుకుంటుందనే నమ్మకం వారిలో కలిగించడం జరిగింది. గతంలో ధనవంతులు మాత్రమే సిసికెమెరాలను పెట్టుకునేవారు. కానీ, ప్రస్తుతం సామాన్య ప్రజలు నివసించే కాలనీల కూడళ్ల దగ్గర కూడా ఈ సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ప్రజల్లో ఆత్మ విశ్వాసం పెంచడం జరిగింది.

పోలీసు శాఖలో అధికారులకు సరైన ప్రమోషన్స్ ఉండేవి కావు. 20 సంవత్సరాలు సేవలందించిన సిఐలకు డిఎస్పీలుగా, ఎస్ఐలకు సీఐలు ప్రమోషన్స్ ఇచ్చారు. కొన్ని కారణాల వల్ల వారిని వెనక్కు పంపించినప్పటికీ వారికై సూపర్ న్యూమరరీపోస్టులను క్రియేట్ చేసి వాళ్లలోన ఆత్మవిశ్వాసం నింపారు. పోలీసు కానిస్టేబుల్ రిక్రూట్మెంట్కి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. పోలీసుల స్థాయిని పెంచెందుకు చొరవ చూపిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మరొక కీలక అంశం ఏమనగా అత్యంత కీలక వ్యక్తుల ఇండ్లల్లో హోమ్ గార్డులు పని చేసేవారు. గత 60 నుంచి 70 సంవత్సరాలుగా వీరు వెట్టి చాకిరి చేస్తున్నారు. చాలా సందర్భాల్లో పోలీసు స్టేషన్లల్లో అటెండర్లు ఉండరు, పోలీసు స్టేషన్ క్లీనింగు మొదలైన ఇతర పనులు వీరే చేసే వాళ్లు. ఉన్నత చదువులు చదివిన యువకులు జీవనోపాధి లేక మరియు వ్యవసాయం దెబ్బతిని కుటుంబాన్ని పోషించడానికి ఏదో ఒక పని చేయాలని హోమ్గార్డులుగా పనిచేస్తూ, పై అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడితే ఉద్యోగం పోతుందని, వాళ్లు చెప్పిన విధంగా గేదెలకు గడ్డి వేయడం, పాలు పితకడం మరియు అనేక రకాల పనులు చేయడాన్ని మనం చూశాము. అదే విధంగా ట్రాఫిక్ కానిస్టేబుళ్లుగా పనిచేసే ఎంతో మంది హోమ్గార్డులు ఊపిరితిత్తులు చెడిపోయి చనిపోయిన సందర్భాలు అనేకంగా చూడటం జరిగింది.

1.10 మ. యాక్సిడెంట్లు జరిగి చనిపోయిన పరిస్థితులు చూశాము. మహిళా హోంగార్డులది మరీ దీనమైన పరిస్థితి. డెలివరీ అయిన వారం రోజులకే ఉద్యోగంలో చేరాలి. వారికి ప్రసూతి సెలవులు లేవు. ఏ రకంగానైనా పని చేసుకోవాలని వారం రోజుల్లో ఉద్యోగాల్లో చేరే పరిస్థితి ఉండేది. ఎవరైనా నెల రోజులు ఉద్యోగానికి రాకపోతే ఉద్యోగం నుండి తొలగించే పరిస్థితి ఉండేది. అలాంటి వెట్టి చాకిరి వ్యవస్థ ముఖ్యమంత్రి గారి దృష్టికి పోగానే మానవీయ కోణంతో ఆలోచించి వీళ్లు కూడా మనుషులే కదా అని, దాదాపు 24వేల మంది హోంగార్డులు రాష్ట్రంలో పని చేస్తున్నారు, ఇన్ని సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేస్తున్నారు, దేశంలోనే అగ్రగామిగా ఉండేట్లు చేయాలని, హోంగార్డ్ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా ఉండేటు చేయాలని దాదాపు ఐదు లక్షల మంది హోంగార్డులకు మార్గం చూపించే విధంగా ఒక వైపు వేతనం పెంచడం జరిగింది. వేతనాలు పెంచినప్పటికీ వారికి ఈ జీతాలు సరిపోవని బాంబ్ స్క్వాడ్, ట్రాఫిక్ కానిస్టేబుళ్లుగా పని చేస్తూ చనిపోయిన వారికి వారసత్వపు ఉద్యోగాలు లేవని అన్నప్పుడు చాలా మంది అధికారులు వీళ్లను పర్మినెంట్ చేయడానికి వీలు లేదని అన్నప్పుడు, మనం ఆదుకోకపోతే ఎవరు ఆదుకుంటారని ముఖ్యమంత్రి గారే స్వయంగా వారికి భద్రత కల్పించి, వారికి ఉద్యోగ భిక్ష పెట్టాలని అధికారులను ఒప్పించి మొన్నటికి మొన్న ఇదే అసంబ్లీలో వారం పది రోజుల్లోనే హోంగార్డులను పర్మినెంట్ చెప్పిన అంశాన్ని గుర్తు చేస్తున్నాను.

శాంతిభద్రతల విషయంలో ఎన్నో రకాల సంస్కరణలను ముందుకు తీసుకు వచ్చారు. రాష్ట్రంలో ఏ సంస్థలు వచ్చి పెట్టుబడులు పెట్టాలన్నా అక్కడ ఏమైనా గొడవలు ఉన్నాయా, దౌర్జన్యాలు జరుగుతాయా అని ఆలోచిస్తారు. లేదు ఇక్కడ పూర్తి రక్షణ ఉంది, అన్ని రకాలుగా చట్టం అందరినీ ఒకేలాగా పరిగణిస్తుంది, దౌర్జన్యాలు ఉండవు, దాదాగిరి ఉండదు అన్నప్పుడు మాత్రమే ఎవరైనా వచ్చి పెట్టుబడులు పెడతారు. హైదరాబాదుకు ఇన్ని పెట్టుబడులు వస్తున్నాయంటే పోలీసు డిపార్ట్మెంట్ వాళ్లు, ఐ.జి. ఆఫీసు వాళ్లు, ఇంకా మిగతా డిపార్ట్మెంట్ వాళ్లు అందరూ సమర్థవంతంగా పని చేస్తేనే ముందుకు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో రెండు కమీషనరేట్లు ఉండేవి. వాటిని ప్రస్తుతం ఐదు కమీషనరేట్లుగా ఏర్పాటు చేసి వారికి స్వయం ప్రతిపత్తిని కల్పించారు. కొన్ని అంశాల్లో కలెక్టర్ల ప్రమేయం లేకుండా కమీషనర్లకే పూర్తి బాధ్యత ఉంటుంది.

హైదరాబాదు, సైబరాబాదులో ఏ రకంగా ఉందో అదే విధంగా తెలంగాణ రాష్ట్రం మొత్తం 40 నుండి 50 శాతం ప్రాంతాల్లో అదే రకంగా ఉండాలని ఆలోచించారు.

హైదరాబాదులో ఉన్నన్ని వనరులు దేశం మొత్తం మీద ఎక్కడా లేవు కనుక ఈ ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకోవాలని కమీషనరేట్లను ఏర్పాటు చేసి, 31 జిల్లాలకు ఎస్.పి.లను ఏర్పాటు చేశారు. గతంలో ఎస్.ఐ.లను కూడా కలవలేని పరిస్థితి ఉండేది. ఈరోజు నేరుగా ఎస్.పి.ల వద్దకు పోయి ఫిర్యాదు చేస్తున్నారు. ఎక్కడైనా గొడవ జరిగినా, ఎవరైనా ఇబ్బంది పెట్టినా పోలీసు డిపార్ట్‌మెంట్ ఉందని స్వయంగా వెళ్లి ఎస్.పి.లకు ఫిర్యాదును ఇస్తున్నారు. పోలీసు డిపార్ట్‌మెంట్‌వాళ్లు వెంటనే చర్యలు చేపడతారనే భయాందోళనలతో అరాచకాలు చేసే వారు ఉన్నారు. ఎక్కడ అన్యాయం జరిగినా హోంమంత్రి గారు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్న విషయం మనం గమనిస్తున్నాము. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజానీకం తమ జీవనాన్ని కొనసాగిస్తున్న విషయం మనం చూస్తున్నాము.

గతంలో ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా వ్యక్తులను చూసి కేసులు బుక్ అయ్యేవి కావు. ఆత్మహత్యల విషయంలో కూడా కేసులు ఉండేవి కావు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది చనిపోతూ ఎన్నో సూసైడ్ నోట్లు వ్రాసారు. కాని ఎవరూ పట్టించుకోలేదు. అప్పుడు తెలంగాణ ప్రజలు ఎవరైనా కొట్లాటలు చేసినా, ఏదైనా మాట్లాడినా ఆ వ్యక్తులను టార్గెట్ చేసి తెలంగాణ ప్రజలను అణచివేయడానికి మాత్రమే పోలీసు డిపార్ట్‌మెంట్ ఉపయోగపడింది. 10 జిల్లాల్లో ఉన్నటువంటి తెలంగాణ ప్రజల పైన కేసులు పెట్టాలి, గట్టిగా మాట్లాడిన వాళ్లను అణచి వేయాలి, ఎవరైనా ప్రశ్నిస్తే వారికి నక్సలైట్ అని, ద్రోహి అని ముద్రవేయాలన్నట్టు అప్పటి డిపార్ట్‌మెంట్ ఉండేది.

ఆరోజు ఉన్నటువంటి అవినీతి నిరోధక శాఖ వేదికను కూడా ఇలాంటి వాటికే ఉపయోగించారు. అవినీతిని అరికట్టడానికి ఉపయోగించలేదు. ఆ విధంగా ఉపయోగించి ఉండి ఉంటే కొన్ని వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగేవి కాదు. పోలీసు డిపార్ట్‌మెంట్‌ను వాళ్లకు షల్టర్‌గా చేసుకుని, తెలంగాణ వాదులను అణచి వేయడానికే ఉపయోగించుకుని వీళ్ల మీద ఏ విధంగా లాఠీ చార్జ్ చేయాలి, ఉస్మానియా యూనివర్సిటీ దగ్గర టెంట్లను ఏ విధంగా పీకేయాలి, వీరిని ఏ విధంగా అరెస్ట్ చేసి ఏ జైల్‌లో పెట్టాలని ఆయా డిపార్ట్‌మెంట్లను ఉపయోగించారు.

కేసీఆర్ గారు సిద్ధిపేటలో నిరాహార దీక్షచేయడానికి వెళ్లినప్పుడు ఆయనను హైదరాబాదులోనే అరెస్ట్ చేసి జైల్‌లో పెట్టాలని ఆలోచించారు. ఆ రోజు విద్యార్థుల మీద లాఠీ చార్జ్ చేయడం తెలంగాణ గురించి కొట్లాడుతున్న కార్యకర్తల మీద దాడి చేయడం, చూసి భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది కాని ఎక్కడా నిష్పక్షపాతంగా వ్యవహరించలేదు. ఎన్నో కష్టాలు పడ్డ తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రతిపక్ష నాయకులు ఎవరైనా, ఏ విషయం చెప్పినా అమలు చేయడానికి కూడా ముఖ్యమంత్రి గారు సిద్ధంగా ఉన్నారు. పూర్తి స్వేచ్ఛ పోలీసు డిపార్ట్‌మెంట్ వారికి ఇచ్చినందున అన్ని వర్గాల వారు ప్రశాంతంగా ఉన్నారని తెలియజేస్తున్నాను.

దాదాపు 52శాతం ఉన్న వృత్తి కులాలకు సంబంధించి వాళ్లు ఏమి చేస్తున్నారు, ఎలా బ్రతుకుతున్నారు, వాళ్లకు ఏదైనా చేయాలని, గొర్రెలు కాసే వాళ్లకు గొర్రెలు ఉన్నాయా లేదా, చేపలు పట్టే వాళ్లకు చెరువులు ఉన్నాయా లేదా, చెరువులు ఉంటే చెరువుల్లో నీళ్లు ఉన్నాయా లేదా, చేప పిల్లలు ఉన్నాయా లేదా, వాళ్లు ఏ విధంగా వ్యాపారం చేసుకోవాలని, ఏ విధంగా అభివృద్ధి సాధ్యమని ఏ రోజైనా ఆలోచించారా? ఎలక్షన్ల సమయంలో మాత్రం ఆలోచించారు. ఎలక్షన్ల సమయంలో ఇది చేస్తాము, అది చేస్తామని చెప్పి తరువాత కనుమరుగైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రతి గ్రామంలో 99శాతం ప్రజలు వృత్తులు చేసుకుని బ్రతుకుతున్నారు. వ్యవసాయం కూడా ఒక వృత్తే. రైతు వ్యవసాయం చేస్తే మిగిలిన అన్ని కులాలు బ్రతికేవి.

1.20 మ.

గతంలో గొర్రెల్ని మేపేవారు, గొర్రెలను పెంచుకుని బ్రతికేవారు. చేపలుపట్టేవారు, చేపల్ని పట్టుకుని బ్రతికేవారు. ఎవరి వృత్తుల వారైనా, వారి వృత్తులను చేసుకుని బ్రతికేవారు. ఇన్ని వృత్తుల్ని బాగు చేయాలని, ప్రతిపక్షాలు ఏనాడైనా ఆలోచించారా అని అడుగుతున్నాను. సమాజంలో 52శాతం వరకు ఉన్న ఈ వృత్తులు బాగుపడాలంటే, బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించి వీరిని బాగుచేయాలనుకుంటుంటే, ప్రతిపక్షాలు మాత్రం సన్నబియ్యం, చేప పిల్లలు, గొర్రెపిల్లలు, ఎర్రజొన్నలు అని వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. ఇది ఏమైనా న్యాయమా అని అడుగుతున్నాను. వారు చేయలేని పనులను మా ప్రభుత్వం చేస్తున్నప్పుడు, ఇంకా ఏ విధంగా పనులను చేయాలో చెబితే బాగుంటుందా, లేక కార్యక్రమాలు అవుతాయా, కావా అన్నట్టు మాట్లాడ్డం ఏమిటి అధ్యక్షా. ఒక పెద్దాయన ఈ లాబిలో మాట్లాడుతాడు. గొర్రెలు వచ్చేలోపు, మాంసం కిలో రూ.200 తగ్గిపోతుందని, చేపలు వచ్చిన తరువాత రూ.10 కిలో అవుతాయేమోనని మరొకాయన అంటాడు. గొర్రెల్ని

ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకుని ఇక్కడ అమ్ముతున్నప్పుడు, అదే ధరకే అమ్ముతావా, చేపల్ని ఇతర రాష్ట్రాల నుంచి మనం తెచ్చుకుంటున్నామని, వారు మనకు రూ.10కే ఇస్తున్నారా అని అడుగుతున్నాను. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో, మార్కెట్ చేయడానికి అవకాశం ఉంది కదా, ఎందుకు వారికి అంత కుళ్లు, అక్కసు అని అడుగుతున్నాను. ఈ వర్గాల వారు మంచిగా బ్రతకవద్దా, ఈ వర్గాల వారు మంచిగా బట్టలు వేసుకోవద్దా, ఈ వర్గాలవారు ఆర్థికంగా మంచిగా ఉండద్దా అని అడుగుతున్నాను.

లక్షలమంది ముదిరాజులు, గంగపుత్రులు, బెస్తవాళ్లు అందరం చిన్నప్పుడు ఎండకాలంలో చేపల్ని పట్టేటప్పుడు వంతుల వారిగా చేపల్ని పట్టేవాళ్లము. ఈ వృత్తి వారికి ఇన్ని చేప కుప్పలని, వ్యవసాయం చేసే రైతుకి ఈ కుప్ప అని చేపల కుప్పలు, విడదీసుకుని మిగిలిన వాటిని ఇంటికి పంపేవాళ్లము. తరువాత మిగిలిన వాటిని అమ్ముకునేవాళ్లము. ఆ విషయాలను ముఖ్యమంత్రి గారు గమనించారు. ముఖ్యమంత్రి గారి తండ్రి గారైన రామారావు గారు చెరువులో చేపలు పట్టేటప్పుడు, ఆ ఊరిలో నివసిస్తున్న ఒక మహిళ “ఓ సారు, నా చేపల కుప్ప ఎవరో ఎత్తుకెళ్లారని గొడవ చేసిందట, అంటే, ఈ విధంగా ఎంతో హక్కుగా భావించి ప్రేమతో పిలుచుకుని, చేపలు తీసుకుని అమ్ముకుని వండుకుని తినే పరిస్థితులు ఉండేవి. ఈ విషయాలను గమనించిన ముఖ్యమంత్రి గారు ఈ విధంగా చెరువులకి పూర్వవైభవం రావాలని, చేపలు పట్టుకునే వారికి లాభాలు రావాలని, లక్షల కోట్ల రూపాయల పంట ఇది అని భావించి, చిన్న కులాల్ని దృష్టిలో పెట్టుకుని ఈ రోజు వెయ్యి కోట్ల బడ్జెట్‌ను పెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 23జిల్లాలకు రూ.2కోట్లు కేటాయించారు. ఉన్న చెరువుల్లో చేపల్ని వదిలితే, వాటిని కూడా చేపలు చిన్నగా ఉన్నాయని ఒకాయన అంటే, మరొకాయన మరో రకంగా మాట్లాడుతారు. ఇది ఎంత వరకు న్యాయమని అడుగుతున్నాను. ఈ విషయాలపై కూడా రాజకీయాలు చేస్తున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి పరిస్థితులను కొన్ని వృత్తి కులాలకు వస్తున్నది. అదే విధంగా అన్ని వృత్తులకు న్యాయం జరుగుతుంది. దాదాపు 20 నుంచి 30 లక్షల మంది ముదిరాజులు, చేపలు పట్టేవారు, బెస్తవాళ్లు అందరూ రిజర్వాయర్లు వస్తున్నాయి. శ్రీశైలం మల్లన్న నీరు, కొత్త రిజర్వాయర్లలో చేపలు వదిలి 365 రోజులు కోటి రూపాయల సంపాదన సంపాదించుకోవచ్చని ఈ రోజు సంతోషపడుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో క్రిష్ణానది వద్దకు ఆంధ్ర ప్రాంతం నుండి పెద్దవాళ్లు బోట్లు వేసుకుని వచ్చి మా వాళ్లు చేపలు పడితే వాళ్లు తీసుకువెళ్లేవారు. రోజుకి వంద నుండి రెండువందల రూపాయల కూలి ఇచ్చేవారు. ఎవరైనా పొరపాటున బోటు తీసుకుని కొల్లాపూర్ ప్రాంతం వద్దకు వెళితే, ఈ నదిపై మాకు హక్కులు ఉన్నాయని, ఈ నదిని మేము తీసుకున్నామని, బయపెట్టి, కొట్టిన పరిస్థితులు ఇప్పటికీ గుర్తున్నాయి. ఈ రోజు వందల టి.ఎమ్.సిల రిజర్వాయర్లలో 365 రోజులు సీడ్ వదిలి చేపల్ని ఉత్పత్తి చేసుకోవచ్చని, చేపల్ని పెంచే దానిని ఒక పరిశ్రమలా మార్చాలని, తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలను చేపలను ఎగుమతి చేసుకోవచ్చనే పరిస్థితులు ఉన్నాయి. తెలంగాణలోని ఈ వృత్తిదారులు చాలా సంతోషంగా ఉన్నారు. దీనిని ఇంకా విస్తృత పరచవలసిన అవసరం ఉంది. దానికి అనుగుణంగా ఎగుమతి చేయడం, కొత్త మార్కెట్లను ఏర్పాటు చేసుకోవడం, ప్రత్యేక మార్కెటింగ్ శాఖను ఏర్పాటు చేసి, చేపలు పెద్దగా అయిన తరువాత ఆన్‌లైన్ విధానం ద్వారా ఏ ప్రాంతంలో ఏ ధర ఉందనే విషయాలను తెలుసుకునేందుకు ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. అగ్రికల్చర్ మార్కెట్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ విధానం ద్వారా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఏ రకమైన పద్ధతి అవలంబిస్తున్నారో, రానున్న రోజుల్లో చేపలను కొనడానికి, అమ్మడానికి మరియు ఏ రకమైన చేపలు ఉన్నాయో, ఆన్‌లైన్ విధానం ద్వారా తెలియజేసినట్లైతే ఇంటర్నేషనల్ మార్కెట్‌లో అందరూ పాల్గొని అత్యధిక లాభాలు రావడానికి అవకాశం ఉంటుంది, కనుక ఈ విషయంపై మంత్రి గారు దృష్టి పెట్టవలసిందిగా మీ ద్వారా తెలియజేస్తున్నాను.

గతంలో వందల కిలోమీటర్లు పయనించి గొర్రెలను మేపేవారు. గతంలో మా యాదవ సోదరుడు ఒకాయన నెలల తరబడి గొర్రెలను మేపేందుకు తీసుకువెళ్లి, నెల తరువాత వచ్చేవాడు. మహబూబ్ నగర్ నుంచి ఆదిలాబాద్ దగ్గర అడవిలో ఒకసారి ఆయన కనిపించినప్పుడు అడవిలో నన్ను గుర్తుపట్టి పలకరించాడు. అన్నారం పక్కన కంకెర గ్రామమని గుర్తు పట్టి పలకరించాడు. అంటే, అంత దూర ప్రాంతానికి వెళ్లి గొర్రెలను మేపేవాడు. కాని ఈ రోజు ఇక్కడే వనరులు ఉన్నాయి. చెరువులు, చెరువుల్లో శిఖం భూములు ఉన్నాయి. అడవుల్లో మేపుకోడానికి అనువైన పరిస్థితులు కల్పిస్తానని దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలతో గొర్రెల్ని కొనుగోలు చేస్తున్నారు. గతంలో మహబూబ్‌నగర్‌లో లోన్ ఇస్తే పెద్ద సంతకు వెళ్లి కొనుగోలు చేసేవారు. వరంగల్‌లో వీటికి లోన్ ఇస్తే పక్క సంతలో వెళ్లి కొనుగోలు చేసేవారు. అంటే ఇక్కడ గొర్రెలు ఈ ప్రాంతంలోనే రొటేషన్ అవుతూ ఉండేవి. కాని ఇక్కడ కొనుగోలు చేయవద్దు, ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయమని, ఇక్కడ ఉన్న 80 లక్షల గొర్రెలకు అదనంగా, కోటికి పైగా గొర్రెలు కొనుగోలు చేయడానికి, మంత్రి గారి ఆదేశాల మేరకు జిల్లాల కలెక్టర్లు, కొంతమంది అధికారులు ఇతర

రాష్ట్రాల్లో గొర్రెలు ఎక్కడా ఎలా ఉన్నాయన్న విషయాలపై అధ్యయనం చేసుకుని రావడం జరిగింది. కాని ఆ విషయాలను తెలుసుకోకుండా, ఎన్నికల గురించి బడ్జెట్‌లో పెట్టారని అంటున్నారు. ఓట్ల కోసం చేసిన కార్యక్రమం కాదిది అధ్యక్షా. కుల వృత్తులను కాపాడుకోవడానికి వీటన్నిటినీ చేయడం జరుగుతోంది. గతంలో గొర్రెలకు, బర్రెలకు ఏమైనా రోగం వస్తే వెటర్నరీ ఆసుపత్రికి పశువుల్ని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించాలి. కానీ ఆసుపత్రుల్లో డాక్టర్లు ఉండేవారు కాదు, చిన్న కాంపౌండర్ ఉండేవారు. డాక్టరు ఎక్కడికి వెళ్లాడని అడిగితే, రిటైర్ అయ్యారు, కానీ ఎవరూ నియమించబడలేదని చెప్పేవారు. కానీ ఈరోజు వెటర్నరీ డాక్టర్లు వృత్తి చేస్తున్నవారు, ఎవరు కూడా నిరుద్యోగులు లేరు. మొత్తం అందరు డాక్టర్లని నియమించడం జరిగింది. కొంతమంది ఇంకా మిగిలి ఉంటే, వారిని కూడా ఉద్యోగాల్లో నియమించమని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ చేసిన ఏ వ్యక్తి కూడా నిరుద్యోగిగా ఉండకుండా అందరినీ నియమించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. మనుషులకి ఏదైనా అనారోగ్యం వచ్చినప్పుడు ఏ విధంగా 104,108 ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకువెళుతున్నామో, అదే విధంగా గొర్రెలు, బర్రెల మందలు ఉన్న వద్ద ఈ మొబైల్ వాహనాలు వెళ్లి చికిత్స చేయాలని, అదే విధంగా ఖరీదైన మందుల్ని అందచేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. కనుక మూగ జీవాలను కాపాడుకునేందుకు మొబైల్ వ్యాన్‌లను ప్రారంభించుకోబోతున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. డాక్టర్లతోపాటు, పారామెడికల్ సిబ్బందిని నియమించాలని, బాధ్యతాయుతంగా పని చేసే అధికారులకు వాహనాలను ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా కొంతమంది అధికారులకు వాహనాలు ఉన్నందున వారు ఈ విషయాలను పర్యవేక్షించాలంటే కష్టమౌతుందని, జాయింట్ డైరెక్టర్‌కి మాత్రమే వాహనాలు ఉన్నందున, మిగిలిన డాక్టర్లకు వాహనాలను ప్రొవైడ్ చేసినట్లైతే నిరంతరంగా వీటిపై దృష్టి పెట్టగలరని తెలియజేస్తున్నాను. గొర్రెలకు, మేకలకు, చేపలకు, రొయ్యలకు, కొత్త రోగాలు వస్తున్నందున వీటికి అధునాతనమైన, నాణ్యాత గల మందులను సరఫరా చేయాలని కోరుతున్నాను.

1.30 మ. గతంలో మందులు వేసినా జబ్బులు వచ్చేవి. మళ్లీ ప్రైవేటుగా మందులు కొనుక్కునే వారు. మందులను కొనుగోలు చేసినప్పుడు స్టాండర్డ్ కంపెనీ మందులను మాత్రమే సరఫరా చేయాలి. సరఫరా చేసిన తర్వాత ఆ మందులు సక్రమమైనవా లేవా అని పరిశీలించాలి. రాష్ట్ర విభజన తర్వాత ఇతర ప్రాంతాల అధికారులు ఈ డిపార్ట్‌మెంట్‌కి రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి తెలంగాణ రాష్ట్ర అధికారులను నియమించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

గతంలో ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కేవలం ఆదాయం సమకూర్చుకోవడానికే ఉపయోగపడేది. ఎక్కడ చూసినా, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన మందు, చీప్ లిక్కర్ వంటివి ఉండేవి. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అంటే లిక్కర్ మాత్రమే కాకుండా ట్యాడీ, అరెక్, వైన్, బార్ అండ్ రెస్టారెంట్ల షాపులు. ఈ మూడు విభాగాలకు న్యాయం చేయాలంటే వాళ్లకు స్వంత భవనాలు, స్వంత వాహనాలు ఉండాలి. ఈ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్ నుంచి ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిప్యూటి కమీషనర్ వరకు శాంక్షన్డ్ పోస్టులు ఉండాలి. ఈ డిపార్ట్‌మెంట్‌కు 5 మాత్రమే స్వంత భవనాలు ఉన్నాయి. సుమారు 130 భవనాలు ప్రైవేటుగా ఉన్నాయి. ఈ డిపార్ట్‌మెంట్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించినప్పటికీ, అవి సరిపోవు. ఇంకా కొంత పెంచాల్సిన అవసరం ఉన్నది. 130 ప్రైవేటు బిల్డింగులు ఉన్నాయి కనుక, పోలీస్ స్టేషన్‌కు శాంతి భద్రతలు ఎంత ముఖ్యమో, ఎక్సైజ్ ద్వారా ప్రజల ఆరోగ్యం అంతే ముఖ్యం. పోలీస్ స్టేషన్లు ఎన్ని ఉన్నాయో, ఎక్సైజ్ స్టేషన్లు అన్ని ఉండాలి. గత 60 సంవత్సరాలకు, సమానంగా ఈ రెండు సంవత్సరాల్లో ఎక్కువ బడ్జెట్ పెట్టి చాలా సంస్కరణలు తీసుకురావడం జరిగింది. అయినా, ఇంకా ఎక్కువ సంస్కరణలు తీసుకురావల్సి ఉన్నది.

ఈ ప్రభుత్వం గుడుంబాను పూర్తి స్థాయిలో అరికట్టడం జరిగింది. గతంలో గుడుంబా వల్ల వేల మంది ప్రాణాలు పోవడం జరిగింది. గత ప్రభుత్వాలు హైదరాబాద్ నడిబొడ్డు ప్రాంతమైన ధూల్ పేట ప్రాంతంలో గుడుంబాను అరికట్టలేకపోయారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా అధికారులు సమర్థవంతంగా వ్యవహరించి గుడుంబా అమ్మే వాళ్లలో మార్పు తెచ్చారు. మనం సమాజంలో మంచిగా బ్రతకాలంటే ప్రాణాలు పోయే గుడుంబాను వాడవద్దని వాళ్లకు అవగాహన కలిగించారు. ప్రభుత్వం తీసుకున్న సంస్కరణల్లో ఇది గొప్ప అంశం. వాళ్లకు రీహ్యాబిలిటేషన్ ఇవ్వడం కూడా ముఖ్యం. దూల్‌పేటలో ఇచ్చారని ఇటీవల పేపర్లలో చూశాను.

కల్లు తీసే సమయంలో చెట్టుపై నుంచి పడి చాలా మంది మరణిస్తుంటారు. నల్గొండ జిల్లాలో ఎక్కువ మంది చనిపోతున్నారు. చనిపోయిన వారికి ముఖ్యమంత్రి గారు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. గత ప్రభుత్వాలు కల్లు,గీత కార్మికులను పట్టించుకోలేదు. గత సంవత్సరం మంత్రిగారు, మేమందరం కలిసి దాదాపు పది కోట్లు రూపాయలు చనిపోయినటువంటి కల్లుగీత కార్మికులకు ఇవ్వడం జరిగింది. కల్లు, గీత కార్మికులు వందల

సంవత్సరాల నుంచి చెట్లు ఎక్కి కల్లు తీస్తున్నారు. సమాజంలో అన్ని విషయాలల్లో మార్పు వచ్చింది. ఈ యొక్క విషయంలో ఎందుకు మార్పు రాలేదు. ఎందుకు ఆలోచన చేయలేదో నాకు అర్థం కావడం లేదు. చిన్న చెట్లకు పండ్లు కాస్తున్నాయి. ఈ విషయంలో కూడా హైబ్రీడ్ విత్తనాలను కొనుక్కొని చిన్న చెట్లకు కల్లు తీసే ప్రక్రియ కనుక్కోవచ్చు, లేదంటే ఎక్విప్‌మెంట్స్ కనుక్కోవచ్చు. దీని మీద ఎందుకు దృష్టి పెట్టలేదు. గీత కార్పొరేషన్‌కు ఈ బడ్జెట్‌లో అనుకున్నంతగా నిధులు రాలేదు. ముఖ్యమంత్రిగారి దగ్గర కొన్ని నిధులు ఉన్నాయి. దయచేసి వారి బడ్జెట్ నుంచి ఈ డిపార్ట్‌మెంట్‌కు మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాను.

ఒకప్పుడు గౌడ కులస్తులు మాత్రమే కల్లు, సారాయి తీసి అమ్మేవారు. బార్ అండ్ రెస్టారెంట్ షాపులు కూడా గౌడ కులస్తులే నడిపేవారు. ఇప్పుడు వేరే వాళ్లు కూడా వచ్చి ఈ వృత్తిలో చేరారు. దయచేసి వచ్చే సంవత్సరం నుంచి అయినా వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ల కోసం కనీసం 50శాతం వరకు నిధులు కేటాయించాలి. కల్లు ఆరోగ్యానికి చాలా మంచిది. కల్లు తాగితే ఏ రోగాలు ఉండవు. కల్లు తాగితే ఏ జబ్బులుండవని శాస్త్రీయంగా ఉన్నా కూడా దీన్ని కొంత మంది అశాస్త్రీయంగా సృష్టించడం వలన చాలా మంది తాగలేకపోయారు. కంబోడియా లాంటి దేశాల్లో తాటి చెట్లు ద్వారా ఎక్కువ ఆదాయం వచ్చింది.

థమ్సప్, కోక్‌లతో టాయిలెట్స్ కడగవచ్చని టి.వీలల్లో, వాట్సప్‌ల్లో అవి క్రిమిసంహారక మందులని వస్తున్నాయి. అయినా కూడా అడ్వటైజ్‌మెంట్లలో బాటిళ్లను చూసి త్రాగుతున్నారు. నీరా వల్ల చాలా లాభాలు ఉన్నాయి. నీరా వల్ల కిడ్నీ జబ్బు రాదు, గుండె జబ్బు రాదు, షుగర్ వ్యాధి రాదు. తాటి కల్లు తాగితే హార్ట్‌అటాక్ రాదని ఇటీవల పరిశోధనలో తేలింది. దయచేసి మంత్రిగారు ఈ విషయాలన్ని నోట్ చేసుకొని బడ్జెట్‌లో ఈ వృత్తి వారికి ఎక్కువ నిధులు కేటాయించే ప్రయత్నం చేయాల్సిందిగా కోరుతున్నాను. నిజాం ప్రభుత్వంలో ఈ వృత్తి వల్ల అత్యధిక ఆదాయం వచ్చేది. కల్లుని మత్తు పానీయం లాగ చూడకూడదు. గతంలో గత ప్రభుత్వాలు హైదరాబాద్‌లో కల్లు దూకాణాలను మూసివేశారు. మా ముఖ్యమంత్రిగారు తెలంగాణ వస్తే కల్లు దుకాణాలను తెరిపిస్తానన్నారు. అదే విధంగా కల్లు దుకాణాలను తెరిపించి గౌడ వృత్తికి ఎంతో గౌరవం వచ్చే విధంగా చేశారు. హైదరాబాద్‌లో ఎవరు కల్లు తాగడం లేదు. ఎందుకంటే గత ప్రభుత్వాలు బంద్ చేయడం వలన వాళ్లు విస్కీలకు అలవాట పడ్డారు. వచ్చే సంవత్సరం వైన్ షాపుల కోసం సంస్కరణలు తెచ్చినప్పుడు ఈ వృత్తిదారులకు కొంత పర్సంటేజీ ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

1.40
1.50
2.00
మ.

جناب سید احمد پاشاہ قادری(Janab Syed Ahmed Pasha Quadri): محترمہ ڈپٹی اسپیکر صاحبہ! آج کے محکمہ مال کے ڈیمانڈ پر حکومت کی توجہ چند امور پر کروانا چاہتا ہوں جس میں غریبوں کے مسائل بھی زیادہ تر شامل ہیں۔ G.O. No. 58 and 59 کے تحت غریب لوگوں کو جو زمینات الاٹ کئے گئے ہیں، ان زمینات کو مستقل طور پر regularize کرانے کے لئے ایک عرصہ دراز سے مجلس اتحاد المسلمین آپ کے سامنے مطالبہ کرتی آرہی ہے کیونکہ یہ غریب لوگ ہیں جو مکانات بنا لئے، nominal fees لے کر ان کو regularize کرے تو ان کو کافی سہولت ہوگی اور دوسری سہولتوں سے وہ لوگ استفادہ کرسکیں۔ محکمہ مال میں اسٹاف کی کمی کی وجہ سے بھی مسائل کے حل میں تاخیر ہورہی ہے۔ بہت سارے pensions ہیں عمر رسیدہ لوگوں کے، widows کے ہیں، کئی pensions کی کاروائیاں محکمہ مال میں ابھی زیر التوا ہیں۔ اس کے حل کے لئے کم وقت میں زیادہ مسائل کو حل کرنے کی گنجائش اس وقت فراہم ہوسکتی ہے جبکہ Revenue Department میں اسٹاف کی کمی ہے۔ ہر منڈل آفس میں اسٹاف کم ہونے کی وجہ سے کام زیادہ ہے، اسٹاف کم ہے جس کی وجہ سے عوام کو مشکلات کا سامنا کرنا پڑرہا ہے۔ معمولی سے certificates حاصل کرنے کے لئے بھی کئی دن لگ جارہے ہیں۔ اس سلسلہ میں کئی درخواستیں زیر التواء ہیں اور nominal fees لے کر اگر یہ وہ -- notary documents کو regularise کیا جاتا ہے تو غریبوں کو اس سے زیادہ فائدہ ہوگا۔ محکمہ مال کے جو زمینات ہیں، گورنمنٹ لینڈ ہیں، ان گورنمنٹ لینڈ پر جو غیر قانونی قبضے ہورہے ہیں، دن بہ دن قبضوں میں اضافہ ہوتا جارہا ہے۔ اس سے قبل بھی میں نے ہاؤز میں اس مسئلہ کو اٹھایا تھا، خصوصاً حیدرآباد میں موسی ندی ہے، اور موسی ندی کے اندر دن بہ دن encroachment بڑھتا جارہا ہے۔ حد تو یہ ہوگئی کہ بڑے بڑے workshops بن گئے- پانی کا کنکشن، الکٹرک کنکشن، ہر چیز کی سہولت پہنچ گئی، لیکن موسی ندی کے اندر کے جو encroachments ہیں، ان کو برخواست نہیں کیا جارہا ہے، دن بہ دن بڑھتے جارہا ہے اور وہاں پر موسی river کے لئے جو پلانٹ بنایا گیا تھا، وہ کام کئی سالوں سے بالکل رک گیا ہے، اور وہاں پر سوائے گندگی کے کچھ نظر نہیں آتا جس کی وجہ سے مچھروں کی کثرت ہورہی ہے، بیماریوں کا اضافہ ہورہا ہے۔ موسی ندی کے اندر کے جتنے encroachments ہیں، کئی کلکٹر آئے اور چلے گئے، ہر ایک کو توجہ دلائے۔ Area کے جتنے بھی MROs ہیں، RDOs ہیں، ان تمام لوگوں کی نگرانی میں موسی ندی کی پلاٹنگ ہوئی۔ آپ غور کیجئے کہ گورنمنٹ لینڈ کے پلاٹنگس ہوتے ہیں، لینڈ گرابرس کرتے ہیں۔ اب تو موسی river کی بھی پلاٹنگ شروع ہوگئی، کئی owners change ہوگئے وہاں پر documents بنالئے۔ گورنمنٹ کی زمین پر ایک ذاتی پراپرٹی کی طرح کاروبار کررہے ہیں، بڑے بڑے workshops پڑگئے۔ اگر ندی کے کسی حصہ میں کوئی غریب گھر نہیں ہے، کوئی جھوپڑی ڈال کر رہتا ہے تو MRO کی طرف سے اس کی جھوپڑی کو اکھاڑ کر اس کو بے گھر کردیا جاتا ہے۔ مجبوری کے تحت اگر موسی river میں کوئی جاکر جھوپڑی ڈال کر رہتا ہے، قبضہ کرتا ہے تو اس کو پہلے برخواست کرتے، لیکن بڑے بڑے پیسے والے وہاں پر بڑے بڑے فیکٹریاں قائم کرلئے، کمپنیاں قائم کرے، اس کا encroachment ہے، کوئی کلکٹر کے، محکمہ ریونیو کے کوئی آفیسر وہاں پر دیکھتے نہیں، جاتے نہیں۔ آج تقریباً پچیس، تیس سال سے موسی ندی کو قبضوں کے ذریعہ، ناجائز قبضوں کے ذریعہ اس پر قبضہ کیا گیا۔ کوئی بھی حکومت اس پر توجہ نہیں دیتی کیونکہ اس میں ان لوگوں کی

سر پرستی رہتی ہے۔بہر حال شہر حیدرآباد کی یہ قدیم موسیٰ ندی جس کی انتہائی خوبصورتی کے لئے پلان بنایا گیا تھا، اس کو develop کرنے کے لئے سابقہ حکومت نے بھی دعویٰ کیا، وعدہ کیا، اب موجودہ حکومت نے بھی کہا کہ ہم اس کو خوبصورت بنائیں گے، جھیل کو develop کریں گے، لیکن اس کے کام کا آغاز آج بھی نہیں ہوا۔آج گورنمنٹ کی طرف سے گورنمنٹ کے زمینات پے جتنے قبضے ہیں، ان کو برخواست کرنا گورنمنٹ کی ذمہ داری ہے۔آج ضلع نظام آباد میں گورنمنٹ کی زمینوں پر مذہبی تعمیر کرکے وہاں پر قبضے کئے جارہے ہیں ۔ایک درگاہ کی زمین ہے، وہاں کے ایک مقامی ایم ایل سی مل کر درگاہ کی زمین پر چار دن سے تعمیری کام پولیس کو لے کر، بلدیہ کو لے کر کر رہے ہیں۔دیدہ دلیری کی حد ہوگئی کہ آج complaint کرے تو وقف بورڈ والے کام نہیں رکواتے ، گورنمنٹ لینڈ پر قبضے ہیں، وقف جائیدادوں پر بھی ایسے ہی قبضے ہیں۔حکومت کا کام ہے کہ اوقافی جائدادوں کو جو گورنمنٹ قبضہ کی ہوئی ہے، اوقافی جائدادوں کو، اس کا پہلے حساب کتاب کرے، وقف بورڈ کے حوالے کرے، خود اسمبلی کے بازو شاہی مسجد ہے باغ عام کی، باغ عام کی زمین کو بھی اسمبلی کے حدود میں کئی سال پہلے شامل کیا گیا، لیکن آج تک اس کو مسجد کے حوالے یا مسجد کے لوگوں سے کوئی بات کرکے اس مسئلہ کی یکسوئی نہیں کی گئی۔اوقافی جائدادوں پر کے قبضوں میں دن بہ دن اضافہ ہوتا جارہا ہے اور اس پر کوئی کنٹرول کرنے والے نہیں ہیں، اور محکمہ Revenue کو بھی یہ اختیار نہیں کہ وہ اوقافی جائیدادوں پر قبضہ کرکے وہ اپنے قبضہ میں رکھ کر اس کا استعمال کرے۔حکومت سے ہمارا مطالبہ ہے کہ سرکاری سطح پر Revenue Department نے جو اوقافی جائدادوں پر قبضہ کیا ہوا ہے، پہلے اس کا تصفیہ کرے اور وہ اوقافی جائیدادیں وقف بورڈ کے حوالے کرے۔Civil Supplies میں راشن کارڈس بند ہوگئے، پنک کارڈس کو ختم کردیا گیا، وائٹ کارڈس کو بھی ختم کیا گیا۔Food Security Card کے عنوان سے جو دینا چاہئے عوام کو، مکمل طور پر وہ کارڈ نہیں ملا ان کو۔آج ڈیڑھ سال ہوا یہ کارڈوں کے نئے سسٹم کا آغاز کرکے لیکن ڈیڑھ سال میں آج تک کارڈ نہیں بنا۔صرف ایک ایک سال، چھ چھ مہینے کے لئے ایک سلپ دیتے ہیں۔وہ سلپ پر لوگ اناج لیتے ہیں۔نو یا بارہ چیزیں اناج ملتا ہے غریب لوگوں کو، لیکن آج صرف ایک یا دو چیزیں food security card پر دی جارہی ہیں۔باقی کی چیزوں کو بند کردیا گیا ہے۔اس پر حکومت کا کام ہے کہ وہ توجہ کرے۔جن لوگوں کو food security card ملا ہے، ان کی enquiry کرکے ہزاروں کی تعداد میں ان کے کارڈوں کو cancel کردیا گیا ہے۔تحقیقات کرنے پر یہ معلوم ہوتا کہ کارڈ ہولڈر کے نام پر ایک موٹر سائکل ہے۔لہذا اس کا کارڈ cancel۔اس کے نام پر پراپرٹی ہے، وہ cancel جبکہ یہ کچھ بھی نہیں ہے۔بہت سارے لوگ ہمارے پاس آئے کہ ان کے پاس کوئی property نہیں ہے۔غلط سروے کرکے ہمارے کارڈوں سے ہم کو محروم کردیا۔آج ان کو اناج نہیں مل رہا ہے۔آج محکمہ Civil Supplies کا کام ہے کہ اس کو serious لے، اس پر enquiry کرکے جو اس کے مستحق ہیں، ان کو جاری کیا جائے۔Thumb impression مشین پر نہیں آرہا ہے، اناج نہیں دیا جاتا۔میں نے ہمارے Civil Supplies منسٹر سے بات کی۔انہوں نے میرے لیٹر کے اوپر ایک جواب دیا کہ جس دکان میں thumb impression نہیں آرہا ہے، وہاں رجسٹر میں سائن کرکے ان کو اناج دیا جائے۔وہ آرڈر دینے کے باوجود تمام علاقوں میں implement نہیں ہورہا ہے۔جب دریافت کئے تو معلوم ہوتا ہے کہ کمیشنر Civil Supplies کہتے ہیں کہ ہمارے پاس ایسا کوئی آرڈر نہیں ہے گورنمنٹ کا، جبکہ میرے پاس کاپی ہے۔منسٹر صاحب لکھ کردئے کہ اگر آپ کو thumb impression نہیں آرہا ہے مشین میں، تو رجسٹر میں دستخط کرکے اناج غریب لوگوں کو دیا جائے۔رمضان سے پہلے یہ آرڈر دئے پرانے شہر میں۔اس آرڈر کی بنیاد پر تمام غریب لوگوں کو اور خصوصاً رمضان کے مہینہ میں ہمارے مسلمانوں کو اس سے فائدہ ہوا۔بہت سارے لوگ اناج لینے کے موقوف میں رہے۔تو میں چاہوں گا کہ یہ سہولتیں، مشین کی وجہ سے لوگ جو اناج سے محروم ہورہے ہیں، ان کو اناج سے محروم ہونے نہ دیا جائے، اور ان کے لئے سہولت فراہم کی جائے۔یہ جو بوگس enquiry کرکے کسی ایک مقام پر بیٹھ کر ہاؤز نمبروں کو کاٹ کر رپورٹ لکھ دینا، یہ پراپرٹی ہے، vehicles ہیں، ان کا cancel کرو۔یہ بوگس enquiry کے ذریعہ ہزاروں غریب لوگوں کے کارڈوں کو cancel کردیا گیا ہے۔اس پر ایک وسیع پیمانہ پر سروے کرکے غریب، مستحق لوگوں کو ان کا کارڈ جاری کرنا حکومت کی ذمہ داری ہے۔دیپم اسکیم کے تحت گیس سلنڈروں کی تقسیم ہوئی۔نو لاکھ کنکشنوں کی منظوری کا اعلان حکومت کی طرف سے ہوا، لیکن تین سال کے عرصہ میں چار لاکھ کنکشن اب تک دئے، اور مابقی کنکشن باقی ہیں۔اس کو بھی فوری دے دینا چاہئے۔اب ایک اعلان یہ سننے میں آیا کہ آئندہ سال دیپم اسکیم کے تحت پندرہ ہزار گیس کنکشن دیں گے، اور وہ بھی SCs and STs کو دیں گے، باقی کے لوگوں کو دینے کی کوئی وضاحت یا صراحت نہیں ہے۔آپ برابر SC and ST کو بھی پندرہ ہزار کی تعداد میں cover نہیں کرسکتے، ہم چاہتے ہیں کہ اس میں اضافہ ہونا چاہئے، اور دیگر جو لوگ ہیں، ان کو بھی یہ کنکشنس دینا چاہئے۔ان کو اس سے محروم نہیں رکھنا چاہئے۔ہر سال کمرشیل ٹیکس میں تو اضافہ ہوتا جاتا ہے، دس تا پندرہ فیصد ہر سال اضافہ کیا جارہا ہے حکومت کی طرف سے، لیکن سہولتیں اتنی نہیں پہنچائی جارہی ہیں۔

Excise کے تحت میں کہوں گا کہ excise کی کوئی پالیسی آج نظر نہیں آتی۔آج سے دس بارہ سال پہلے کا طریقہ تھا کہ جہاں بھی کوئی wines shop کھلتے، جہاں بھی کوئی licence لیتے تو پہلے پولیس سے رپورٹ طلب کرتے، پولیس کی رپورٹ آنے کے بعد اس کو recommend کرتے۔پولیس کی رپورٹ اگر خلاف میں آئی تو اس کو پرمیشن نہیں دیتے۔ہم بارہا کہہ چکے ہاؤز میں کہ مسجد 'مندر' گرجا' چرچ 'ان تمام علاقوں اور عدالتوں کے قریب ، دواخانوں کے قریب اسکولوں کے، تعلیمی اداروں کے قریب یہ wine shops کا پرمیشن نہیں دینا چاہئے۔لیکن مسلسل اس کو نظر انداز کرکے ایسے مقامات پر wine shops کا پرمیشن دیا گیا۔آج راجیندر نگر علاقہ میں پولیس کی مخالفت کے باوجود ایک ایسا وائن شاپ قائم کیا گیا جہاں سے روزآنہ شر انگیزی ہوتی اور وہاں پر جھگڑے ہوتے جو پولیس کے لئے ایک مسئلہ بنا ہوا ہے۔میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہوں گا کہ ہم بھی لیٹر دئے تھے اس کو روکنے کے لئے کہ برائے مہربانی ، وہ ایک رہائشی علاقہ ہے، ایک residential area ہے، روزآنہ رات کے دو دو بجے تک وہیں پینا، وائن شاپ کو licence دیتے ہیں، لیکن پینے کی اجازت نہیں ہے، لیکن باضابطہ وائن شاپ کے سامنے کرسیاں ڈال کر ٹیبلس رکھ کر وہاں پر پیا جارہا ہے اور آنے جانے والوں کے ساتھ چھیڑ چھاڑ ہورہی ہے، وہاں پر کئی جھگڑے ہورہے ہیں۔ہمارے پاس پرانے شہر میں بھی کئی ایسے مقامات ہیں۔ہم ان کی نشاندہی کرکے ایک علحدہ لیٹر منسٹر صاحب کے حوالے کریں گے۔جو rules ہیں، آپ اس کے تحت اجازت

دیجئے۔ مجلس اتحاد المسلمین کا ابتداء سے مطالبہ ہے۔ حقیقت تو یہ ہے کہ شراب پر مکمل طور پر پابندی لگادی جائے۔ شراب بندی کو ہمیشہ کے لئے رکھا جائے۔ کسی کو اس کے استعمال کی اجازت نہ دی جائے کیونکہ شراب کا استعمال حقیقت میں سب کے لئے نقصاندہ ہے اور ہمارے پاس تو حرام ہے۔ اس لئے ہم نشہ بندی کے لئے حکومت سے مطالبہ کرتے ہیں۔ اگر وہ کریں تو میں سمجھتا ہوں کہ پورے ملک میں آپ کی ریاست کا نام ہوگا۔ لیکن نشہ کی حالت میں لوگ جھگڑے کرتے ہیں اور مسائل پیدا کرتے ہیں۔ کم سے کم یہ مقدس اور ممنوعہ مقامات پر اس کی اجازت نہ دی جائے تو بہتر ہے۔ کم از کم امن تو برقرار رہے گا۔ اس لئے حکومت کی ذمہ داری ہے کہ وہ اس پر غور کرے، اور اگر ایک اچھے طریقہ سے آپ bars کھولنا چاہ رہے ہیں، تو جو rules ہیں، ان کے تحت آپ کھلوایئے، لیکن ہم چاہتے ہیں کہ اگر اس پر مکمل طور پر پابندی عائد کردی جائے تو مناسب ہے۔

آر ٹی سی کے تعلق سے ایک طویل بحث ہے۔ میں مختصر طور پر یہ بتانا چاہتا ہوں کہ bus bays اور bus shelters بنانے کے لئے جو ایجنسی بلدیہ کے تحت ہے، جہاں ان کو advertisement ملتا ہے، وہاں وہ bus bay بناتے ہیں اور اپنے advertisement کے لئے استعمال کرتے ہیں، لیکن اس کے باوجود شہر حیدرآباد میں اور خصوصاً پرانے شہر میں بہت سارے ایسے bus bays ہیں جہاں پر بس اسٹانڈ ہیں، جہاں پر عوام کو گھنٹوں دھوپ میں کھڑے ہو کر بس کا انتظار کرنا پڑتا ہے۔ آپ ایک سروے کر کے وہاں پر bus bays بنائیے۔ بس شیلٹرس کا انتظام کیجئے تاکہ مسافرین کو ٹھہرنے کے لئے سہولت ہو سکے اور وہ دھوپ سے بچ سکیں۔ جو بسیں چلائی جارہی ہیں، اس میں کتنی بسیں unfit ہیں؟ ان گاڑیوں کا سروے کیا جائے جس کی وجہ سے حادثات میں دن بہ دن اضافہ ہوتا جارہا ہے۔ RTC محکمہ میں عورتوں کے لئے Drivers کے job ہیں۔ بہت ساری خالی جائیدادیں ہیں، ان کو فوری پُر کرنا چاہئے۔ بس آنے کے بعد RTA staff اس کو چیک کرتا، وہ منظوری دینے کے بعد وہ روڈ پر لائی جاتی ہے۔ لیکن آج ہمیں اطلاع ملی کہ کسی بھی RTA Officer کے چیک کئے بغیر نئی بس فوری روڈ پر آجارہی ہے، اور اس کے بعد کئی حادثات ہوتے ہیں، لوگوں کو اس سے مشکلات کا سامنا کرنا پڑتا ہے۔ RTC میں ملازمین کو جس طریقہ سے سہولت پہنچائی جانی چاہئے، وہ سہولت نہیں پہنچائی جاتی۔ ان کے مسائل کو بھی حل کرنا چاہئے۔ ان کے دیرینہ مطالبات ہیں، ان مطالبات کی فوری یکسوئی کے لئے حکومت کو اور منسٹر صاحب کو غور کرنا چاہئے۔ اکبر الدین اویسی صاحب نے ابھی ذکر کیا کہ پورے تلنگانہ میں آپ تلگو کے ساتھ اردو کو بھی بسوں پر لکھئے تاکہ لوگوں کو وہ پڑھ کر اپنے مقام پر جانے میں آسانی ہو سکے۔ پہلے کی حکومتوں میں National Highways پر mileage کا جو kilometer stone ہوتا ہے، اس پر تک اردو اور تلگو لکھا ہوا تھا، لیکن تین سال سے وہ نظر نہیں آرہا ہے۔ حکومت کا کام ہے کہ تمام سرکاری مدارس میں سرکاری دفاتر میں، چونکہ اردو ہماری ریاست کی دوسری سرکاری زبان ہے، اس پر عمل آوری کیلئے، اس کے استعمال کے لئے حکومت پہلے کوشش کرے۔ یقیناً بعد میں عوام میں بھی شعور بیدار ہوگا اور وہ بھی اس سے استفادہ کرسکیں گے۔

ہوم ڈپارٹمنٹ کے تعلق سے میں اتنا کہنا چاہتا ہوں کہ آج روزآنہ عورتوں پر ظلم و زیادتی کا سلسلہ بڑھتا جارہا ہے۔ ہر طرف جرائم میں اضافہ ہوتا جارہا ہے۔ قتل و غارت گری ہوتی جارہی ہے، kidnap کے کیسس ہو رہے ہیں۔ اس کے اوپر قابو پانا بے حد ضروری ہے۔ ہمارے شہر حیدرآباد میں روزآنہ کوئی نہ کوئی واقعہ اخبارات کی زینت بن جاتا ہے۔ ہم کو دیکھ کر بڑا افسوس ہوتا ہے۔ غیر سماجی عناصر کی جو سرگرمیاں رہتی ہیں، ان کی روک تھام بے حد ضروری ہے۔ پبلک کے قریب پولیس رہنے کے لئے پولیس کا کام ہے کہ اچھے کردار سے پیش آئے اور لوگوں سے اچھی بات کرے، لیکن عالم یہ ہے کہ ابھی سکندرآباد اسٹیشن کے پاس فٹ پاتھ کے کاروبار کرنے والوں کے ساتھ گالی گلوج کر کے ان کو کاروبار سے بے دخل کردیا گیا۔ یہ چالانات، یہ غریبوں کے پیچھے پڑنا، اس کو بند کرنا چاہئے۔ سپریم کورٹ کی رولنگ ہے جس کو پارلیمنٹ نے بھی منظور کیا کہ فٹ پاتھ پر کاروبار کرنے والوں کا سروے کر کے ٹرافک میں رکاوٹ ہوئے بغیر ان کے کاروبار ہیں تو حکومت کو ان کو تمام سہولتیں دینا چاہئے۔ اس کے بارے میں directions ہیں، لیکن اس کے باوجود آج سکندرآباد اسٹیشن کے پاس، ابھی دو گھنٹے پہلے کا واقعہ ہے، کہ وہاں کے غریب لوگ آکر ہم سے ملے اور کہا کہ ایک ہفتہ سے ان کو کاروبار کرنے نہیں دیا جارہا ہے۔ آپ اندازہ کیجئے، ہندوستان کی ایک بہت بڑی آبادی ہندوستان کے بڑے شہروں کے فٹ پاتھ کو اپنا روزگار بنائے ہوئے ہے۔ ان کی زندگی فٹ پاتھوں سے وابستہ ہے۔ ہم آج بھی کہتے ہیں کہ آپ فٹ پاتھوں کو خالی کرواؤ، لیکن غریب لوگوں کو آپ متبادل جگہ دے کر ان کو خالی کرایئے، ان کو بے روزگار کر کے مت اٹھایئے۔ آپ اندازہ لگایئے کہ ایک آدمی پہلے فٹ پاتھ پر دکان لگاتا۔ ٹاؤن پلاننگ والا آتا مہینہ کو کچھ لے لیتا، ٹرافک پولیس والا آتا، لے لیتا، 40 سال تک وہ کاروبار کرتا تو نئے آفیسر آکر بولتے کہ فٹ پاتھوں کو صاف کرنا چاہئے، یہ چلنے کا راستہ ہے۔ ارے، آپ تین سال رہیں گے، پھر اس فٹ پاتھ پر دوسرے آفیسرس آکر بٹھادیتے۔ ان فٹ پاتھوں کو کسی حکومت نے صاف نہیں کیا۔ اور آج میں کہتا ہو کہ اگر آپ کو صاف کرنا ہے تو آپ ایک ایکشن پلان بتاؤ۔ شہر حیدرآباد کے تمام MLAs کے مشاورت کرو۔ ہم آپ کا ساتھ دیں گے۔ ہم road widening کر کے تمام سڑکوں کو بڑا کرتے۔ ٹاؤن پلاننگ والے آکر ان سے دکانات لگادئے۔ ہمارے پاس ثبوت ہیں۔ فوٹوز کے ساتھ آپ کو videos یا spot پر لے جا کر ہم بتاتے۔ کئی بار ہم نے فٹ پاتھوں کو صاف کیا وہاں پر، لیکن ٹرافک پولیس اور ٹاؤن پلاننگ والوں کا کام ہے کہ وہ ان کو پھر آباد کردیتے اور خاموشی سے اپنے معمول لے لیتے۔ ٹولی چوکی اور کئی علاقو میں بڑے بڑے گھر بن گئے، لیکن بنانے والے بنا لئے، ٹاؤن پلاننگ والے پیسے کھا کر oral permission دئے۔ لیکن حال ہی میں حکومت کی جانب سے وہ لاکھوں روپے کی عمارت کو illegal قرار دے کر منہدم کردیا گیا۔ پہلے آپ ٹاؤن پلاننگ کے ان لوگوں کو suspend کرو۔ ان کے اوپر کاروائی کرو جو فٹ پاتھوں پر قبضے کروارہے ہیں۔ آپ ان کو تو ترقی دیتے ہیں، لیکن غریبوں کے پیٹ پر لات مار کر ان کو بے روزگار کرتے ہیں۔ یہ انسانیت کے خلاف عمل ہے۔ حکومت کو چاہئے کہ ایک میٹنگ بلا کر غریبوں کے مسائل کو حل کرے۔ جتنے سرکاری ملازمین ہیں، اس سے چار گنا فٹ پاتھ پر کاروبار کرنے والے ہیں جس سے لاکھوں کروڑوں لوگ روزگار سے وابستہ ہیں۔ ان کے روزگار کے ذریعہ وہ جیتے ہیں۔ ان کی صبح و شام اس روزگار کے ذریعہ ہوتی ہے۔ ان کو اتنی آسانی سے ختم نہ کیا جائے۔ روزآنہ جنگی پیمانہ پر جارحانہ انداز میں چالانات ہوتے ہیں۔ جواب یہ دیا جاتا ہے پچاس لاکھ گاڑیاں

ہیں اور تیس لاکھ licences ہیں، اس لئے ہم پچاس لاکھ کو چالان کرنے کے لئے نکلے۔ ارے ایک گھر میں چار گاڑیاں ہوتے، لیکن licence ایک ہی ہوتا۔ آپ اس سے کیسے اندازہ کرتے کہ پورے کے پورے بغیر licence کے ہیں؟ یہ غلط طریقہ ہے۔ ہوم منسٹر صاحب نے پرسوں وعدہ کیا کہ ایک میٹنگ بلا کر اس سلسلہ میں بات کریں گے۔ مجھے توقع ہے کہ وہ اس مسئلہ کو حل کریں گے اور غریبوں پر جاری ظلم کو برخواست کریں گے اور حکومت کی نیک نامی میں اضافہ کریں گے اور تمام غریب لوگوں کے ساتھ تعاون کریں گے اور ان کے روزگار کو جاری رکھنے کے لئے ایک ذریعہ بنیں گے۔ ہوم گارڈس کا مسئلہ ہے۔ میڈم ڈپٹی اسپیکر صاحبہ! اس سے پہلے بھی ہم نے بتایا تھا کہ ایک عرصہ دراز سے محنت کرتے، ان بے چاروں کے مسائل کو حل نہیں کیا جاتا۔ ان کو کوئی سہولتیں نہیں ہیں۔ ہوم منسٹر صاحب ہماری بات سے اتفاق نہیں کرتے۔ یہ میرا اپنا نظریہ ہے، ہوسکتا ہے کہ ان کو اس سے اختلاف ہے۔ اس سے پہلے بتائے بھی تھے کہ وہ پولیس والوں سے زیادہ محنت کرتے ہیں۔ میں نے یہ کہا تھا تو ہوم منسٹر صاحب نے اس کا انکار کیا تھا کہ پولیس زیادہ کام کرتی ہے۔ ایک پولیس کا جوان ڈیوٹی کر کے آرڈر دے کر اس سے سارا کام کرواتا ہے۔ ہم نے سروے کیا ہم نے دیکھا، یہ ہماری رپورٹ ہے، آپ کو اطلاع نہیں ہوگی۔ آپ اپنی جگہ صحیح ہیں لیکن ہماری رپورٹ ہے کہ ہوم گارڈس بہت محنت کرتے ہیں۔ وہ بھی انسان ہیں، ان کو تمام سہولتیں دینی چاہئیں۔ برسوں سے ان کے مسائل کو روکا گیا ہے۔ کندا کمیٹی جو قائم ہوئی تھی، وہ تمام recommendations جو کی رپورٹ 2011 میں دی گئی تھی، آج بھی اس رپورٹ کو عمل آوری کے ذریعہ ہوم گارڈس کے دیرینہ مسائل کو حل کر سکتے ہیں۔ ان کو کئی سہولتیں دے سکتے ہیں۔ خاتون ہوم گارڈس کو maternity leave دینا ہے اور ان کو تمام سہولتیں پہنچانا ہے۔ اس تعلق سے حکومت کی ذمہ داری ہے کہ ان کو یونیفارم اور تمام سہولتیں فراہم کرنا یہ حکومت کی ذمہ داری ہے۔ میں یقین کا کہ اس سلسلہ میں حکومت جلد فیصلہ کر کے اس مسئلہ کی یکسوئی کرے گی اور حکومت تمام مسائل پر سنجیدگی سے ان مسائل پر غور کرتے ہوئے ان کو حل کروانے کے لئے میرا مطالبہ ہے۔ آج کے اس ڈیبیٹ میں ہم اتنی ہی باتوں کو آپ کے سامنے پیش کئے ہیں۔ مجھ کو جو وقت دیا گیا ہے اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 10:00 AM on Monday, the 20th March, 2017.

(The House then adjourned at 2.01 PM to meet again at 10:00 AM on Monday, the 20th March, 2017)

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**